# మనము కల్పనా కథలను వెంబడించుటలేదు

*II తిమోతి 4:1-4 <దేవునియెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు ఎదుటను, ఆయన ప్రత్యక్షతతోడు ఆయన రాజ్యముతోడు, నేను ఆనబెట్టి చెప్పునదేమనగా., వాక్యమును ప్రకటించుము, సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధిచెప్పుము. ఎందుకనగా జనులు హిత బోధను సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగుచేసికొని, సత్యమునకు చెవి నియ్యక కల్పనాకథలవైపునకు తిరుగుకాలము వచ్చును.>*

*II. పేతురు 1:12-19 < కాబట్టి మీరు ఈ సంగతులను తెలిసికొని మీరంగీకరించిన సత్యమందు స్థిరపరచబడియున్నను, వీటిని గూర్చి ఎల్లప్పుడును మీకు జ్ఞాపకము చేయుటకు సిద్ధముగా ఉన్నాను. మరియు మన ప్రభువైన యేసు క్రీస్తు నాకు సూచించిన ప్రకారము నా గుడారమును త్వరగా విడిచి పెట్టవలసివచ్చుననియెరిగి, నేను ఈ గుడారములో ఉన్నంతకాలము ఈ సంగతులను జ్ఞాపకము చేసి మిమ్మును రేపుట న్యాయమని యెంచుకొనుచున్నాను. నేను మృతిపొందిన తరువాత కూడ మీరు నిత్యము వీటిని జ్ఞాపకము చేసి కొనునట్లు జాగ్రత్తచేతును. ఏలయనగా చమత్కారముగా కల్పించిన కథలను అనుసరించి మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క శక్తిని ఆయన రాకడను మేము మీకు తెలుపలేదు గాని ఆయన మహాత్మ్యమును మేము కన్నులార చూచినవారమై తెలిపితిమి.*

*ఈయన నా ప్రియకుమారుడు ఈయనయందు నేను ఆనందించుచున్నాను అను శబ్దము మహాదివ్యమహిమ నుండి ఆయన యొద్దకు వచ్చినప్పుడు, తండ్రియైన దేవుని వలన ఘనతయు మహిమయు ఆయన పొందగా మేము ఆ పరిశుద్ధ పర్వతము మీద ఆయనతో కూడ ఉండినవారమై, ఆశబ్దము ఆకాశము నుండి రాగా వింటిమి. మరియు ఇంతకంటే స్థిరమైన ప్రవచనవాక్యము మనకున్నది. తెల్లవారి వేకువచుక్క మీ హృదయములలో ఉదయించువరకు ఆ వాక్యము చీకటిగల చోటున వెలుగిచ్చు దీపమైనట్టున్నది >*

ఇవి చాలా అద్భుతమైన లేఖనములు. ఈ రాత్రి కాల సమయములో నా యొక్క చిన్న సందేశమును "మనము కల్పనా కథలను వెంబడించుటలేదు" గా పిలుస్తున్నము. గుర్తుంచుకొనే రీతిలో దీనిని నేను స్థాపించవలెనని కోరుతున్నాను.

## మతసంబంధమైన - కల్పిత గాధలు

మేము కల్పనా కథలను వెంబడించుటలేదు. కల్పనా కథ అనగా ఒక కట్టు కథ. సహో॥ బ్రాన్‌హాం గారి ద్వారా గానీ లేక సహో॥ లాంబర్ట్ గారి ద్వారా గానీ కల్పించబడిన కల్పనా కథలను మేము వెంబడించుటలేదు. లేదా సహో॥ బ్రూస్ గారి ద్వారాను, సహో॥ పరీల్లా గారి ద్వారాను, లేక, సహో॥ మఫీ గారి ద్వారాను (అనగా GCC సంఘములో గల కాపరులు) కల్పించబడిన వాటిని మేము వెంబడించుటలేదు. మరియు ఇచ్చట కెన్నీ మఫీ గారి ద్వారాను మరియు అచ్చట కరేబియన్‌లోనున్న సేవకుల ద్వారా కల్పించబడిన వాటిని మేము వెంబడించుటలేదు.

అయితే పేతురు గారు ఇలా చెప్పియున్నారు, "మరియు ఇంతకంటే స్థిరమైన ప్రవచన వాక్యం మనకున్నది." నేను నమ్ముచున్నదేమనగా మనము ఒక స్థిరమైన ప్రవచన వాక్యమును కలిగియున్నామని. సర్వ ప్రపంచ వ్యాప్తముగా అనేకమైన సిద్ధాంతములు మరియు భిన్నమైన బోధనలు ఉన్నవి! అయితే అవన్నియూ కల్పనా కథలు మాత్రమే. సమస్త సంఘశాఖలు కట్టుకథలను స్థాపించినవి. అది సువార్త కాదు. అది ఒక స్థిరమైన ప్రవచన వాక్యము కానప్పుడు, అది ఒక కల్పిత గాధే అవుతుంది. ప్రపంచమంతా సమస్త సంఘశాఖలు మరియు సమస్త మతములు, కల్పనా కథలను కల్గియున్నవి అందుచేతనే రోమా మతములోను మరియు కేథలిక్ మతములోను, అట్లాస్‌ను గూర్చి మరియు

పెద్ద విగ్రహాలను గూర్చి మీరు చదువగలరు. వారి కల్పన మీదనే వారి మతములు స్థాపించబడినవి.

హిందూ మతము యొక్క కల్పిత గాథలకు అసలు అంతమే లేదు. వాటిని వినుటకు నీరసించిపోతావు. అవన్నియూ నిమ్రోదు వద్ద నుండి వచ్చినవి; అవన్నియూ బబులోను నుండి వచ్చినవి. మీరు అట్టి కొన్ని కల్పిత మతములను గూర్చి చదివినచో వారు కలిగియున్న అనేక కట్టుకథలను చూచెదరు. వాటిలో కొన్ని చదివినప్పుడు ప్రజలు అట్టి వాటిని ఎలా నమ్ముచున్నారో మీరు ఆశ్చర్యపోదురు.

హిందూ తత్వశాస్త్రం చెప్పుచున్నదేమనగా ఒక కోతి మానవుడు (ఆంజనేయుడు- సంపా॥) పుట్టాడని. అతని యొక్క పేరు హనుమాన్. అతడికి ఒక తోక ఉండేదంట. ఆమె తల్లి (తన చివరి అవతారములో) గ్రహించినదేమనగా, ఆమె ఒక చెడ్డ స్త్రీ అని, కావున ఆమె, తనకు తానుగా అంధురాలిగా, చేసుకుని అరణ్యమునకు వెళ్లినది. అప్పుడు ఒక దేవుడు అలా వెళ్తూ వెళ్తూ ఆమెకు ప్రత్యక్షమై ఈ బిడ్డను అనుగ్రహించాడంట; మరియు అతడు చెప్పెను, అతనిని ఒక కోతి మనిషిగా చేస్తానని, ఎందుకనగా, తన తల్లి అతనిని సంరక్షించలేదని. పిమ్మట హనుమాన్ పుట్టాడు. వారాయనను "వాయు శక్తి" గా పిలిచారు, ఎందుకనగా అతడు గాలిని నియంత్రిస్తాడంట.

బైబిలులో అతడెవరో మీకు తెలుసా? సాతానుడే గాలి యొక్క రాజు మరియు శక్తి. వారు ఆ కథను తయారుచేశారు మరియు దానిని ప్రపంచ వ్యాప్తముగా లక్షలకొలదిగా నమ్ముచున్నారు. సరాసరి భారతదేశము మొత్తముగా, హనుమాన్ యొక్క ఆ కల్పిత గాథ మూలముగా అనేకమంది భ్రమపరచబడ్డారు.

ఆ కథలో ఇంకా చెప్పబడినదేమనగా అతడు చెట్ల నుండి పండు తింటుండేవాడట. అతని తల్లి తనతో చెప్పినదేమనగా, ఎర్రగా కనిపించే దేనినైనా తినివేయమని! అప్పుడు ఆ కోతి మనిషికి ఏమైందో తెలుసా? అతడు వెళ్లి సూర్యున్ని మ్రింగేశాడట! (ప్రజలు దానిని నమ్ముచున్నారు!) హనుమంతుడు సూర్యున్ని మింగేశి తప్పు చేశాడంటూ, అప్పుడు మిగతా దేవతలందరూ ఈ యొక్క కోతి మనిషి దగ్గరకు వచ్చి, సాగిలపడి నమస్కరించి ఆ యొక్క సూర్యుని కక్కివేయమని వేడుకొన్నారంట. కావున అతడు చిట్ట చివరగా సూర్యున్ని కక్కివేశాడంట. మనలో కొంతమందిమి అట్టి నేపథ్యము నుండే వచ్చియున్నాము. మేము ఈ దినము దేవుని వాక్యము క్రింద మీతో సహవాసము చేయడానికి వచ్చియున్నాము. సహో॥ బ్రూస్ గారు కూడా అక్కడ నుండే వచ్చారు, మా యొక్క అమ్మగారు, మా యొక్క నాన్న గారు కూడా, మరియు సహోదరి Parbatee, సహో॥ అనంత్ (వారి యొక్క తల్లిదండ్రులు కూడా) హిందువుల నుండి వచ్చినవారే.

దేవుడు మనలను విడిపించాడు. కావున అది ఒక కట్టు కథ అని మనము గ్రహించాము, ఆ యొక్క నాగరికతను గూర్చి మీరు తెలుసుకొన్నచో దానికి అంతమే లేదు. మీరు అచ్చట సాయంకాలమున కూర్చొని, మరియు ఏడు రోజులు భాగవతము యొక్క ఉజ్జీవమును గూర్చి తెలుసుకొనవలెను. దాని తరువాత రామాయణము అనే పిలువబడిన గ్రంథము నుండి వారు ఆ కథలను మీకు చెప్పెదరు, ఆ కథలకు అంతమే లేదు. అవన్నియూ బబులోను నుండి వచ్చినవి. ప్రజలు అచ్చట అర్ధరాత్రి వరకు కూర్చొని ఆ పుస్తకమును చదివి మరియు ఇట్టి కల్పిత కథలన్నియూ చెప్పెదరు. దేవుడు మనలను విడిపించినందుకు ఆయనకు వందనములు. మన రక్షణను అభినంధించుటకు ఇది దోహదపడుతుంది ,ఎందుకనగా మనము ఒకప్పుడు చెక్కలకు మరియు రాళ్ళకు నమస్కరిస్తూ ఆ యొక్క కల్పనా కథలను నమ్మేవారము.

అయితే నేను మీకు విషయమును చెప్పెదను, నేను దాని కొరకు పుట్టలేదు! నేను చిన్నప్పటి నుండి ఆ కథలను వింటూ ఉండేవాడను, "నేను దానిని నమ్మను!" అని మా నాన్నమ్మకు చెప్పేవాడను, ఆమె నాతో ఒక విషయము చెప్పినది, అది ఇంకా నాకు గుర్తున్నది. "కుమారుడా, ప్రజలు ఎంతమంది దేవుళ్లు గూర్చి చెప్పుకొనుచున్నా గానీ, ఈ లోకంలో కేవలం ఒకే ఒక్క దేవుడు ఉన్నాడు!" అయితే ఆమె జీవితాంకమునకు వచ్చేసరికి నేను ఆమెను ప్రభువు వద్దకు నడిపించి, బాప్తిస్మము ఇచ్చాను. ఆమె ఒక పురాతన హిందువురాలు అయితే ప్రభువును అంగీకరించింది.

“దానిని అప్పుడు మీరు ఎందుకు నమ్మారు?” అని నేను అడిగాను. “మీ తాతగారి వలన నేను దానిని నమ్మాను, అయితే హిందూ మతములో నాకెన్నడూ నమ్మకము లేదు” అని ఆమె నాకు బదులిచ్చినది మరియు ఆమె చనిపోతూ ప్రభువు యొక్క నామమును పిలుస్తూ చనిపోయినది.

ఆ రీతిగా నిన్ను ఒక కల్పనా కథ తీసుకొనిపోగలదు. ఈ ప్రపంచము అనేక కట్టు కథల ద్వారా తయారైనది, మానవుని యొక్క గర్వము మరియు కీర్తిని కప్పుటకు చరిత్రలో అనేకమైన కల్పనాకథలు వ్రాయబడియున్నవి.

నేను చిన్న వ్యక్తిగా ఉన్నప్పుడు ఒక వ్యక్తి నాకొక కట్టు కథ చెప్పాడు. నేను అప్పట్లో ఒక భోజనశాలలో “రమ్ము” అమ్ముచూ సేవ చేసేవాడిని, నేను ఒక చెడ్డ వ్యక్తిని, ఓ చిన్న పిల్లలారా, క్రైస్తవ గృహాలలో పెరిగేటట్లుగా దేవుడు మిమ్మును ఎన్నుకొన్నాడు. నేను చాలామంది వదరుబోతులతో గొడవపడుచూ ఉదయం రెండు గంటల వరకు ఉండేవాడను. (ఒక చిన్న వ్యక్తి అనేక విషయాలు బయలుపరిచాడు) ఒక మనిషి అక్కడికి నడచివచ్చి నాకొక కట్టు కథ ఒకసారి చెప్పాడు. నేను ఆయన చెప్పినది విన్నాను; మరియు ఆయన నాకు చెప్పెను, “ ఒక మనిషి ఉండేవాడు, అతడు సబ్బును తింటూ ఉండేవాడు మరియు కిరోసిన్ త్రాగుతూ ఉండేవాడు మరియు ఒక కారు కన్నా వేగంగా పరిగెత్తేవాడు మరియు అతడు ఒక ఇంటి పై కప్పు నుండి వేరొక ఇంటి పైకప్పుకు గెంతేవాడు పిమ్మట అతడు పడిపోయి మరణించాడు!” నేనెన్నడూ వినని ఒక గ్రుడ్డి కథ అది! ఆయన చెప్పెను, “కథ సమాప్తమైనది!”

నా ఇద్దరు కుమార్తెలు నా మంచానికి ఒక వైపు మేరీ మరియు మరొక వైపు సూజీ ఉండి, డాడీ మాకు కథ చెప్పండి అనేవారు. మేరీ ఇలా అనేది, “నాన్న గారూ, ఎలాగైనా నేను ఎత్తబాటులో వెళ్లాలని ఉంది.” వారు, డాడీ చివరి కథ కూడా మాకు చెప్పండి అనేవారు నేను వారికి ఇలా చెప్పేవాడను, “ఒక మనిషి సబ్బును తింటూ ఉండేవాడు మరియు తారు మరియు నూనెను త్రాగుతూ ఉండేవాడు మరియు...!” వారు చెప్పేవారు, “ డాడీ, అది కాదు, ఆ కథ కాదు! దానిని వినుటలో మేము విసిగిపోయాము!” ఎందుకనగా వారు బైబిలు కథలను వినుటకు ఇష్టపడేవారు.

అదియే సహో॥ పేతురు గారు మాట్లాడుచున్నారు ఆయన చెప్పెను, “నేను మీకు సువార్తను ప్రకటించినప్పుడు నా మాట వినుడి, ఇది బబులోను నుండి వచ్చిన ఏదో కాదు లేక ఏదో ఒక కథ చెప్పుటలాంటిది కాదు, ఇది ఒక కల్పనా కథ కాదు. ఇది ఏదో తయారుచేయబడినది కాదు.”

అతడు (పేతురు) విడిచివెళ్లుచున్న కాపరి. విడిచి వెళ్లుచున్న కాపరిని గూర్చి నేను ఆలోచించగలను, అతని హృదయం ఎలా ఉంటుందో కదా! పేతురు ఒక హతసాక్షిగా మరణిస్తాడని ప్రభువు ఇది వరకే ప్రవచించాడు, కావున ఆ విషయం పేతురుకు తన మనసులో ఉన్నది. మరోమాటలో చెప్పాలంటే, వారి విశ్వాసమును నిశ్చయము చేయుటకు అతడు ప్రయత్నిస్తున్నాడు. అతడు చెప్పెను, “మీరు సత్యమందు ఇది వరకే స్థాపించబడినప్పటికీ నేను మీ విశ్వాసమును నిశ్చయము చేయుటకు ప్రయత్నిస్తున్నాను, ఎందుకనగా నేడో రేపో ఈ గుడారమును విడిచి పెట్టవలసియున్నది. ప్రభువు ప్రవచనం చెప్పిన రీతిగానే నేను చనిపోవలసియున్నది మరియు నేను వెళ్లవలసియున్నాను. మీకు నేను మరియొక అవకాశమునిచ్చుచున్నాను.”

***II పేతురు 1:15 <నేను మృతిపొందిన తరువాత కూడా మీరు నిత్యము వీటిని జ్ఞాపకము చేసికొనునట్లు జాగ్రత్త చేతును.>***

మీరు కథను అర్థము చేసుకొనుచున్నారా? ఆ చిత్రములోనికి మీరు వెళ్లగలుగుచున్నారా? ఇది విడిచివెళ్లుచున్న ఒక కాపరి దేవుని బిడ్డలకు వ్రాస్తున్న చివరి లేఖ అతడు చెప్పెను, “ మీకు తెలియని ఏదో ఒక దానిని నేను చెప్పుట లేదు మీరు దానిని విన్నారు, విన్నారు మరియు విన్నారు దీనిని అనగా ప్రభువు యొక్క రాకడను గూర్చి రూపాంతరపు కొండ మీద ఇది వరకే ప్రభువును గూర్చి నేను సాక్షమిచ్చితిని. ఏమి జరిగినదో నేను మీకు చెప్పితిని. అది నుండి నేను ఒక ప్రత్యక్ష సాక్షిని.

# G.C.C సంఘములో విలియం బ్రాన్‌హాం గారి పరిచర్య యొక్క ప్రత్యక్ష సాక్షి

మీరందరు ఒక విషయం అర్ధం చేసుకొనవలెనని నేను కోరుచున్నాను అదేమనగా సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క పరిచర్యకు మనం ప్రారంభము నుండి ఇచ్చట సాక్షులను కలిగియున్నాము. సహో॥ బ్రాన్‌హాం గారి పరిచర్య క్రింద కొంత మంది మనుష్యులు కూర్చొని, చనిపోయి మరియు వెళ్లిపోయిరి. అయితే నేటికి కూడా ఇచ్చట గ్రేస్ కవనెంట్ చర్చ్ సంఘములో కొంతమంది సజీవులుగానున్నారు. వీరు ప్రవక్త యొక్క పరిచర్య క్రింద కూర్చొని యున్నవారు. మనం అదే సాక్ష్యమును కలిగియున్నాము. అనగా మనము ప్రారంభము నుండి ప్రత్యక్ష సాక్షులను కలిగియున్నాము మరియు మనము నమ్ముచున్నాము.

***2 పేతురు 1:16-17** < ఏలయనగా చమత్కారముగా కల్పించిన కథలను అనుసరించి మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క శక్తిని ఆయన రాకడను మేము మీకు తెలుపలేదు గాని ఆయన మహాత్మ్యమును మేము కన్నులార చూచినవారమై తెలిపితిమి. ఈయన నా ప్రియ కుమారుడు ఈయన యందు నేను ఆనందించుచున్నాను.>*

అతడు ఒక ప్రత్యక్ష సాక్షి, మరియు ప్రభువు మొదటి సారి వచ్చినపుడు భూమి మీద ఏమి జరిగినదో దానికి అతడు ఒక సాక్షి. అతడు ప్రజల యొక్క విశ్వాసమును లంగరు వేయవలెనని ప్రయత్నిస్తున్నాడు, అనగా వారు ఒక వేళ ఏ విధమైన సందేహమును గాని, భయమును గాని లేక అవిశ్వాసమును గాని వారి హృదయములలో కలిగి యున్నారేమో అట్టి దానిని, అతడు వెళ్లిపోక ముందుగానే పారద్రోలవలెనని ప్రయత్నించెను. అతడు (అనగా పేతురు) చనిపోయిన తరువాత కూడా వారి యొక్క విశ్వాసము బలంగా ఉండవలెనని ముందే కోరుకొనుచున్నాడు. అతడు చెప్పెను, " నా మరణము తరువాత కూడా ఈ విషయములను మీరు జ్ఞాపకముంచుకొనండి, అనగా ప్రభువు పరలోకమునకు ఎక్కిపోయిన నుండి మీకు మేము బోధించిన సంగతులేవియు కల్పనా కథలు కానేకావు".

ఇచ్చట ప్రభువు యొక్క రాకడ అతి ముఖ్యమైనదిగా ఉన్నది. అతడు చెప్పెను, "ప్రభువైన యేసు అను ఒక మనుష్యుని గూర్చి మేము మీకు చెప్పినది ఒక చమత్కార కల్పన కాదని, మీరు అర్ధము చేసుకొనవలెనని నేను కోరుచున్నాను. అతడే మెస్సియ; ఆయన ఈ లోకములోనికి వచ్చెను; ఆయన సువార్తను బోధించెను; ఆయన సిలువ వేయబడెను; ఆయన మరణము నుండి లేచి మహిమలోనికి ఆరోహణుడయ్యెను. పెంతుకోస్తు దినమున దేవుని యొక్క మహా శక్తి దిగివచ్చెను. ఆ విషయములన్నియు కట్టు కథలు కానే కాదు."

నేను ఇప్పుడు చాలా లోతుగా వెళ్లనప్పటికీ, నేనిచ్చట ఒక సమాంతర రేఖ గీయుచున్నాను. నేడు కూడా విలియం బ్రాన్‌హాం అను ఒక మనుష్యుడు ఉండేవాడు, అతడు మలాకీ 4:5-6 యొక్క నెరవేర్పు. ఇతనిని మనము మలాకీ 4 యొక్క ప్రవక్తగా పిలుస్తున్నాము. అతడు రంగము మీదకి వచ్చునపుడు మనలో చాలా మందిమి అతని చుట్టూ లేము, అయితే మనము అతని ప్రసంగ టేపులు విన్నాము, మనము అతని వర్తమానమును విన్నాము, అతనిని చూచిన సాక్షుల నుండి విన్నాము. గొప్ప సూచనలు, అద్భుతాలు అతని యొక్క పరిచర్యలో జరిగినవి. కాలము అలా వెళ్లుచుండగా, సంవత్సరముగుండా, విలియం బ్రాన్‌హాం అనే మనుష్యుడు దేవుని చేత బహుబలముగా వాడబడియున్నాడు అనే విషయం కూడా కొంతమంది నమ్మలేకపోయిరి. ఇవన్నియు కొన్ని కట్టు కథలు అని వారు ఆలోచించిరి. కొంతమందైతే అతడు ప్రకటించిన దానిని అనగా 7 ముద్రలు బయలుపరచబడు సమయంలో ప్రకటన 10:1లో ఉన్న బలిష్ఠుడైన దూత భూమి మీదకి వచ్చియున్నాడు అనే దానిని కూడా నమ్ముట కష్టమైపోయినది. వాటిని గూర్చి నేను ఇంకా చాలా లోతుగా వెళ్లలేను స్నేహితులారా.

<u>క్రిందికి వర్తమానికుడైన దూత, క్రీస్తు దిగివచ్చెను - భూమి మీదను మరియు సముద్రము మీదను పాదములు మోపియున్నాడు.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** 74-2 (40) మరియు ముద్రలు విప్పబడినప్పుడు మర్మము ప్రత్యక్షపరచబడినది, క్రిందికి

వర్తమానికుడైన క్రీస్తు అనే దూత దిగి వచ్చెను, అతని యొక్క పాదములు భూమి మీదను మరియు సముద్రము మీదను వేసుకొని ఆయన శిరస్సు మీద వర్ష ధనస్సును కలిగియున్నాడు. ఇప్పుడు గుర్తుంచుకొనండి, ఈ యొక్క రాకడ సమయములోనే, ఈ యొక్క 7వ దూత కూడా భూమి మీదనున్నాడు. (ఎడమ 63-0317 సా॥).

మీకు కొన్ని విషయములను గుర్తు చేయుటకు సహో॥ పేతురు గారిని అనుకరించుచున్నాను. మీకు ఈ విషయములు తెలిసినప్పటికి మరియు ప్రస్తుత సత్యములో మీరు స్థాపించబడినప్పటికి, దేవుని యొక్క వాగ్దానములను గుర్తు చేసికొనుటకు మీరెన్నడూ అలసిపోరాదు. కొన్ని సార్లు మానవ మాత్రులుముగా మనము మర్చిపోతాము. కొన్ని సార్లు అది చప్పగా ఉంటుంది. కొన్ని సార్లు అది సాధారణముగా ఉంటుంది. కొన్ని సార్లు ఆకాశ పక్షులు వచ్చి కొంత మంది హృదయములో నుండి ఎత్తుకొని పోతాయి. ఈ విషయములన్నియు మీరు గుర్తుంచుకొనవలసియున్నారు.

దేవుని ప్రవక్త యొక్క పరిచర్య, ముద్రలు విప్పబడు సమయంలో వికసించినది. ప్రకటన 10:1 భూమి మీద నిల్చొనియున్నాడు. మీ అందరికి నేను ఒక జ్ఞాపకాన్ని గుర్తుచేయాలనుకొంటున్నాను, అదేమనగా **మనము కల్పనా కథలను వెంబడించుట లేదు**, ప్రవక్త గారి పరిచర్య 1933లో ప్రారంభమై 1946 వరకు సాగుచూ పిమ్మట 1962 వరకు ప్రపంచమంతా వ్యాప్తి చెందింది (ఉజ్జీవము అయిపోయినప్పటికి కూడా.)

బలమైన సూచనలు మరియు అద్భుతములు అనేక పుస్తకాలలోను మరియు టేపులలోను నమోదైనవి. మరియు **"ఒక ప్రవక్త దక్షిణ ఆఫ్రికాను సందర్శించుట"** మరియు ***" విలియం బ్రాన్‌హాం దేవుని యొద్ద నుండి పంపబడిన ఒక మనుష్యుడు"*** మరియు **"కాలమనే ఇసుక మీద అడుగుజాడలు"** మరియు ఇప్పుడు మనము మరియొక 6 పుస్తకములను కలిగియున్నాము. అవేవనగా, **"ఒక సహజాతీతమైన విలియం బ్రాన్‌హాం యొక్క జీవిత చరిత్ర"** సహో॥ జార్గెన్‌సన్ ద్వారా వ్రాయబడినది మొ॥ అనేక గ్రంథాలను కలిగియున్నాము.

మనము గ్రహించవలసినదేమనగా, వెనక నుండి మనము కలిగియున్న అనుభవాలను మన పిల్లలు కలిగిలేరు. వారు జన్మించినప్పటి నుండి, వారు దేవుని గృహములో ఎదిగారు, రక్షణలేని ప్రజలు కూడా మనము బోధించు పరిచర్య క్రిందకు వచ్చి, ఆ యొక్క కథను విని రక్షింపబడియున్నారు. సహో॥ రెన్నరు గారు మరియు సహో॥ కెన్నిగారు కలిగియున్న అనుభవాలను వారు కలిగిలేరు. (సహో॥ కెన్నిగారూ, మీకు మీరుగా ప్రవక్తను చూచి ఆయన మాటలు విన్నారా?) ( పాస్టర్ కెన్నిగారు చెప్పుచున్నారు... అతడు ప్రవక్తను చూచినట్లుగా) మిగతా వారు అతనిని చూచియున్నారు.

అయితే ప్రియులారా, మన పిల్లలు మరియు లోకములో నుండి వచ్చిన ప్రజలు ఈ యొక్క కథలు నిరంతరం వినుచుండగా, కొన్ని సార్లు వారు నిజముగా అది జరిగినదా అని ఆశ్చర్యపోతుంటారు. నేను ఇక్కడ మీకు చెప్పుచున్నదేమనగా సంవత్సరముల తరబడి ఇచ్చట మీరు దేనినైతే వినుచున్నారో మరియు మీ పిల్లలకు ఏదైతే బోధించబడినదో, మీరు మార్పు చెందిన సమయము నుండి మరియు వర్తమానమునకు వచ్చినప్పటి నుండి కూడా మీకు చమత్కార కల్పనా కథలు బోధించబడలేదు. లేదు స్నేహితులారా, ఇచ్చట ఉన్న మీ యొక్క సేవకుల ద్వారా ఇది మీకు రాత్రికి రాత్రే పొదగబడలేదు. కరేబియన్ నుండి ఇచ్చటకు తేబడిన ఇది మీకు సహో॥ బ్రూస్ గారి ద్వారా పొదగబడలేదు మరియు ఈ ప్రజలు వీటిని గుడ్డిగా నమ్ముట లేదు. ఈ సంగతులు నిజముగా సంభవించియున్నవి.

సహో॥ బ్రాన్‌హాం గారు ముద్రలు విప్పబడియున్నవి, అని చెప్పిన మాట ఒక కట్టుకథ అని నేను నమ్ముటలేదు, సహో॥ బ్రాన్‌హాం గారు కనురెప్పపాటులో మహిమలో నుండి ఏడుగురు దేవదూతలు వచ్చి అతనిని అక్షరార్థముగా 26 మైళ్లు ఎత్తునకు తీసుకుపోయిరి, అని చెప్పిన దానిని నేను కట్టు కథ అని అనుకోవడం లేదు. అది ఒక కల్పనా కథవలె ప్రపంచానికి కన్పించవచ్చు అయితే అది ఒక కల్పనా కథ కాదు అని నేను మీకు ఇచ్చట గుర్తు చేయుచున్నాను. లేదండి. ఈ సంగతులు వాస్తవముగా జరిగినవి!

సర్వ ప్రపంచ వ్యాప్తముగా ఈ సంగతులు వాస్తవము అని నమ్మి వేలకొలది ప్రజలున్నారు మరియు వీటి

కొరకు పోరాడుచున్నారు. వారు ప్రత్యక్ష సాక్షులు. మరియు సహో॥ బ్రాన్‌హాం గారు వేటాడుచూ ఉండగా, అతనితో చాలా మంది ప్రత్యక్ష సాక్షులు ఉంటుండగా దేవదూతలు క్రిందికి దిగివచ్చి అతనిని శరీరముతో మేఘములోనికి పట్టుకొని పోయినవి. కావున మలాకీ 4:5-6 అనే వాక్యభాగము విలియం బ్రాన్‌హాం గారి జీవితములో నెరవేరినది అని నమ్ముటలో మేము కట్టు కథలను వెంబడించుట లేదు.

★ ***ఏడుగురు దూతలు ప్రత్యక్షం అయిన విషయమును గూర్చి ప్రత్యక్ష సాక్షులు:-***

**ప్రవక్త మాట :-** 560-3(272) సహో॥ సాత్‌మన్ గారు మీకు గుర్తున్నదా, నేను ఏదో ఒక విషయము చెప్పబడిన వెంటనే నేను మీకును మరియు సహో॥ నార్‌మన్ గారికిని చెప్పాను... సహో॥ నార్‌మన్ గారెక్కడ? వెనక అక్కడ. వారితో ప్రమాణము చేయించితిని అనగా అచ్చటేమి జరిగినదో వారు చెప్పరాదని. అది నిజమేనా?... ఇది జరుగు వరకు నేను దీనిని చెప్పజాలను, ప్రజలు దీనిని చూస్తూ అర్థము చేసుకొనినచో... మరియు ఆ ఒక్క దేవదూతను మీరు గమనించారా, అచ్చట ఒక వింతైన దూత ఉన్నదని నేను చెప్పాను? **ఆయన** మిగతా వారికంటే నా వైపుగా ఎక్కువగా చూస్తున్నాడు... వారు ఒక నక్షత్ర మండలము వలె ఉన్నారు-- ముగ్గురు ఒక వైపున మరియు ఒకరు పైన. మరియు ఎడమనుండి కుడివైపుకు లెక్కించినచో అతడు నా ప్రక్కగా ఉన్నాడు, అతడు 7వ దూతగా ఉండవచ్చును... అతడు నన్ను పట్టుకొని పైకెత్తెను. (ఏడవ ముద్ర 63-0324 సా॥).

పిల్లలుగా మీ యొక్క విశ్వాసమును ఈ రాత్రి నేను మీకు మరలా నిశ్చయము చేయదలచుకున్నాను. భారతదేశములో నుండి, అన్యమతములలో నుండి ఇచ్చటకు వచ్చిన మీ యొక్క విశ్వాసమును మరలా స్థిరపరచవలెనని నేను కోరుకొనుచున్నాను. ఆఫ్రికాలోని మరియు ఫిలిప్పీన్స్‌లో మరియు ఐరోపాలోని జీవిస్తున్న మిమ్ములను మరియు మీ యొక్క విశ్వాసులను మరలా పున:నిర్మించవలెనని నేను కోరుకొనుచున్నాను. ఈ విషయములు జరిగియున్నవి. ప్రత్యక్ష సాక్షులు ఈ సంఘములో ఇప్పటికీ జీవిస్తూ ఉన్నారు. ఎంతమంది ఇచ్చట ఈ విషయములను నమ్ముచున్నారు? (సమాజము "ఆమేన్" అని చెప్పుచున్నది.) ఈ విషయములను నమ్మే సంఘము ఇచ్చట ఉన్నది. మేము ఈ విషయము గూర్చి పోరాడుచున్నాము మరియు మేము చమత్కార కల్పనా కథలను వెంబడించుట లేదు.

విలియం బ్రాన్‌హాం అనే మనిషి ద్వారా ఈ యొక్క విషయములు కల్పనా కథలుగా చెక్కబడలేదు. కల్పనా కథలను చెప్పటానికి అతనికి అవసరము లేదు మరియు మృతులు అతని పరిచర్యలో లేపబడి ఉన్నారని, కుంటివారు బాగుపడియున్నారని, లక్షలకొలది ప్రజలు స్వస్థత పొందుకొనియున్నారని చెప్పుటలో అతడు ఏమీ కల్పించలేదు. లక్షలకొలది ప్రజలు యొక్క హృదయాలను అతడు వివేచించాడు, బలమైన కార్యాలు జరిగినవి. అతడు ఒక సారి దక్షిణ ఆఫ్రికా దేశమును సందర్శించాడు మరియు ఏడు ట్రక్కులతో కుంటివారి కుర్చీలు మరియు చేతి కర్రలు (ప్రజలు బాగుపడిన తరువాత) కుప్పగా పోయబడినవి. మరియు ప్రజలు స్వస్థత పొందాక ఆ యొక్క ట్రక్కుల వెనకాల పరిగెడుతూ దేవునిని మహిమ పరచిరి! ఇవి వార్తా పత్రికలలో ప్రచురితమైనవి కావున మనము కల్పనా కథలను వెంబడించుట లేదు.

**7 ట్రక్కుల లోడులగల చేతికర్రలు మరియు చక్రాల కుర్చీలు:**

**ప్రవక్త మాట :-** E-75 దక్షిణ ఆఫ్రికాలో గల డర్బన్ పట్టణములో గల, ఇరవై వేలమంది సనాతన అన్యులు ఒకే సారి క్రీస్తు నొద్దకు రావటం నేను చూచాను. ఇరవై ఐదు వేల మంది ప్రజలు ఒకే సారిగా బాగుపడటం నేను చూచాను, వారు 7లోడులతో, ట్రక్కు లోడుతో (కాగితాలు మూట కట్టి ) చేతి కర్రలను మరియు చక్రాల కుర్చీలను ఈడ్చిరి మరియు వాటిని ఒక ప్రార్థన నుండి, నేల నుండి దూరముగా ఈడ్చివేసిరి. (యెహోవా యీరే 56-0429).

ప్రజలు దీనిని నమ్ముట ఎంత కష్టమో మీకు తెలియదు, అనగా ప్రభువు చేత వాడబడిన మనుష్యుడొకడు ఏడు ముద్రలు విప్పబడు వరకు ఉన్నాడని నమ్ముట వారికి కష్టముగానే ఉన్నది. (అదియే వారి వితండ వాదన!) ఆ మనుష్యుడు ఏడుగురు దూతల ద్వారా పైకి ఎత్తబడ్డాడు అని నమ్ముటకు వారికి అది ఒక కల్పనా కథగా అనిపిస్తున్నది.

అయితే అది ఒక కల్పనా కథ మాత్రము కాదు! ఈ సంగతులు వాస్తవముగా సంభవించినవి! వీటికి ప్రత్యక్ష సాక్షులున్నారు మరియు నేటి వరకు జీవించిన సాక్షులు కూడా ఉన్నారు.

ఈ వర్తమానమును వినే ఎవరైనా సరే ఈ విషయములను ఆనందిస్తారు. మరియు ఇవి నిజంగా జరిగియున్నవా అని నిశ్చయత కలిగి ఉండలేరు, అయితే ఇవి నిజముగా జరిగియున్నవని నేడు మిమ్ములను మేము నిశ్చయము చేస్తున్నాము . ఎదుగుచూ ఉన్న చిన్న బిడ్డలారా మీరు అర్థము చేసుకోగలిగినంతగా ఈ వర్తమానమును మీరు అర్థము చేసుకోలేదు. ఎందుకనగా ఆలస్యంగా వచ్చారు. మరియు ఇతర మతములనుండి వచ్చిన వారలారా, ఈ కథలు GCC సంఘకాపరుల ద్వారా కట్టుకథలుగా మీకు చెప్పబడలేదు. లేదు. ఈ సంగతులు కరేబియన్ దీవులలో గాని కట్టుకథలుగా చెప్పబడి ఇచ్చుటకు రాలేదు.

ఇవి రావటానికి ఒక ఆధారమున్నది, ఇవన్నియు పరిశుద్ధ గ్రంథములో వాగ్దానములు, మన యొక్క విశ్వాసమును లంగరు వేసే ఒక పునాది ఉన్నది. **అదియే దేవుని వాక్యము.** ప్రభువు యొక్క రెండవ రాకడకు ముందుగా ఒక ప్రవక్త పంపబడతాడు అనేది లేఖన నెరవేర్పుగా ఉన్నది. సహో॥ బ్రాన్‌హాం గారు మలాకీ 4:5-6 యొక్క నెరవేర్పు అనగా మలాకీ 4 యొక్క ప్రవక్త ఏలియా యొక్క ఆత్మతో అభిషేకింపబడి ఉంటాడు. మరియు అతనిని ప్రజలు వేలకొలది సంవత్సరములుగా బైబిలులో చదువుచున్నారు. అది నిజముగా జరిగినది సహోదరులారా! ఇది ఒక కట్టు కథ కాదు.

ఈ విషయములను వినుటలో మనము అలసిపోయినప్పటికి వాటిని నమ్ముచున్నాము. నేడు వీటిని మరలా గుర్తు చేయటంలో మీరు ఏమీ అనుకోలేదని నేను నిరీక్షిస్తున్నాను.

***రోమా 10:17 <కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును***
>

మనము ఎంత ఎక్కువగా వినుచుంటే అంత ఎక్కువగా విశ్వసించవలసియున్నది! మనము చేయుటకు ప్రయత్నించుచున్నదేమనగా మన యొక్క భయములను పారద్రోలవలెనని, సందేహములను పారద్రోయవలెనని మరియు అవిశ్వాసమును నలిపివేయవలెనని.

స్నేహితులారా, ఆఫ్రికా దేశములో అన్యమతము నుండి ఇటీవల కాలములో వర్తమానమునకు రావటం మీకు తెలియదా? మూడు మాసముల క్రితము లేక ఒక సంవత్సరం క్రితం? ప్రజలు వారి యొక్క హిందూ మతమును తృణీకరించారు-- ఆరు మాసములు లేక ఒక సంవత్సరం, 18 మాసాలు మరియు ఈ విషయములు సత్యమని వారికి నిశ్చయత లేదు అనగా పశ్చిమ దేశము నుండి అనగా అమెరికా నుండి వచ్చిన ఈ విషయము సత్యమని వారికి తెలియదు.

ప్రియమైన వారలారా, ఈ వర్తమానము మీ యొక్క హస్తాలలో పడినచో, మీ విశ్వాసమును నేను బలపరుస్తున్నాను. అవును మార్పునొందిన అన్యునిగా, మీ మతమును మీరు విడిచిపెట్టుటలో మీరు ఏ విధమైన తప్పును చేయలేదు. మీ యొక్క హిందూ మతమును విడిచి పెట్టుటలో మీరు ఏ తప్పిదము చేయలేదు, మీ యొక్క ఆఫ్రికా మతమును విడిచి పెట్టుటలో మరియు మీ యొక్క కేథలిక్ సంఘము ను విడిచి పెట్టుటో మీరు తప్పు చేయలేదు. **మేము చమత్కార కల్పనా కథలను వెంబడించుట లేదు!**

విలియం బ్రాన్‌హాం అను ఒక మనుష్యుడు ఉండెను. అతడు ఏలియా యొక్క ఆత్మతో అభిషేకించబడెను. అతడు సువార్త యొక్క సత్యమును బోధించెను. ఒక అగ్ని స్తంభమే అతనిని వెంబడించెను. ఈ విషయములు కట్టు కథలు కాదు నా ప్రియులారా! ఇది నిజముగా సంభవించినది! అతని యొక్క జన్మ నుండి ప్రత్యక్ష సాక్షులు కలరు. అతని యొక్క భుజము మీద అగ్ని స్తంభముండెను. నేను ఆ విషయమును నమ్ముచున్నాను మరియు ఆ విషయములు

సత్యమని నేను నమ్మనిచో, నేను ఈ వేదిక వెనుక నిలబడి ఉండలేను, అయితే అవి సత్యము! అవి జరిగినవి! వీటిని గూర్చి మనము చరిత్ర పుస్తకాలను కలిగియున్నాము. దీనిని నిరూపించుటకు మనము టేపులను కలిగియున్నాము, దీనిని నిరూపించుటకు మనము ఛాయా చిత్రములను కలిగియున్నాము, అతడు (బ్రానహాం) దేవుని యొక్క వరముతో ఉన్న వ్యక్తి. మన దినాలలో అతడొక మహా ప్రవక్త.

అయితే ఇచ్చట నేను మీకు గీయబోవుచున్న సమాంతర రేఖ ఏమనగా సహో॥ పేతురు గారు చెప్పుచున్నదేమనగా, ప్రభువు యొక్క రాకడను గూర్చి వారికి చెప్పుచుండగా, అది ఒక కట్టు కథ కాదు, మీరు ఒక విషయమును అర్ధము చేసుకొనవలెనని నేను కోరుకొనుచున్నాను, అదేమనగా దేవుని ప్రవక్త ప్రపంచవ్యాప్తముగా, సువార్తికునిగా వాడబడిన పిమ్మట అతడు తన పరిచర్యలో ఒక ముఖ్య ఘట్టమునకు వచ్చియున్నాడు. అదియే ఏడు ముద్రలు విప్పబడుట మరియు భూమి మీదకు బలిష్ఠుడైన దూత దిగివచ్చుట. అయితే సర్వ ప్రపంచ వ్యాప్తముగా ఉన్న ప్రజలు దీనిని నమ్ముటకు వారికి కష్టమైనది.

నేడు మన వెనకనే ఒక మనిషి ఉన్నాడు మరియు సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పిన రీతిగా ప్రకటన 10:1 భూమి మీద నిలిచి ఉన్నాడు, అని నమ్ముటకు అతని(విన్‌దయాల్)కి ఎంతో కష్టముగా నున్నది అతడు దీనిని మొదటి పునరుత్థానమునకు అన్వయించుచున్నాడు. ఇది ఒక దెయ్యము యొక్క అబద్ధము! మనము ప్రత్యక్ష సాక్షులను కలిగియున్నాము మరియు ఈ విషయములను మేము మీకు చెప్పునప్పుడు, మేము కల్పనా కథలను చెప్పలేదు. ఇది సత్యము. ఇది వర్తమానములో కనుగొనబడినది. ఇది ఆయన యొక్క టేపులలో కనుగొనబడినది అనగా ముద్రలు విప్పబడు సమయములో బలిష్ఠుడైన దూత భూమి మీదకి దిగివచ్చియున్నాడు.

<u>ముద్రలు విప్పబడినప్పుడు- క్రీస్తు క్రిందకు దిగివచ్చియున్నాడు.</u>

<u>ప్రవక్త మాట :-</u> 74-2(40) మరియు ముద్రలు విప్పబడినప్పుడు మరియు మర్మము ప్రత్యక్ష పరచబడినది, క్రిందికి దూత, వర్తమానికుడు, క్రీస్తు దిగివచ్చి భూమి మీదను మరియు సముద్రము మీదను పాదములు పెట్టి, ధనస్సును తలపైన కలిగియున్నాడు. ఇప్పుడు గుర్తుంచుకొనండి, ఈ యొక్క ఏడవదూత, ఈ యొక్క రాకడ సమయంలో భూమి మీదనే ఉన్నాడు.

... ఇప్పుడు, ఈ యొక్క వర్తమానికుడు బూర ఊదు దినములలో సమస్త మర్మములన్నియు బయలుపరచబడును. ఇప్పుడు, భూమి మీద ఈ యొక్క దూత మరియు వేరొక బలిష్ఠుడైన దూత క్రిందికి దిగివచ్చెను. చూచారా, ఈ దూత భూసంబంధమైన దూత, వర్తమానికుడు. అయితే ఇచ్చట వేరొక వ్యక్తి పరలోకము నుండి దిగి వచ్చెను: ఒక వర్ష ధనస్సు, నిబంధన. చూచారా? క్రీస్తు మాత్రమే ఇది అయి ఉండగలడు...

... మరియు ఇచ్చట ఆయన రాకడ సమయము తరువాత 10వ అధ్యాయములో కనిపిస్తూ మరలా వస్తున్నాడు, మర్మములన్నియు సమాప్తమగును మరియు ముద్రలు విప్పబడును మరియు ఇక ఆలస్యముండదని ప్రకటింపబడును. మరియు ఆయన చెప్పెను, " **ఆ ఏడవ దూత పలుకు దినములలో మర్మములన్నియు సమాప్తమగును**" మరియు ఆ దూత ప్రత్యక్షమగుటకు అదియే సమయము మనము ఎక్కడో ముగిస్తున్నాము. అది నిజము (ఏడు సంఘకాలములు మరియు ఏడు ముద్రలకు గల ఎడమ 63-0317 సా॥).

## <u>ప్రకటన 10:1- క్రీస్తు- నిబంధన దూత</u>

**<u>ప్రవక్త మాట :-</u>** 146-3(196) దీనిని నన్ను మరలా చదవనియ్యండి. ఇది నాకు చాలా మంచిగా అనిపిస్తున్నది. నేను-- నేను దీనిని చదువుటకు ఇష్టపడుచున్నాను. " ... మేఘము దరించుకొని పరలోకము నుండి క్రిందికి దిగి వచ్చిన మరియొక దూతను నేను చూచితిని... ఒక వర్ష ధనస్సు... అతని యొక్క తల మీద మరియు అతని యొక్క ముఖము... సూర్యుడు మరియు అతని యొక్క పాదములు అగ్ని స్తంభముల వలెను".

"ఇప్పుడు, క్రీస్తు అనే అదే విషయమున మనము చూచియున్నాము. మరియు క్రీస్తు సంఘమునకు **ఎల్లప్పుడు వర్తమానికుడని మనకు తెలుసు.** మంచిది. ఆయన అగ్ని స్తంభముగా పిలువబడియున్నాడు, నిబంధన దూతగా మరియు మొ॥ విధములుగా పిలువబడియున్నాడు"(మొదటి ముద్ర 63-0318).

ఒక వేళ అది జరగనిచో, సహో॥ బ్రాన్‌హాం గారు తనకు తానుగా ఒక అబద్ధ ప్రవక్తగా చేసుకున్నట్లుగా ఉంటుంది. ఎందుచేతననగా అతడు ప్రభువు యొక్క రెండవ రాకడకు ముందుగా వెళ్లే దూత. అది ఇప్పుడు నా యొక్క వర్తమానము కాదు. ఆ భాగానికి వెళ్లవలెనని నేను కోరుకొనుట లేదు, అయితే సహో॥ బ్రాన్‌హాం గారు ప్రభువు యొక్క రెండవ రాకడకు ముందుగా వెళ్లే దూత. ఇది 1933లో ప్రభువు యొక్క ప్రకటన ప్రకారముగా సత్యం.

**ఈ యొక్క వర్తమానము క్రీస్తు యొక్క రెండవ రాకడకు ముందుగా వెళ్తుంది.**

**ప్రవక్త మాట :-** E-69 మరియు నేను ఒక బాప్తిస్టు మిషనరీ బోధకునిగా ఆ మధ్యాహ్న కాల వేళలో 500 మందికి బాప్తిస్మం ఇచ్చుటకు వెళ్లియున్నాను. నేను 17వ వ్యక్తికి బాప్తిస్మం ఇచ్చియున్నాను. అకస్మాత్తుగా ఏదో చెప్పుట నేను వింటిని, "పైకి చూడు" మరియు నేను చూచియున్నాను మరియు ఇచ్చటికి ఆ యొక్క అగ్ని స్తంభము ఆకాశము నుండి వచ్చి చుట్టుకొనినది, నేను ఎచ్చటైతే ఉన్నానో అచ్చట నిలువబడినది మరియు చెప్పెను "క్రీస్తు యొక్క మొదటి రాకడకు బాప్తిస్మ మిచ్చు యోహాను ఎలా పంపబడెనో, నీ యొక్క వర్తమానము కూడా క్రీస్తు యొక్క రెండవ రాకడకు ముందుగా వెళ్లును." (సంఘము కృపకు బదులుగా ధర్మశాస్త్రమును ఎన్నుకొనుట 61-0316).

ముద్రలలో ఏదో ఒకటి జరగనిచో మరియు బలిష్ఠుడైన దూత భూమి మీదకి దిగిరానిచో అప్పుడు సహో॥ బ్రాన్‌హాం గారు ఒక అబద్ధ ప్రవక్తగా ఉండి ఉంటాడు. అయితే అతడు అబద్ధ ప్రవక్త కాడు. లేదండీ! అది నిజముగా భూమి మీద సంభవించినది. అది సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క పరిచర్యను నిశ్చయము చేసినది.

సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క పరిచర్యలో గల బలమైన సూచనలు మరియు బలమైన అద్భుతాలను జరుగుటను మనం వినినప్పుడు మరియు ఆయన లోకములోనికి తీసుకువచ్చిన స్వస్థతా వరము ఒక కల్పనా కథ కాదు. అతడు లేఖనములను ఉపయోగించెను.

***మార్కు 16:18 < రోగుల మీద చేతులుంచినపుడు వారు స్వస్థత నొందుదురు. >***

ఇది అప్పుడు కట్టు కథ కానిచో, ఇప్పుడు కూడా కట్టు కథ కాదు, అది కట్టు కథ కాదని నీవు నమ్మినచో అప్పుడు నేడు నీ యొక్క స్వస్థత కొరకు ఆ యొక్క లేఖనమును ప్రయోగించుము! మీ స్థలాలలో మీరు కూర్చొని ఉంటుండగా మీ ప్రార్థనా వరుసలో మీరుంటుండగా, ఆ యొక్క లేఖనము కట్టుకథ కాదని గ్రహించుము.

దేవుని యొద్ద నుండి పంపబడిన యొక మనుష్యుడుండెను, అతడు ఆ లేఖనమును సజీవముగా చేసెను; మరియు ప్రజలు వారి యొక్క జీవితాలలో విశ్వాసమును సాధకము చేయకన్నా అతడు దానిని వారి పైన ప్రయోగించలేదు. నేను మీ యొక్క విశ్వాసమును పైకి తెచ్చుటకు ప్రయత్నించుచున్నాను; ప్రభువు నిన్ను స్వస్థపరచుటకు సమర్థుడు. స్వస్థత అనేది పిల్లల యొక్క రొట్టె. ఇది మనకు సంబంధించినది మరియు దీనిని మనము నమ్మవలసియున్నాము. దీనిని మనము అంగీకరింపవలసియున్నాము.

దేవుని ప్రవక్త రంగము మీదకి వచ్చి **"గురుతును పొందుకొనండి లేనిచో నశిస్తారు"** అనే ప్రాముఖ్యమైన వర్తమానమును చెప్పినపుడు అది ఒక కట్టుకథ కాదు ఇది సత్యము. దీని యొక్క సత్యమేమనగా మీరు అయితే పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు అయిన గురుతును పొందుకొనటమా లేక ఎత్తబాటులోనికి వెళ్లకుండా ఉండటమా అనేది. మనం దానిని నమ్ముచున్నాము.

వధువు కొరకు ఒక ఉజ్జీవము రాబోతున్నదని దేవుని ప్రవక్త బోధించినపుడు, అది ఒక కల్పనా కథ కాదు., లేదు. మనము దీనిని నమ్ముచున్నాము. కడవరి వర్షము ప్రపంచమును తుడుపు పెట్టును (or) తుడిచి వేయును"

అనే విషయమును దేవుని ప్రవక్త చెప్పినపుడు, అది ఒక కట్టు కథ కాదు. నేనేమి చెప్పుచున్నానో మీరు గ్రహించారా?

ముద్రలు విప్పబడుట అనేది ఒక కట్టు కథ కాదు. భూమి మీద దేవ దూత నిలిచి ఉండటం అనేది కట్టు కథ కాదు లేదు. దేవదూతలు సహో॥ బ్రాన్‌హాం గారిని ఆకాశములోనికి తీసుకొని వెళ్లుట కట్టుకథ కాదు. సహో॥ బ్రాన్‌హాం గారు తన యొక్క 14వ ఏట నరకమునకు వెళ్లి వచ్చుట గూర్చి చెప్పినది కట్టుకథ కానే కాదు.

## <u>నేను మునిగిపోవుచున్నాను- నేను నశించిన వారి ప్రదేశములకు వెళ్లియున్నాను.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** 11-2 నేను అలా పట్టుకొని గట్టిగా అరచి మరియు రోధించి మరియు వారు ఆ యొక్క నా కాలు భాగమును బయటకు కత్తిరించిరి అప్పుడు నాకు 14 సంవత్సరముల వయస్సు, కేవలం ఒక అబ్బాయిని... మరియు నాకు రక్త స్రావము అవుట ప్రారంభించినది “మంచిది, నేను తలంచాను, ఇదియే నా యొక్క అంతమనుకున్నాను” ... నేను ఒక సృహ తప్పిన స్థితిలోనికి వెళ్లితిని మరియు నేను నరకములో ఉన్నానని నేను గ్రహించాను...

14-2... నేను అంతము లేని నిత్యత్వము లోనికి జారిపోవుచున్నట్లుగా అనుకున్నాను... మొదట నేను మేఘముల గుండా వెళ్లితిని మరియు అటు తరువాత చీకటి గుండా వెళ్లితిని మరియు క్రిందికి, క్రిందికి, క్రిందికి మునిగిపోతిని. మరియు మీరు తెలుసుకొనవలసిన మొట్టమొదట విషయమేమనగా నేను <u>నశించిన వారి ప్రదేశమునకు</u> వెళ్లితిని మరియు అచ్చట నేను గట్టిగా అరచితిని మరియు నేను చూచితిని మరియు అచ్చట అంతా ఖచ్చితముగా ఉన్నది; దానికి ఏ విధమైన పునాది లేదు. నేను పడిపోవటం ఆగుట జరుగలేదు-- నిత్యము నేను అలా పడిపోవుచున్నట్లుగా అనిపించినది, ఆగటానికి ఎక్కడా ఏ విధమైనదీ లేదు. (ఇప్పుడు చెరలోనున్న ఆత్మలు 63-1110 ఉ॥).

అతడు (W.M.B) పరలోకమునకు వెళ్లి అనగా కాలమనే తెరవెనుకకు వెళ్లి, ప్రభువు దగ్గరకు అతడు నడిపించిన వారిని చూచి, మరలా రావటం అనేది ఒక కట్టు కథ కాదు.

## <u>కాలమనే తెరవెనుక</u>

**<u>ప్రవక్త మాట :-</u>** మరియు ఏదో ఒకటి ఇలా చెప్పుట నేను వింటిని, “కాలమనే తెరవెనుక చూచుటకు నీవు ఇష్టపడుచున్నావా?”

నేను చెప్పితిని, “అది నాకెంతో సహాయము చేయును” మరియు నేను చూచితిని మరియు ఒక్క క్షణములోనే, ఒక్క ఊపిరిలోనే, ఏటవాలుగా వాలిన ఒక ప్రదేశములోనికి నేను వెళ్లితిని, నేను వెనుకకు చూచితిని మరియు అచ్చట నేను నా పరుపు మీద పరుండియున్నాను... నేను ఈ యొక్క శరీరములో ఉన్నానా లేక అవతల ఉన్నానా, లేదా నేను మార్పు చెందియున్నాను... మరియు నేను ఆ యొక్క చిన్న స్థలమును చేరినప్పుడు, నేనిదివరకు ఎన్నడూ చూడని అనేక మంది జనసమూహములు పరుగెత్తుకొని వస్తూ, “ఓ మా ప్రశస్త సహోదరుడా” అని కేకలేయుచున్నారు మరియు నేను చూచితిని మరియు యవ్వన స్త్రీలు బహుశ వారి యొక్క ప్రారంభపు ఇరవైలో (18-20) ఉన్నారు. వారు తమ చేతులను నా చుట్టూ పెట్టి, “ మా ప్రియమైన సహోదరుడా” అని గట్టిగా అరుస్తున్నారు. (తృణీకరించబడిన రాజు 60-0515 ఉ॥).

పిమ్మట అతడు (W.M.B) గురుతును బోధించినపుడు అది ఒక కట్టు కథ కాదు. జనులు దానిని తృణీకరించినప్పటికీ దానిని మనము నమ్ముచున్నాము. అతడు ఉజ్జీవమును గురించి బోధించినపుడు, అది ఒక కల్పనా కథ కాదు. లేదు. కడవరి వర్షము ప్రపంచమును తుడిచి వేయును, అని చెప్పినపుడు అది ఒక కట్టు కథ కాదు. మరియు మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు ఉంటుంది అని అతడు చెప్పినప్పుడు అది కూడా ఒక కట్టు కథ కాదు, మనము దానిని నమ్ముచున్నాము.

అతడు వేటాడుచుండగా, అతడు ఉడుతులను సృష్టించానని చెప్పటంతో మరియు అతడు చెప్పెను, "ఒక ఉడుత వచ్చును గాక; ఇంకొక ఉడుత వచ్చును గాక; మరియొక ఉడుత వచ్చును గాక" మరియు మూడు ఉడుతలు సృష్టించబడినవి, అది ఒక కట్టు కథ కాదు. సహోదరి HATTIE WRIGHT అది ఒక కల్పనా కథ అని అనుకొని ఉండవచ్చును గాని అతడు ఆ యొక్క విధవరాలు గృహమునకు వచ్చునప్పుడు ఉడుతలు యొక్క సృష్టిని గూర్చి మాట్లాడుచూ ఉన్నప్పుడు, ఏదో ఒకటి ఆ చిన్న సహోదరి మీద పడినది మరియు ఆమె చెప్పినది, ***"అది సత్యము తప్ప మరేమీ కాదు"!*** ఎందుచేతననగా అది ఒక కట్టు కథ కాదు.

**<u>ఉడుతలు సృష్టింపబడినవి- అది సత్యము తప్ప మరేమీ కాదు.</u>**

**<u>ప్రవక్త మాట :-</u>** E-61 ఈ యొక్క ఉడుతలు అనేవి దర్శనం కాదు, నేను వాటిని పేల్చాను; వాటిలో నుండి రక్తము బయటకు వచ్చినది, వాటిని ఒలిచి నేను తిన్నాను. అది దర్శనములో కాదు; అవి ఉడుతలు. నేను చెప్పాను, "ఆ యొక్క మారని యెహోవా యీరే ... నా యొక్క అవసరతను ఉనికిలోనికి మాట్లాడగలడు, అబ్రహాము యొక్క అవసరతను మాట్లాడి ఉనికిలోనికి తెచ్చిన ఆయనే." సహోదరి హత్తి చెప్పు వరకు నేను ఏమియు పలుకలేదు (అచ్చట ఆమె ఇప్పుడు కూర్చొని ఏడుస్తున్నది)... ఒక్క పదము కూడా చెప్పలేదు. మరియు ఆమె చెప్పెను, "అది సత్యము తప్ప ఇంకేమీ కాదు" (నా యొక్క నూతన పరిచర్య 59-1115)

ప్రజలకు ఇది ఒక కల్పనా కథగా అనిపించినప్పటికీ ఇది కల్పనా కథ కాదు. ఇప్పుడు, మనము దేవుని వాక్యముతో స్థాపించబడియున్నాము. మరియు మన యొక్క హృదయాలలో ఈ విషయములను గూర్చి ఏ సందేహమును లేదు, మనకు ఏ భయమును లేదు. అయితే కొంత మంది ప్రజలు సందేహాలతో సంతోషిస్తారు. కొంత కాలం తరువాత ఈ సందేహాలు మరియు ఈ భయాలు వారిని లోకములోనికి తీసుకుపోతాయి. వారి హృదయములలో ఉన్న అవిశ్వాసమే దానికి కారణం దేవుని వాక్యము క్రింద కూర్చున్న అనేక మంది ప్రజలు పిమ్మట వెనుకకు జారిపోతారు.

వెనుకకు జారిన ఒక యవ్వనస్థుడు ఒకసారి నన్ను ఇలా అడిగాడు, "ఆ విషయాలు నిజంగా జరిగినవా? నీవు బోధించు ఆ విషయాలు నిజమేనా?" అతడు సంఘములోని పుట్టి పెరిగియున్నాడు. కొన్ని సంవత్సరముల పిదప అతనికి నేను కలిసి ఆరాధనకు తీసుకువచ్చాను. ఇంటికి వస్తూ అతడు రహస్యముగా ఇలా అడిగాడు. " నీవు బోధించు ఆ విషయాలు నిజముగా సత్యమేనా?" అబ్బాయీ, దేవుని వాక్యము క్రింద ఎదిగిన ఒక వ్యక్తి అట్టి ప్రశ్న అడగటం నేనెంతో ఆశ్చర్యపోయాను! నేను చెప్పాను, "అవన్నియు సత్యము" అయినా యిప్పటికీ అతడు లోకములోనే ఉన్నాడు. ఇది ఒక అవిశ్వాసము.

మన యొక్క పిల్లల యొక్క విశ్వాసమును నేను మరలా నిశ్చయము చేస్తున్నాను. యవ్వనస్థులుగా మారిన వారి యొక్క విశ్వాసమును పున: నిర్మిస్తున్నాను. మన యొక్క విశ్వాసమును నేను పున: నిర్మిస్తున్నాను. మనము కల్పనా కథలను వెంబడించుటలేదు.

**దేవుని యొక్క వాగ్దానములు, కుమ్మరింపు - కల్పనా కథలు కావు.**

**<u>ప్రవక్త మాట :-</u>** ***"గురుతు"*** అనేది కట్టు కథ కాదు. ***"ఉజ్జీవం"*** అనేది కల్పనా కథ కాదు. ***"కడవరి వర్షం"*** అనేది కల్పనా కథ కాదు. ***"కుమ్మరింపు"*** అనేది కల్పనా కథ కాదు మరియు ***"మూడవ లాగుడు"*** అనేది కల్పనా కథ కాదు ***"పలుకబడిన మాట"*** పరిచర్య మరియు మిగతా ఈ విషయములన్నియు మనకు వాగ్దానము చేయబడినవి. ప్రభువు యొక్క రాకడను గూర్చి మేము మీకు ప్రకటించునప్పుడు మేము చమత్కార కల్పనలను అనుసరించలేదు. ఏడవ ముద్ర ఇంకా విప్పబడలేదు గాని అది ప్రజలకు బహిరంగముగా సరియైన సమయములో విప్పబడుతుంది, అని మేము మీకు బోధించినప్పుడు అది కల్పనా కథ కాదు. అది ప్రవక్త యొక్క వర్తమానములోనే యున్నది. (ఏడు

ముద్రల ప్రత్యక్షత (గ్రంథం 567-578 పేజీలు) ఇంగ్లీష్ పుస్తకములో చూడండి.)

మరియొక పునరుత్థానమున్నదని దేవుని యొక్క ప్రజలు ఎత్తబాటుకు ముందుగానే భూమి మీద ఉందురని సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పినది ఒక కల్పనా కథ కాదు. లేదండి! నేను దానిని నమ్ముచున్నాను. పిమ్మట దాని తరువాత ఎత్తబాటు జరుగబోవుచున్నది. అది ఒక కట్టు కథ కాదు. లేదు! ఎవరైతే ఎత్తబాటులో తప్పిపోవుదురో వారు సర్వశక్తుని యొక్క తెగులులో శ్రమపడుదురు, అది కూడా ఒక కట్టుకథ కాదు. స్నేహితులారా, అతడు (W.M.B.) వెయ్యేండ్ల పాలన గూర్చి మాట్లాడెను. మరియు అది కట్టు కథ కాదు మనము ఆ విషయములను నమ్ముచున్నాము. ఇప్పుడు సహో॥ బ్రాన్‌హాం గారు గీచిన చిత్రమును చూడండి. అంత్యకాలములో ముద్రలు విప్పబడినవి మరియు ఈ వాగ్దానములు అంత్యకాల వధువుకి వాగ్దానం చేయబడినవి.

కొంత మంది ప్రజలు లేచి "అంతా అయిపోయినది" అని మాట్లాడుట ప్రారంభించిరి భారతదేశములోను, ఆఫ్రికా దేశములోను ప్రపంచవ్యాప్తముగా నున్న ఆ భిన్నమైన బోధకుల మాటలు మీరు వినవద్దు, కొంత మంది దేవుని ప్రవక్తను ప్రారంభం నుండే వెంబడించారు, పిమ్మట వారు దయ్యము చేత అభిషేకించ బడియున్నారు. వారు యూదా ఇస్కరియోతు వలె దయ్యము చేత ఆవహించబడియున్నారు. ప్రవక్త యొక్క మరణము తరువాత వారు బయటికి వెళ్లి వారి యొక్క విత్తనములు విత్తిరి. వారు ఆ యొక్క దర్శనములో గల నల్లని వస్త్రములు ధరించిన వానికి మాదిరిగా ఉన్నారు.

## <u>విత్తువారి యొక్క దర్శనము.</u>

<u>**ప్రవక్త మాట :-**</u> 16 నేను చూడగా భూమి నా ఎదుటగా వచ్చినట్లుగాయున్నది, మరియు అది గుండ్రముగా ఉండుట నేను చూచితిని, తెల్లని వస్త్రములు ధరించిన ఒక మనుష్యుడు చుట్టూ వెళ్లి గోధుమ విత్తనములు విత్తెను. మరియు అతడు భూమి యొక్క చివరి భాగముల నుండి వెళ్లివచ్చిన తరువాత, వేరొక మనుష్యుడు వచ్చెను. వేరొక మనుష్యుడు చుట్టూ నుండి వచ్చెను, భయంకరముగా కనపడెను, అతడు నల్లని వస్త్రము ధరించెను మరియు అతడు వాటి మద్యలో గురుగులును విత్తిపోయెను. (భేధమైన విత్తనము -12, -5, 65-0118).

యూదా ఇస్కరియోతు యేసును భోజనపు బల్ల వరకు వెంబడించాడు మరియు అతడు అపోస్తులుల మద్యన ఉండేవాడు, ఈ మనుష్యులు వర్తమానమును వెంబడించిరి మరియు వీరు దయ్యము యొక్క పాత్రలు. నేడు ప్రపంచ వ్యాప్తముగా నున్న అనేక భిన్నమైన బోధకులు వీరిలో చాలా మంది సహో॥ బ్రాన్‌హాం గారిని వెంబడించిరి మరియు వారు అదే సాక్ష్యమును కలిగియున్నారు, అనగా వారు ప్రవక్తను చూచిరి మరియు ప్రవక్తను వినిరి మరియు ప్రవక్త యొక్క వర్తమానమును వినియున్నారు.

ప్రపంచ వ్యాప్తముగా ఉన్న ప్రజలారా, ఒక్కసారి ఆలోచించండి, "మంచిది, ఆ ప్రజలు ప్రవక్తను వెంబడించిన నుండి, వారు ఇప్పటికి సత్యమే మాట్లాడ వలసియున్నారు గదా!" వారు మనసులో సామాన్యముగానే ఉన్నారు, వారిలో కొంత మందికి పుస్తకములు లేవు, వారిలో కొంత మందికి టేపులు లేవు.

మనము గురుతును కలిగి ఉండబోతున్నాము అనే దానికి దేవుని ప్రవక్త స్థాపించిన దానిని మనము కలిగియున్నాము, మనము ఉజ్జీవమును కలిగి ఉండబోవుచున్నాము, మనము కడవరి వర్షమును కలిగి ఉండబోవుచున్నాము. మనము పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును కలిగి ఉండబోవుచున్నాము. ఏడవ ముద్ర బహిరంగముగా విప్పబడబోవుచున్నది. "పలుకబడిన మాట శక్తి" యొక్క మహా గొప్ప పరిచర్యను మనం కలిగి ఉండబోవు చున్నాము.

ఇప్పుడు నేను ఇచ్చుట మీకు నొక్కివక్కానించి చెప్పుచున్నదేమనగా, దేవుని ప్రవక్త ద్వారా ప్రకటించబడిన వాగ్దానములన్నియు కల్పనా కథలు కానే కావు. అవన్నియు దేవుని వాక్యమునందు వచ్చియున్నవి మరియు ఈ

విషయములు ముద్రలు నుండి వచ్చియున్నవి. ఈ వాగ్దానములు వర్తమానములో ఉన్నవి. దేవుని ప్రవక్త చనిపోయిన తరువాత నుండి ఈ భిన్నమైన బోధకులందరు అంతా సమాప్తమైనది గనుక వధువు కొరకు వచ్చుటకు ఇంకేమీ లేదు, ఎత్తబాటు మాత్రమే ఉంది అని అబద్ధాలు చెప్పుచున్నారు.

## దేవుని యొక్క వాగ్దానాల దర్శనము.

<u>**ప్రవక్త మాట :-**</u> అయితే అమెరికా సంయుక్త రాష్ట్రములలో ఒక మనిషి ఉన్నాడు, అతడు విభిన్నముగా చెప్పుచున్నాడు. వారు పంటి నుండి గోటిదాక అతనితో పోరాటం చేసిరి, అతడు ఒక దర్శనమును పట్టుకున్నాడు, ఆ దర్శనమేనమనగా ఒక ఉజ్జీవము రాబోవుచున్నదని. కుమ్మరింపు ఒకటి ఉన్నదని. గురుతు రాబోవుచున్నదని "పలుకబడిన మాట పరిచర్య" ఒకటున్నదని ఇది నిజమేనా? ఇచ్చట ఉన్న మీరే ఆ మనిషి యొక్క బోధనకు సాక్షులుగా ఉన్నారు. సహో॥ బ్రాన్‌హాం గారు దేన్ని గురించి అయితే బోధించారో ఆ దర్శనాన్ని అతడు పట్టుకో గలిగాడు, అతడు తన యొక్క స్వంత వర్తమానాన్ని మాత్రము కలిగిలేడు.

ప్రవక్త ఒక ఉజ్జీవము ఉన్నది అని చెప్పటం ఒక కట్టు కథ కానప్పుడు, రాబర్ట్ లాంబర్ట్ గారు ఆ ఉజ్జీవం రాబోతుంది అని చెప్పటం కూడా ఒక కట్టు కథ కాదు. సహో॥ బ్రాన్‌హాం గారు పరిశుద్ధాత్మ కుమ్మరింపును ప్రసగించినపుడు మరియు లాంబర్ట్ గారు కూడా పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును ప్రసంగించుట ఒక కట్టు కథ కాదు అతడు దానిని తనకు తానుగా గొప్ప చేయలేదు గాని దేవుని ప్రవక్తే "గురుతును" గొప్ప చేసియున్నాడు.

## <u>గురుతు వర్తమానము- నా పరిచర్య అంతటిలో గొప్ప వర్తమానము.</u>

<u>**ప్రవక్త మాట :-**</u> ఈ ఉదయకాల సమయమున, నా పరిచర్య అంతటిలోను ఈ ఉదయకాల వర్తమానము నాకు గొప్పగా ఉన్నది, ఈ ఉదయకాలమున, చూచారా, నా సేవయంతటిలో ఒక గొప్ప వర్తమానముగా యున్నది. (నిరాశ 63-0901 సా॥).

(గురుతు అనే వర్తమానము 1963-0901 ఉదయం ప్రసంగించబడినది సంపా).

ఈ మనుష్యుడు ఈ అంత్యకాలములో ఇచ్చట "గురుతు" అనే వర్తమానముతో గుర్తించబడ్డాడు. కావున సహో॥ బ్రాన్‌హాం గారు ఏదైతే బోధించియున్నారో ఇతడు కూడా అదే బోధించియున్నాడు మరియు దేవుని వాగ్దానములకు సంబంధించిన విషయాలలో దానికి మీరు సాక్షులుగా ఉన్నారు.

మీలో కొంత మంది అప్పుడు యవ్వనస్థులు, అయితే ఇప్పుడు వృద్ధులు. మీరు ఈ మనిషి యొక్క జీవితాన్ని గమనించారు, అతని యొక్క ప్రవర్తన గమనించారు. మీరు అతని యొక్క బోధనను వెంబడించారు, కావున అతని బోధ ప్రవక్త బోధకు ఎన్నడూ విభేదించలేదని మీకే తెలుసు. మీరు అతనిని ఖచ్చితముగా వెంబడించారు. మరియు మీరు ఈ రోజు ఇచ్చటనున్నారు. ఎందుచేతననగా మీరు కూడా అదే దర్శనమును పట్టుకొనియున్నారు గనుక.

ఇప్పుడు, అది సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క దినాలలో కట్టు కథ కానప్పుడు, లాంబర్ట్ గారి దినాలలో కూడా కట్టు కథ కాదు. "ఆ విషయములు యొక్క సంభవాలు త్వరలో జరుగనైయున్నవి" అది మనము వర్తమానములో చదివియున్నాము. దీనిని నేను నా హృదయమంతటితో నమ్ముచూ ఉన్నాను. కావున మనము చమత్కార కల్పనా కథలను వెంబడించుట లేదు.

తరువాత దినములలో పుట్టిన యవ్వనస్తులు, ఇప్పుడు మీరు పెద్దవారై నా వైపుగా చూస్తున్నారు, నేను ఇచ్చట మీకు చెప్పుచున్నదేమనగా, నేను కూడా ఒకప్పుడు యవ్వనస్తుడను ఇప్పుడైతే వృద్ధుడను. గతములో ఆ వాగ్దానము సత్యము నేటికి కూడా ఆ వాగ్దానము సత్యమే, కావున మీ అమ్మగారు లేదా నాన్న గారు మిమ్ములను దీనిని గూర్చి దేనిలోనికో లాగటం కానే కాదు. నీవు భాగ్యవంతుడైన బిడ్డవు, భాగ్యవంతుడైన యవ్వనస్తుడవు,

భాగ్యవంతురాలైన యవ్వనస్తురాలవు (క్రైస్తవ గృహములో పుట్టినందుకు మరియు ప్రజల మధ్య ఈ ఘడియ యొక్క వాగ్దానమును నమ్ముటకు) నీవెంతో కృతజ్ఞునిగా ఉండవలసియున్నావు. నీవెంతో వందనస్థునిగా ఉండవలసియున్నావు, **నీవు నీ యొక్క తల్లిదండ్రులను గౌరవించవలసియున్నావు. నీ తల్లిదండ్రులను ప్రేమించుము** మరియు వారు నిన్ను క్రైస్తవులుగా పెంచినందుకు వారికి కృతజ్ఞతలు చెల్లించు. మీరెంత మాత్రమును కల్పనా కథలను వెంబడించుట లేదు.

"ప్రభువు నిన్ను స్వస్థపరచగలడు" అని మీకు మేము చెప్పినప్పుడు అది కల్పనా కథ కాదు. ఇది పరిశుద్ధ గ్రంథములో జరిగినది, ఇది సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క పరిచర్యలో అత్యధికముగా జరిగినది మరియు ఇది ఇప్పుడు కూడా జరుగగలదు. ఇది రేపు కూడా జరుగగలదు. ఇది ఇప్పుడు కూడా జరుగగలదు. అయితే కేవలము నీ హృదయములో నీవు నమ్మినచో, నీవు ఇప్పుడే నీ యొక్క కుర్చీలో కూర్చొని ఉంటుండగా ఆ రోగము నిన్ను విడిచి పెట్టగలదు, ఖచ్చితముగా ఇప్పుడే! కేవలం దీనిని నమ్ము దీనిని అంగీకరించు! అది ఎట్టి రోగమైనా అనవసరం, ***ఎందుచేతననగా దేవునికి నయం కాని రోగమంటూ ఏమీ లేదు.*** నేను ఇచ్చట సహో॥ లాంబర్ట్ గారితో గుర్తింపబడుటకు సిగ్గుపడుట లేదు అతడు"సహో॥ బాబ్‌గారిగా" అందరికీ సుపరిచితుడు "ఎవరో ఒకరు ఈ దర్శనమును పట్టుకొని ముందుకు తీసుకొని పోతారు" అని సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పిన రీతిగా వధువు కొరకు ఒక ఉజ్జీవం ఉన్నది, అనే దర్శనమును సహో॥ లాంబర్ట్ గారు పట్టుకొని యున్నారు. అతడు కుమ్మరింపు అనే దర్శనాన్ని పట్టుకొనియున్నాడు. అతడు పొందుకున్న దర్శనమేమనగా, ఎత్తబాటు వచ్చుటకు ముందుగా నీవు పరిశుద్ధాత్మ కుమ్మరింపును పొందుకొనవలెను లేనిచో విడువబడతావు, అని.

ప్రియులారా, సరిగ్గా ఇప్పుడు మనమేమి చేయుచున్నామనగా మన హృదయములను శుభ్రపరుచుకొనుచున్నాము, మన హృదయములను శుద్ధిచేసుకొనుచున్నాము. మన గుండెను ప్రతీరోజు బాదుకొనవలసియున్నాము. అలా కూర్చొని గురుతు వస్తుందని ఎదురు చూడటం కాదు స్నేహితుడా! నీవు నీ యొక్క హృదయమును శుద్ధిచేసుకొనుచు, ప్రతీది నీతో సరిగానే యున్నది అనే నిశ్చయతను కలిగియుండాలి.

నీలోపల లోక సంబంధమైన కోరికలు ఇంకా ఉన్నచో వాటిని విడిచి పెట్టవలసియున్నావు. మీ పిల్లల కొరకు ఇంకా లోక సంబంధమైన కోరికలు నీవు కలిగి ఉన్నచో... వారిని ఇంకా విశ్వవిద్యాలయమునకు పంపించదలచుకున్నచో, వారిని ఇంకా ఒక పెద్ద విద్యాభ్యాసము నార్జించుటకు పంపించదలచినచో, నేను మీకొక విషయము చెప్పుచున్నాను. అదేమనగా ఈ లోకమంతయు గతించుపోబోచున్నది. సహో॥ బ్రాన్‌హాం గారు కలిగి ఉన్నట్లుగా ఆ యొక్క దర్శనాన్ని ఎవరైనా కలిగిలేనిచో, సహో॥ లాంబర్ట్ గారు ఆ దర్శనాన్ని కలిగి ఉన్నట్లుగా నీవు కలిగి లేనిచో, మేము ఆ దర్శనాన్ని పట్టుకొనినట్లుగా పట్టుకోలేనిచో, మీరు ఇప్పుడు పట్టుకొనవలెనని నేను కోరుచున్నాను. విద్య అనేది దయ్యము నుండి వచ్చినది మరియు అది నిన్ను దేవుని నుండి ఎంతో దూరముగా తీసుకొని పోతుంది!

## <u>విద్య నిన్ను దేవుని నుండి ఎంతో దూరముగా తీసుకొని పోతుంది.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** E- 14 కేవలం ఒక సాధారణ విశ్వాసం, అదియే సమస్తమును తీసికొనును. నీవు దానిని బయటకు ఊహిస్తూ ఉన్నప్పుడు... నీవు దేవునిని ఊహించజాలవు, నీవు దేవునిని నమ్మవలసియున్నావు. చూచారా? నీవు... విద్యను ఆర్జించవద్దు, అది నిన్ను దేవుని నుండి దూరముగా తీసుకుపోతుంది. విద్యలో మనమెంత ఎక్కువగా అభివృద్ధి చెందితే అంత ఎక్కువగా దేవుని నుండి దూరముగా పోతాము. **సువార్తకు కలిగియున్న పెద్ద అవరోధమేనగా విద్య. పిమ్మట వారు దేవుని కన్నా ఎక్కువగా తెలుసనుకుంటారు.** అయితే నిన్ను నీవు సామాన్యముగా చేసుకున్నచో మరియు ఆయనను నీవు నమ్మినచో, అది చాలు. (అయ్యా, మేము యేసును చూచెదము 62-0724).

ఈ భూమి మీద మనము జీవించటానికి ఆ కొంత విద్య మనకు చాలునండి, అనగా నిరక్ష్యరాస్య ప్రజలముగా ఉండకన్నా ఉంటే చాలు, నిరక్షరాస్యులుగా ఉండుటకు నేను( మేము) మద్దతునిస్తున్నట్లుగా అనుకోవద్దు! అయితే

దేవుని సంఘములో లేక గృహములో పెరిగిన మీ యొక్క పిల్లలను మీరు ఆ యొక్క పెద్ద పెద్ద కళాశాలలకు పంపించినచో (ఇప్పుడు ఆ యొక్క వెస్లీ కళాశాలలో ఏమి జరుగుచున్నదో మీకు బాగా తెలుసు, ఆ కళాశాల విద్యార్థులు జీవిస్తున్న నీచమైన జీవితాలు మీకు బాగా తెలుసు) మరి మీ పిల్లలను ఆ విశ్వ విద్యాలయములో లేక ఒక పెద్ద కళాశాలలో ఎలా పెడతారు మరియు గొప్ప విద్యల కొరకు విదేశాలకు పంపించుట, ఎక్కువ డబ్బు సంపాదించుటకు విదేశాలకు పంపించుట, పర్యవసానముగా దేవుని వాక్యమునకు వారు దూరమగుట అలా మీరు చేసినచో, అప్పుడు మీరు  చచ్చినంత వేశధారులైయున్నారు. కేవలం వేశధారి తల్లిదండ్రులు మాత్రమే వారి పిల్లలను దేవుని వాక్యం నుండి దూరము చేసి వారిలో విద్యాభ్యాసము యొక్క దర్శనాన్ని పెడతారు.

వారు దేవుని వాక్యము క్రింద పెరిగారు. ఇదియే ప్రపంచములో అత్యుత్తమ విద్యాభ్యాసము, అనగా దేవుని వాగ్దానమునకు మీ పిల్లలను విద్యావంతులుగా చేయుటయే గొప్ప విద్యాభ్యాసము. దేవుని విషయములకు మీ పిల్లలను విద్యావంతులుగా చేయండి: అనగా, పరిశుద్ధంగా ఎలా జీవించాలి, వారి కన్యత్వాన్ని ఎలా కాపాడుకోవాలి మరియు క్రైస్తవులుగా ఎలా జీవించాలి అనే విద్యనివ్వండి. మీరు మీ యొక్క పిల్లలను ఒక తప్పుడు పరిసరాలకు పంపినచో అది కళాశాలే కావచ్చు, ఒక ఉద్యోగమే కావచ్చు, ఒక ఇరుగుపొరుగే కావచ్చు, అది ఏమైనప్పటికీ మీకు తెలిసి, మీరు చూసీ, చూడకన్నా ఉండినచో, మీరు అప్పుడు వేశధారులైయున్నారు! అనగా మేము ఎంతో ఎక్కువగా ప్రసంగిస్తున్నటువంటి ఈ యొక్క దర్శనమును మీరు పట్టుకొన లేదని అర్థము.

మలాకీ 4 యొక్క అనుచరులు దానినే చేసియున్నారు వారు వారి యొక్క పిల్లలను వాక్యము నుండి దూరముగా పంపి వేసియున్నారు. మరియు వారిలో చాలామంది లోకములోనికి జారిపోయి ఉన్నారు. పిమ్మట వారు వారి యొక్క పిల్లలను అచ్చట సంఘములో ఉంచుటకు వర్తమానమును కూడా మార్చుకోవలసి వస్తుంది. కళాశాలలు గుండా చదివి, పిమ్మట వాటి నుండి బయటకు వచ్చేసిన వారు చాలా దీవించబడిన ప్రజలు అయితే, కొన్ని దేశాలలో వారు కళాశాలలకు తప్పక వెళ్లి చదవాల్సిన పరిస్థితి ఉంటుంది. ఎందుకనగా ఉద్యోగం పొందుటకు అర్హతగా వారికి ఆ విశ్వవిద్యాలయ విద్య అవసరమై ఉంటుంది. అట్టి వారికి దేవుడు కృప చూపును గాక!

సహో॥ బ్రాన్‌హాం గారు ఉంచిన ఆ యొక్క దర్శనము అనగా ఏడు ముద్రలు విప్పబడుట మరియు బలిష్ఠుడైన దూత భూమి మీదను మరియు సముద్రము మీదను నిలువబడియుండుట అనే దర్శనాన్ని నీవు పట్టుకొనినచో, అది నిన్ను సంభ్రమాశ్చర్యాలకు గురి చేసి, పిమ్మట నిరాశలోనికి తీసుకొని వెళ్తుంది. అనగా ఈ ప్రపంచము యొక్క ముగింపు లేక అంతము మనకు సమీపములోనే ఉంది అనే విషయమును నీవు అర్థము చేసుకుంటావు. అయితే కొంతమంది ప్రజలు దేవుని యొక్క మహాగొప్ప వాగ్దాన దర్శనములను ప్రభువు యొక్క త్వరలో రాబోవుచున్న రాకడ మరియు ఎత్తబాటు అనే దర్శనములను కోల్పోయి ఉన్నారు. మీరు ఆ యొక్క దర్శనమును కోల్పోయినప్పుడు మీరు సమస్యలో ఉన్నారు. మీరు ఆ యొక్క దర్శనమును కాపాడుకొనవలసియున్నారు. ఆ యొక్క దర్శనము ఆలస్యమౌతున్నప్పటికి కూడా అది ఖచ్చితముగా జరుగుతుంది. దర్శనము ఆలస్యమైతే అవ్వవచ్చు గాని ప్రభువు ఆ దర్శనమును ఎందుకు ఆలస్యము చేయుచున్నాడు అనగా, ఆఫ్రికాలో నుండి మరియు భారతదేశములోనుండి అనేక మంది ప్రజలను ఇంకా రక్షించుటకు మరియు మీ పిల్లలకు సహాయం చేయుటకు.

మీ యొక్క పిల్లలు ఎదుగుచూ ఉన్నారు. ఆ ప్రియమైన చిన్న అమ్మాయిల వైపు చూడండి, ఆ ప్రియమైన చిన్న అబ్బాయిల వైపు చూడండి. ఆ  యొక్క చిన్న బిడ్డలపైన కూడా దేవుడు తన మనస్సును కలిగి ఉన్నాడు. ఆయన యొక్క దీర్ఘశాంతమునకు మనమెంతగానో వందనములు చెల్లించవలసియున్నాము. దైవ సంబంధమైన ప్రత్యక్షత వారికి లేకున్నా మనం ఆ యొక్క, మన సుందరమైన పిల్లలను ఎలా విడిచిపెట్టగలం? నిన్ను **గూర్చి నీవు ఆలోచించే కన్నా నిన్ను గూర్చి దేవుడే ఎక్కువగా ఆలోచిస్తున్నాడు. నీ పిల్లలను గూర్చి నీవు ఎక్కువగా ఆలోచించే కన్నా, దేవుడే వారిని గూర్చి ఎక్కువగా ఆలోచిస్తున్నాడు.**

కొంత మంది ప్రజలున్నారు వారెన్నడూ వారి యొక్క పిల్లల రక్షణ గూర్చి ఆలోచించనే ఆలోచించరు. వారు ఆలోచించేదంతా వారి పిల్లలు ఏదో ఒక మంచి చదువులు చదవాలని పిమ్మట ఒక మంచి ఉద్యోగం చేయాలని మాత్రమే. మీరు అలా ఆలోచిస్తే నేను చెప్పుచున్నదేమనగా మీకు మీరుగా ఇంకా రక్షింపబడలేదు! ఒక మనిషి లేక ఒక స్త్రీ అలా ఆలోచించునపుడు వారు ఇంకా రక్షింపబడలేదు లేదా తిరిగి జన్మించలేదు. మనము జీవిస్తున్న ఈ ఘడియ యొక్క దర్శనమును వారు పొందుకొనలేదు అని అర్ధము.

## కాలము యొక్క ఆత్మ కదులుట- ప్రభువు యొక్క రాకడను ఆలస్యము చేయుట- తిరస్కారము మరియు తిరుగుబాటు.

**<u>ప్రవక్త మాట:-</u>** ఈ ప్రపంచము యొక్క అంతము మన మీదనున్నది మరియు దానిని నేను చెప్పుట కొనసాగిస్తాను! ఆ దర్శనము ఆలస్యమగు చున్నప్పటికీ, లోకము యొక్క అంతము మన మీదనున్నది! సహో॥ బ్రాన్‌హాం గారు దీనిని బోధించారు! సహో॥ లాంబర్ట్ గారు దీనిని బోధించారు! నేను దీనిని బోధిస్తున్నాను! సహో॥ కెన్నీ గారు బోధిస్తున్నారు. సేవకులందరు దీనిని బోధిస్తున్నారు. ఈ ప్రపంచము యొక్క అంతము మనకు సమీపములోనే ఉన్నది!

అదే ఆత్మ ఈ యొక్క అంత్యకాలములో కదులుతూ ఉన్నది: <ప్రభువు యొక్క రాకడను ఆలస్యము చేయుచున్నాడు> ప్రభువు తన యొక్క రాకడను ఆలస్యము చేయుచున్నాడు అని వారు చెప్పునపుడు, వారి యొక్క సహ సేవకులను కొట్టుచున్నట్లుగా అర్ధం. అది ఒక ఆత్మ. వారు గౌరవములేని వారు గాను, తిరస్కారులు గాను మరియు తిరుగుబాటుదారులు గాను మారిపోయిరి. వాక్యము ఏమి చెప్పుచున్నదో వారికి తెలిసీ, పిమ్మట వారు నీ వద్దకు వచ్చి, "పాస్టరు గారు, మేము వదులుగా ఉన్న బట్టలు ధరించవలెనని వాక్యము చెప్పుచున్నట్లుగా మాకు తెలుసు అయితే ఇలా ధరించుట ఇది నా యొక్క స్టైల్!" ఓ నీవు ఒక చచ్చినంత వేశధారివి!

ఆల్కాహాలు(మందు) అమ్మరాదని నాకు తెలుసు అయితే నేను కొంత ఆల్కాహాలును అమ్ముచున్నాను! ఓ నీవొక వేశధారివి! నీవు వాక్యమును విశ్వసించలేదు నీకు ఒక దర్శనము లేదు. నాకు ఇది తెలుసు మరియు నాకు అది తెలుసు మరియు వాక్యము ఇచ్చట ఏమి చెప్పుచున్నదో నాకు తెలుసు మరియు వాక్యము అచ్చట ఏమి చెప్పుచున్నదో నాకు తెలుసు, అయితే నాకు నచ్చిన దానిని మాత్రమే నేను చేస్తాను అంటావు (ఓ వేశధారి!).

నేను ఒక బిగుతైన వస్త్రములు ధరించాను మరియు నేను అబద్ధమాడవలసియున్నాను అని క్రైస్తవుడు చెప్పుట మీరు విన్నారా, నీ యొక్క ఆత్మ గురుతు కొరకు ఇంకా సిద్ధపడలేదు. నీవు ఆ యొక్క అబద్ధములను ఖచ్చితముగా చెప్పుతావు. దేవుని యొక్క వాక్యమును బద్దలు చేయుటకు ఏ సాకును లేదు. అది ఏమైనప్పటికీ నీవు సాకు చెప్పరాదు.

అవును స్నేహితుడా, నేను గద్దించుట లేదు, గాని దేవుని యొక్క వాగ్దానములను నేను నీకు గుర్తు చేస్తున్నాను, నీవు ఒక దర్శనమును పట్టుకొనినచో ఏమి జరుగబోవుచున్నది నేను నీకు చెప్పుచున్నాను. నీవు ఒక దర్శనాన్ని పట్టుకొనినచో మంచిది, ఎందుకనగా ప్రపంచమంతయు గతించుపోబోవుచున్నది, లోకాశలు మరియు కోరికలు అవన్నియు గతించుపోబోవుచున్నది నీవు ఇచ్చట ఎక్కువగా జీవించాలని కోరుకొనుచున్నావు. ***నీకు అవసరానికి చాలిన దాని కన్నా ఎక్కువగా డబ్బు సంపాదించవద్దు, ఎందుకనగా డబ్బు ఎంత కీడో నీకు తెలుసు కదా.***

***1 తిమోతి 6:10 < ఎందుకనగా ధనాపేక్ష సమస్త విధమైన కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి విశ్వాసము నుండి తొలగిపోయి నానా బాధలతో తమ్మును తామే పొడుచుకొనిరి. >***

నీవు ఇచ్చట లోకము యొక్క ఒక భాగము కొరకు పోరాటము చేయరాదు (కష్టపడరాదు), ఒక పెద్ద గృహము కొరకు, ఒక పెద్ద దీని కొరకు, ఒక పెద్ద దాని కొరకు కష్టపడరాదు. నా సహోదరి మరియు సహోదరులారా దేవుని సంఘము కొరకు సహో॥ బ్రాన్‌హాం గారు కలిగియున్న దర్శనాన్ని నీవు పట్టుకొనినచో అది మాత్రమే శాశ్వతం,

మిగతావన్నియు గతించిపోవును. ఒక వేళ దేవుడు నిన్ను భౌతిక దీవెనలైన ధనము మొ॥ వాటితో దీవించినచో పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నదేమనగా, "మీ హృదయమును దాని మీద పెట్టకుడి". మనము **ధనము నుండి ఎంత ఎక్కువగా దూరముగా పారిపోతే, దేవుడు మనలను అంత ఎక్కువగా దీవిస్తాడు.** అదే ప్రభువు యొక్క కార్యము. మరియు ఆయన నిన్ను కాపాడుతాడు , దీని కొరకు దేవునికి వందనములు. పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నదేమనగా...

***1తిమోతి 6:6,8** < సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్ప లాభ సాధనమై(విజయమైయున్నది...) **కాగా అన్న** వస్త్రములు గలవారమైయుండి **వాటితో** తృప్తి **పొందియుందము.** >*

## <u>రక్షణ అత్యంత ప్రాముఖ్యమైనది.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** దేవుని గృహములో లేక సంఘములో మల్లె పూవులు లాంటి మీ పిల్లలను, వారి కన్యత్వములో భద్రముగా ఉన్న వారిని మరియు ఏ స్త్రీని యెరుగని ఒక యవ్వన అబ్బాయిని, మీరు ఎందుకు ఒక నీచమైన వేశ్య గృహమునకు అనగా విద్యాలయమునకు పంపిస్తున్నారు. మీరెందుకు దానిని చేయాలనుకుంటున్నారు. నీకొక దర్శనము లేదు! రక్షణ లేదు, నీకు కోరిక లేదు! నీవు కేవలం ఒక సాధారణ సంఘ విశ్వాసి గానే యున్నావు!

నేను దీనిని భారతదేశము కొరకు చెప్పుచున్నాను; నేను ఆఫ్రికా కొరకు మాట్లాడుచున్నాను; నా యొక్క బెతేలు సంఘము కొరకు మాట్లాడుచున్నాను మరియు ఈ నా యొక్క టేపు ఎంత వరకు వెళ్లుచున్నాదో, వారందరి కొరకు మాట్లాడుచున్నాను. ఎట్టి రకమైన విద్యకన్నను రక్షణే అత్యంత ప్రాముఖ్యమైనది, గృహము కన్నా రక్షణే ప్రాముఖ్యమైనది భూములు కన్నా రక్షణే ప్రాముఖ్యమైనది, ఉద్యోగము కన్నా రక్షణే ప్రాముఖ్యమైనది. అవునండీ, ఆ రీతిగా మనం మన యొక్క రక్షణను చూడవలసియున్నాము.

సహో॥ లాంబర్ట్ గారు ఇచ్చట తూర్పు వైపునకు వచ్చి మరియు దేవుని యొక్క వాక్యమును ప్రకటించినపుడు అతడు చమత్కార కల్పనా కథలను తీసుకొని రాలేదు. అతడు నీకు (మీకు) "స్థిరమైన ప్రవచన వాక్యమును" తెచ్చియున్నాడు. అతడు ఆ దర్శనమును పొందుకొని దానిని తెచ్చియున్నాడు. సహో॥ జార్జిగారు వేదిక వెనుక నిల్చోని యౌవనస్థులైన మీకు బోధించునపుడు, అతడెన్నడూ కల్పనా కథలను బోధించలేదు. సహో॥ మఫీగారు వేదిక వెనకాల నుండి మీకెన్నడూ కల్పిత కథలను బోధించలేదు. స్నేహితులారా వారు ఒక సంఘమును తయారు చేయవలెనని మరియు ఒక తెగను తయారు చేయవలెనని మరియు ప్రతి ఒక్కరు ఒక ప్రత్యేకమైన విధానములో జీవిస్తున్నారు. లేదండి, మేము ఇచ్చట ఏదైతే బోధిస్తున్నామో అది వర్తమానము యొక్క అవసరాలు మాత్రమే.

సర్వ ప్రపంచ వ్యాప్తముగా అనేక మంది మనుష్యులు ఈ కాల వర్తమానమును వంకర చేస్తున్నప్పటికి, మేము మాత్రము వర్తమానము యొక్క అవసరమును మరియు ప్రమాణములను స్థాపించుచున్నాము. స్త్రీలు మర్యాద పూర్వక వస్త్రములు ధరించాలి. అనగా వారి యొక్క వస్త్రములు వారి శరీరమునకు బిగుతుగా అంటుకొనకన్నా వదులుగా ఉండవలెను. వారు ఎత్తుమడాల చెప్పులతో నడవరాదు. ప్రజలు దూరదర్శిని చూడరాదు. ఇవన్నియు వర్తమానములో ఉన్న అవసరాలు. ఇవి కల్పనా కథలు కావు.

ఇప్పుడు ఎవరైనా ఒక కట్టుకథను ఏర్పాటు చేసినచో వారు దానిని, సంఘ సభ్యులుగా చేయుటకు చేస్తున్నారన్న మాట. నిమ్రోదు తన యొక్క మతమును తయారు చేశాడు, ఎందుకనగా ప్రపంచమంతా ఏక మతమును మరియు ఏక సంఘమును నిర్మించుటకు. ఏడు ఉరుములు విప్పబడియున్నవి అని మరియు దూరదర్శిని చూడవచ్చు అని మరియు సన్నని నార వస్త్రములు ధరించవచ్చునని చెప్పినచో వారు అబద్ధమాడుచున్నారు మరియు అది ఒక కట్టుకథ.

ఇప్పుడు నేడు మీరు ఒక కల్పనా కథను వెంబడించుచున్నచో దాని యొక్క అర్థమేమనగా, ఆ యొక్క కథలు చెప్పటం ద్వారా మేము మీ యొక్క డబ్బును ఆశిస్తున్నట్లు అని అర్థం. సహో॥ లాంబర్ట్ గారు మీ యొక్క డబ్బును ఆశిస్తున్నట్లు అర్థం. సహో॥ బ్రాన్హాం గారు మీ యొక్క డబ్బును ఆశిస్తున్నట్లు అర్థం. అయితే ఇది కల్పనా కథ కాదు

అని మీకు నిరూపిస్తున్నప్పుడు, మేము మీ యొక్క డబ్బును ఆశిస్తున్నట్లు కాదు. మీరు కేవలం లేఖనములును నెరవేరిస్తే సరిపోతుంది. అనగా మీ యొక్క డబ్బు విషయములో మీరు మీ యొక్క దశమ భాగములను, ప్రతిష్ఠార్పణలను అర్పిస్తే సరిపోతుంది. ఎవరు ఇచ్చట అర్పిస్తున్నారో లేదా ఎవరు ఇచ్చట దొంగతనము చేయుచున్నారో నాకు తెలియదు. మరియు సహో॥ కెన్నిగారికి కూడా అది తెలుసు అనుకోవడం లేదు. నీవు నీ యొక్క దశమ భాగమును చెల్లించనిచో నీవు ఒక దొంగవు.

***మలాకీ 3:8 <మానవుడు దేవుని యొద్ద దొంగిలునా? అయితే మీరు నా యొద్ద దొంగిలితిరి; దేని విషయములో మేము నీ యొద్ద దొంగిలితిమని మీరందురు, పదియవ భాగములను ప్రతిష్ఠార్పణలను ఇయ్యక దొంగిలితిరి.>***

మేము ఇచ్చట సంఘములో పలానా వ్యక్తి తన యొక్క దశమ భాగములను చెల్లించుట లేదు, అని చెప్పే పట్టిక మా వద్ద లేదు, అయితే ప్రత్యక్షత ఎచ్చటైతే బోధించబడుతుందో **అచ్చట దశమ భాగములు చెల్లించని దొంగలు అభివృద్ధి చెందలేరు.** మేము దానిని ఆ వ్యక్తుల యొక్క మనస్సాక్షికై విడిచి పెట్టుచున్నాము.

సహో॥ లాంబర్ట్ గారు మీ యొక్క డబ్బు విషయములో ఎన్నడూ నేరస్తుడుగా లేడు. సహో॥ లాంబర్ట్ గారు ఎన్నడైననూ ఇచ్చట మిమ్ములను డబ్బు అడిగియున్నాడా? నేను చెప్పుచున్నాను "లేదు అని". (సమాజము ఆమేన్ అని చెప్పుచున్నది) సహో॥ లాంబర్ట్ గారు ఎన్నడూ కీర్తి కొరకు వెదకలేదు అతడెన్నడూ స్త్రీల కొరకు వెళ్లలేదు. సహో॥ లాంబర్ట్ గారు ఎన్నడూ వ్యభిచారంలో పడలేదు. అతడు ఒక నిజ దేవుని బోధకుడు మరియు నీతి యొక్క బోధకుడు.

యౌవనస్థులారా, ఇవి కల్పనా కథలు కావు. మీరు అప్పుడు లేరు. మీరు అట్టి విషయాలకు ఆమేన్ అని చెప్పకపోయినప్పటికీ మేము వీటిని మీకు చెప్పుచున్నాము. ప్రారంభము నుండి కూడా సహో॥ లాంబర్ట్ గారు డబ్బు కొరకు పని చేయలేదు, కీర్తి కొరకు లేక స్త్రీల కొరకు సేవచేయలేదు. దానికి మేము సాక్షులము, మేము ఆ మనిషిని కలుసుకొన్నాము; మేము ఆయన యొక్క పరిచర్య క్రింద ఉన్నాము. అతడు మా ట్రినిడాడ్ దేశమును దర్శించాడు; నేను ఆయనతో సంభాషించాను. అతనితో ప్రారంభము నుండి ఉన్న మనుష్యులు కూడా ఉన్నారు. అది అతని యొక్క వైఖరి కానేకాదు. ఈ విషయములలో ఆయన నేరస్థుడు కాడని నేను చెప్పుచున్నాను. నేను మీకు చూపించుటకు ప్రయత్నిస్తున్నదేమనగా సహో॥ బ్రాన్హాం గారి దినాలలో దేవుని యొక్క వాగ్దానము ఒక కల్పనా కథ కానప్పుడు, లాంబర్ట్ గారి దినాలలో కూడా అది కల్పనా కథ కాదు.

నేను ఇచ్చట ఒక విషయమును పెట్టుచున్నాను. ఆయన యొక్క జీవిత చరిత్రను రాసిన వ్యక్తి సహో॥ లాంబర్ట్ గారి యొక్క కథను చేర్చినపుడు అతడు కల్పనా కథను జోడించలేదు, మన సహోదరుడు రెన్నర్ గారు ఈ కథను వ్రాశారు అయితే అతడు చమత్కార కల్పనలను సృష్టించలేదు. లేదండి. అతడు ఆయన యొక్క జీవితమును నమోదు చేసి ఆయన యొక్క కొన్ని బాధ్యతలను మరియు అతని యొక్క ప్రాణ త్యాగమును నమోదు చేసి, "మలాకీ 4:5-6 యొక్క వర్తమానము కొరకు మొట్టమొదట హతసాక్షి: రాబర్ట్ లీ లాంబర్ట్ గారి జీవిత చరిత్ర అను పుస్తకమును రచించినపుడు అతడు కట్టుకథను సృష్టించలేదు. ఇది ఆ మనిషి యొక్క జీవితము మరియు పరిచర్య యొక్క సత్యమునై యున్నది. నేను దీనిని నమ్ముచున్నాను.

మేము దీనిని ఆంగ్ల భాషలో ప్రచురించాము మరియు హిందీ భాషలో ప్రచురించాము, దానిలో కొన్ని ఛాయా చిత్రములుంచబడినవి. E.O.D.H పుస్తకము సంఖ్య 9 ఇది వరకే తమిళ భాషలో ముద్రితమై ప్రచురితమైనది. ఇది బయటకు వెళ్లినది ఇప్పుడది సరఫరా చేయబడుచున్నది. మరికొన్ని పుస్తకములు మిగతా ఇతర భాషలలో తర్జుమా చేయబడుచున్నవి. ఈ వ్యక్తి యొక్క చరిత్రను అనగా దేవుని యొక్క వాగ్దానమును మరియు పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు దర్శనమును పొందుకున్న ఇతని చరిత్రను ప్రపంచమంతా వినుట పట్ల నేనెంతగానో హర్షిస్తున్నాను. ఈ మనిషి కొరకు నేనెంతగానో వందనాలు చెల్లిస్తున్నాను. ఇతనిని గూర్చి మీరింకా తెలిసికొన గోరినచో, "మొదటి

హతసాక్షి" అను పుస్తకమును మీరు మా నుండి పొందుకొనండి.

**దేవుని యొక్క వాగ్దానమును గూర్చి జు.నా.ణ.ఎ చేసిన నమోదు ఔ.వీ.దీ దేనిని బోధించారో అదే.**

**<u>ప్రవక్త మాట :</u>** సేవకులమైన మేము సహో॥ బ్రాన్హాం గారి యొక్క వర్తమానము నుండి వచ్చిన అదే దర్శనమును బోధిస్తున్నాము, లాంబర్ట్ గారి ద్వారా మాకు స్థిరీకరించబడిన అదే సత్యమును మేము బోధిస్తున్నాము. మేము దానిని కరేబియన్ దీవులలో ప్రకటిస్తున్నాము; మేము దీనిని దక్షిణ అమెరికా దేశములో ప్రకటిస్తున్నాము మరియు అమెరికాలో గల ఇచ్చట G.CC సంఘములో పాస్టర్ మఫి గారు పాస్టర్ రెన్నర్ గారు అదే ప్రసంగిస్తున్నారు. ఇది కల్పనా కథ కాదు. లేదండి. దేవుని యొక్క వాగ్దానం అనేది కట్టుకథ కాదు!

దేవుని యొక్క వాగ్దానమును గూర్చి మేము సందేహించుట లేదు మరియు మలాకీ 4 యొక్క అనుచరులు, ప్రపంచ వ్యాప్తముగా ఉన్న మిశ్రిత జనాంగము యొక్క మృతతుల్యమైన గర్భమును గూర్చి కూడా మేము లెక్కచెయ్యలేదు. దేవుని యొక్క వాగ్దానమును వారు ఎంత తృణీకరించినా నేను లెక్కచెయ్యను; ఇది నిశ్చయముగా జరుగబోతుంది! కడవరి వర్షము ఇకలేదు, కుమ్మరింపు అనేది లేనే లేదు, గురుతు అనేది రావటం లేదు, మూడవ లాగుడు పరిచర్య లేనేలేదు మరియు దేవుని కుమారుల ప్రత్యక్షత లేనేలేదు అని వారెంత చెప్పినప్పటికి మనకనవసరం మనము దీనిని నమ్ముచున్నాము. దేవుని వాగ్ధాన విషయములో మనము సందేహపడుట లేదు గాని ఇంకను విశ్వాసములో బలము పొందుకొనుచున్నాము! ఓ, నిజము!

నా ప్రియమైన వారలారా, E.O.D.H పుస్తకములలో ఏదైతే నమోదు చేయబడినదో అది సహో॥ బ్రాన్హాం గారు చెప్పినది మాత్రమే. అది దేవుని యొక్క వాగ్దానమును గూర్చినది మాత్రమే సహో॥ బ్రాన్హాం గారు ప్రసంగించి మరియు పోరాడిన మరియు సహో॥ లాంబర్ట్ గారు ప్రసంగించి మరియు పోరాడిన అదే వాగ్దానములను మాత్రమే E.O.D.H నమోదు చేయుచున్నది. మీరు నమ్ముచున్న అవే వాగ్దానములు కరేబియన్ దీవులలో ఉన్న మా సేవకులు కూడా నమ్ముచున్నారు. మేము వీటిని మా యొక్క E.O.D.H - 19 పుస్తకాలలో కూడా నమోదు చేసితిమి, ఇంకా మరికొన్ని పుస్తకములు త్వరలో రాబోవుచున్నవి, ఈ యొక్క భిన్నమైన బోధకులు వారు ఊపిరి పీల్చుకొనుచుండగా మరియొక పుస్తకాన్ని మేము విడుదల చేయుచుండగా అది వారిని బయలుపరచబోవుచున్నది.

దీనిని బాగా అర్థం చేసుకొనండి. సహో॥ బ్రాన్హాం గారు ఎత్తిపట్టుకొనిన మరియు మీ యొక్క కాపరులు సంవత్సరములు తరబడి ఎత్తిపట్టుకొనిన అవే దేవుని యొక్క వాగ్దానములును E.O.D.H నమోదు చేయుచున్నది.

అయితే సహో॥ బ్రూస్ గారు, ఆ యొక్క పేరు అనగా E.O.D.H, నాశనకరమైన భిన్నబోధనల యొక్క వివరణ ఏంటి అని అడగవచ్చు. అవును, అది వాస్తవమే. దేవుని యొక్క వాగ్దానమునకు ప్రపంచ వ్యాప్తముగా ఉన్న అనేక మంది యొక్క భిన్నమైన బోధకులు యొక్క బోధనలను మేము సరిపోల్చి వాటిని బయలు పరిచాము, మేము ఈ భిన్నబోధకుల యొక్క బోధనలను పరిశీలించాము మరియు దేవుని యొక్క వాగ్దానాలను సహో॥ బ్రాన్హాం గారు తన వర్తమానములో చెప్పినవి మేము ఈ భిన్న బోధనలను ఆ వాగ్దానాలకు సరిపోల్చినపుడు అవి భిన్నబోధనలని గ్రహించాము. పిమ్మట మేము వారికి ఇలా చెప్పుట ప్రారంభించాము, ***"మీరు ఇచ్చట అబద్ధమాడారు, మీరు అచ్చట అబద్ధమాడారు, ఇచ్చట దేవుని వాగ్దానమును మీరు తప్పుగా అనువదించారు"*** మీరు దేవుని యొక్క వాగ్దానాన్ని తప్పుగా అనువదించినట్లయితే అప్పుడు మీరు ఒక మూఢ భక్తి గల మనిషి; నీవు ఒక భిన్న బోధకుడవి, ఎందుకనగా మీరు దేవుని యొక్క వాగ్దానమునకు వ్యతిరేఖముగా వస్తున్నారు.

E.O.D.H అనగా అదియే: మేము దేవుని యొక్క వాగ్దానాలను తీసుకొని మరియు కల్పనా కథలను దానితో పరిశీలించాము. మేము వారి యొక్క భిన్నబోధనలను పరిశీలించాము, ఈ మనుష్యులు ఏమి చెప్పుచున్నారో మేము సరిపోల్చి చూచాము మరియు ప్రవక్త మరణానంతరము ఏమి చెప్పారో కూడా చూచాము. ఇట్టి భిన్నబోధకులను ఏ ఒక్క వ్యక్తి కూడా బయలుపరచలేక పోయాడు గాని E.O.D.H ఒక మెరుపు వలె బయటకు వెళ్లి ఈ యొక్క

భిన్నబోధనలన్నింటిని బయలుపరచినది మరియు వీరంతా ప్రజలకు అబద్ధము చెప్పుచూ మోసగించుచున్నారని మేము చూపించాము. మరియు ప్రవక్త మరణము తరువాత నుండి వీరు అబద్ధము ఆడుచున్నారు. సమస్త ప్రపంచ వర్తమాన విశ్వాసుల మధ్య ఈ భూ ప్రపంచము మీద E.O.D.H లాంటి పుస్తకాలు లేనే లేవు ఎందుకనగా ఇవి మీకు దేవుని యొక్క వాగ్దానములను చూపించుచున్నవి. పర్యవసానముగా ***"అంతా అయిపోయినది", "కృపా సింహాసనము నుండి రక్తము లేదు", "వధువు కొరకు ఇక ఏ ఉజ్జీవము లేనేలేదు"***, మరియు ప్రపంచ వ్యాప్తముగా అనేక ఎనిమిదవ వర్తమానికులున్నారు. అనే మృత సిద్ధాంతములను పరిశీలించుటకు E.O.D.H మీకు దోహద పడుతుంది.

కేవలం దేవుని యొక్క వాగ్దానము మాత్రమే ఈ యొక్క భిన్నమైన బోధనలను బయలుపరుస్తుంది మరియు లేదు మీరు ఇచ్చట అబద్ధమాడారు, ప్రవక్త దీనిని ఇలా చెప్పాడు. మీరు అచ్చట అబద్ధమాడారు, ప్రవక్త దానిని అచ్చట అలా చెప్పాడు. ఆ యొక్క బోధ భిన్నమైన బోధ, ప్రవక్త దీనిని చెప్పాడు. వారు చెప్పారు, "ఇంకా కడవరి వర్షమేమీ లేదు" దేవుని ప్రవక్త దానికి భిన్నంగా చెప్పాడు అని నీవు ఒక కొటేషన్ చూపిస్తావు. "మూడవ లాగుడు పరిచర్యలో మరి ఏ విధమైన శక్తి లేదు" అని చెప్పారు. అయితే మీరు దేవుని యొక్క వాగ్దానములను తీసుకొని ఈ యొక్క భిన్నమైన బోధనలకు వ్యతిరేకముగా సరిపోల్చి చూడండి. E.O.D.H అనగా అదియే. సహో॥ బ్రాన్హాం గారు పట్టుకొనియున్న అదే వాగ్దానములను E.O.D.H నమోదు చేయుచున్నది. ఆ యొక్క వాగ్దానముల ద్వారా మేము అన్ని రకాలైన భిన్నబోధనలను పరిశీలించాము.

## <u>దేవుని యొక్క వాగ్దానములు వర్తమానము చుట్టూ ఉన్న కల్పనా కథలను బయలుపరుచును.</u>

**<u>ప్రవక్త మాట :</u>** సర్వ ప్రపంచ వ్యాప్తముగా ఉన్న పెద్ద పెద్ద భిన్నమైన బోధనలన్నియు సుమారుగా మా ద్వారా బయలు పరచబడినవి! మరికొన్ని భిన్నమైన బోధనలు ప్రపంచ వ్యాప్తముగా ఇంకా బయలు పరచబడలేదు మా యొక్క E.O.D.H పుస్తకము సంఖ్య 13 బయటకు వెళ్లి ఆ భిన్నమైన బోధనలు యొక్క మరి కొన్ని గింజలను తీసుకొని బయలుపరుస్తుంది.

**కొంత మంది మూఢ భక్తిపరులు E.O.D.H పుస్తకాలను ద్వేషిస్తారు.** వారు గొప్ప సేవకుల సదస్సును ఏర్పాటు చేసి మరియు ఈ పుస్తకాల విషయంలో మనమేమి చేయుదము? అని ఒకరినొకరు అడుగుతుంటారు. (ఇది జర్మనీలో జరిగినది, భారతదేశములో మరియు ఆఫ్రికాలోనూ ఇలాగే చేశారు) అయితే ఓ రెండు స్థలాలలో వారు ఒక ముగింపునకు వచ్చారు. మీకు తెలుసా? అదేమనగా వీటిలో కొన్ని వాటితో E.O.D.Hతో మనము కదలువలసి యున్నాము మరియు దీనిలో ఉన్న కొన్ని విషయములు మనము ఒప్పుకొనవలసియున్నాము లేనిచో మన సంఘాలను మనం కొల్పోతాం అని వారు ముగింపునకు వచ్చారు. ఎందుచేతననగా ఈ పుస్తకాలు వారికి మెరుపు పిడుగులా వెళ్లినవి!

జర్మనీ దేశములో ఉన్న మన ప్రశస్త సహోదరుడు గైటన్ గారు అచ్చట దానిని చేయుచున్నారు! పోరాడుటకు ఆయన అనేక మంది మేధావులను ఎదుర్కొనెను. వారంతా మీకు వ్యతిరేఖముగా వచ్చునపుడు, మీరు ఈ పుస్తకాల యొక్క రచయిత కాదని కేవలం మీరు పంపిణీ దారులు మాత్రమేనని మరియు రచయితను దర్శించండి అని చెప్పండి. వారు అతనిపైకి ఎగరగా అతడు చెప్పెను, "మీరు రచయితను కలవమని మీకు నేను చెప్పానుగా" అయితే ఇంకా ఎందుకు కొంత మంది ప్రజలు E.O.D.Hతో పోరాటము చేస్తూ, రచయితను సందర్శించుట లేదు? ఎందుకనగా వారి యొక్క పేర్లు ఇందులో కన్పించును గనుక, ఇతరులు పేర్లు వచ్చిన రీతిగానే అయితే వారు ఒక సందులో దాగుకొని జర్మనీలో నుండి మొరుగుచున్నారు. నేను తర్జుమా దారులకు మరియు పంపిణీ దారులకు చెప్పుచున్నదేమనగా , "ఈ విషయములను గూర్చి సహో॥ బ్రూస్ గారి మీద నింద ఉంచండి మరియు బ్రూస్ మరియు తన యొక్క ఇతర సేవకులు పశ్చిమ నుండి ఈ విషయములు వ్రాయు చున్నారు అని వాళ్లకు చెప్పండి. అయితే వారు మమ్మలను పట్టుకొనుటకు రాలేక పోవుచున్నారు. వారిలో చాలా మంది వివిధ స్థలాలలో వారి సిద్ధాంతములను మా E.O.D.H పుస్తకములు వెళ్లాక మార్చుకొని యున్నారు.

మిష్టర్ విన్‌దయాల్ గారి విషయములోనైతే అతడు కొన్ని పరిస్థితులు అనే గొలుసు ద్వారా బంధించబడియున్నాడు. అతడు కొన్ని ప్రదేశాలకు వెళ్తున్నప్పుడు, ఆ ప్రదేశాలకు ఇదివరకే E.O.D.H పుస్తకములు వెళ్లటం మూలంగా ఇవి అతనిని అచ్చట కూడా బయలు పరుస్తూ ఉన్నవి. ఈ వ్యక్తుల నుండి మీరు చాలా కష్టముగా వింటారు.

ఆ యొక్క మిగతా ఇతర కల్పనా కథలను బయలు పరుచుటకు దేవుని యొక్క వాగ్దానము ద్వారానే సాధ్యపడుతుంది. ఈ భిన్నబోధకులు అందరూ కల్పనా కథలు బోధిస్తూ ఉన్నారు. SATIAGO అను ఇతడు తానే ఒక మనుష్యకుమారుడైన క్రీస్తునని, మానవ శరీరములో బయలు పరచబడియున్నాడని ఒక కల్పిత కథ బోధిస్తూ ఉన్నాడు. సింగపూర్‌కు చెందిన గాన్ కూడా కల్పిత గాధలు బోధిస్తున్నాడు అతని యొక్క కొన్ని కల్పిత గాధలు ప్రాచీన కాలంలో ఉన్న నిమ్రోదుకు సమానమైనవి, విందయాల్ కల్పిత గాధలు బోధిస్తున్నాడు మరియు అమెరికా సంయుక్త రాష్ట్రములలో మిష్టర్ PARNELL మరియు CLYDE కూడా కల్పిత గాధలు బోధిస్తున్నారు. కావున ఈ యొక్క వ్యక్తులంతా కల్పనా కథలు బోధిస్తున్నారు గాని దేవుని యొక్క వాగ్దానము మాత్రమే వీరందరిని బయలు పరుస్తుంది.

భారతదేశములోను మరియు ఆఫ్రికాలోను ఉన్న నా సహోదరి సహోదరులకు అనగా ఈ వర్తమానమును వినుచున్న వారెవరికైనా నేను మీకు చెప్పుచున్నదేమనగా మా యొక్క ఈ E.O.D.H పరిచర్య ఏమనగా విలియం బ్రాన్హాం గారి ద్వారా ప్రకటించబడిన దేవుని వాగ్దానము యొక్క నమోదు మాత్రమే మరియు ఇది మాకు ఈ దినమున సహో॥ లాంబర్ట్ అనే ఒక నమ్మకమైన దైవ సేవకుని ద్వారా మా వద్దకు ప్రయాణించినది. మరియు ఇది ఒక కల్పనా కథ కానే కాదు కావున ఇచ్చట నేను మీకు ప్రకటిస్తున్నదేమనగా, ఇది ఒక చమత్కార కల్పన కానప్పుడు, ఇది కచ్చితంగా ఒక స్థిరీకరణ ప్రవచన వాక్యమే. అదియే అపోస్తలుడైన పేతురు గారు చెప్పుచున్నారు.

అతడు చెప్పినదేమనగా, నేను మీకు చమత్కార కల్పనలు బోధించుట లేదు గాని **మీకు స్థిరమైన ప్రవచన వాక్యమును బోధించుచున్నాను,** మీరు వినిన గురుతు అనేది మీకు బోధించబడినది కుమ్మరింపు, కడవరి వర్షము, రంగము మీదకి రాబోవుచున్న అతీతమైన సంఘము, కోల్పోయిన అవయవాలు మరియు చేతులు మరళా సృష్టింపబడుట ఇవన్నియు "స్థిరమైన ప్రవచన వాక్యమే".

మీరు వినిన ఆ విషయములన్నియు త్వరలో సంభవింపబోవుచున్నవి. సందేహా లేమీ లేవు. భయాలను కలిగి ఉండవద్దు. ఎదుగుచూ ఉన్న యవ్వన బిడ్డలారా, మీ హృదయములలో ఈ విషయములను ఉంచుకొనండి యవ్వనస్థులారా, E.O.D.H పుస్తకములపై పాండిత్యము సంపాదించండి, దాని వలన మీరు పొలములో ఉన్న ఈ మూఢులను ఎదుర్కొనుటకు దోహదపడును. వారిని ఎలా ఓడించవలెనో మీరు తెలుసుకుంటారు. వారి యొక్క నమ్మకాలు మీరు తెలుసుకుంటారు. ఈ విషయములను మీ హృదయములో భద్రపరచుకొనండి. యవ్వనస్తులుగా ఇచ్చట ఉన్న మీరు ఈ విషయముల పైన మంచి అవగాహన సంపాదించవలసియున్నారు. ప్రభువు మిమ్ములను పిలిచియున్నారు. ఎందుకనగా మీరు బలవంతులు గనుక.

మీరు వినిన ఈ సంగతులు త్వరలో జరగనైయున్నవి. ఖచ్చితంగా ఒక పరిశుద్ధాత్మ కుమ్మరింపు రాబోవుచూ ఉన్నది; మరియు ఇచ్చట అమెరికా సంయుక్త రాష్ట్రములో గల కొత్త ఇంగ్లాండులో ఎచ్చటో ఒక చోట ఉజ్జీవము ప్రారంభము కాబోవుచున్నదని సహో॥ బ్రాన్‌హాం గారే చెప్పియున్నారు.

<u>ఉజ్జీవము- ఇది న్యూ ఇంగ్లాండులో ప్రారంభంకాబోతుందని నేను నమ్ముచున్నాను.</u>

**<u>ప్రవక్త మాట:-</u>** ... ఈ మార్గము గుండా ఒక సమయములో ప్రార్ధించుచుండగా దేవుని వైపుగా వారి యొక్క హృదయాలను సరిచేసుకొనిన ప్రజలకు ఏదో ఒకటి జరగబోవుచున్నది, అనగా ఒక ప్రాచీన పద్ధతిలో గల ఉజ్జీవము కొత్త ఇంగ్లాండులో ప్రారంభం కాబోవుచున్నది. ఇది పశ్చిమ కోస్తాలో ప్రయత్నించబడియున్నది; ఇది మధ్య తూర్పులో ప్రయత్నించబడియున్నది, ఇది దక్షిణములో ప్రయత్నించబడియున్నది, అయితే ప్రయత్నించుటకు మనకు మిగిలిపోయిన

చిట్ట చివరి స్థలము కొత్త ఇంగ్లాండు మాత్రమే... వారు విశ్వసించిన రీతిగా మరియు దేవునిని వారు అదే గౌరవ భావముతో సేవించిన రీతిగా మనము కూడా దేవునిని నమ్మి, యథార్ధముగా ఉన్నచో మనము ఒక ఉజ్జీవమును మరలా కలిగి చూడబోవుచున్నాము. మరియు ఇది "కొత్త ఇంగ్లాండులో" ప్రారంభము కాబోవుతున్నదని నేను నమ్ముచున్నాను మనము దీనిని మోసుకొనిపోవుటకు ఇష్టపడినచో దేవుడు దానిని చేయుటకు ఇష్టపడుతూఉన్నాడు. (పరీక్షింపబడిన విశ్వాసము క్రియలను ఉత్పత్తి చేస్తుంది 58-0518).

కావున మనము ఆ యొక్క గొప్ప కుమ్మరింపు కొరకు గొప్ప ఆశతో ముందుకు చూస్తూ ఉన్నాము. సమస్తమును ఆ యొక్క పరిశుద్ధాత్మలోనే ముడిపడియున్నది. (అనగా జరుగనైయున్న సంగతులు. సంపా॥) ఇది మూఢత్వముగా కన్పిస్తుందని నాకు తెలుసు; ఇది అవిశ్వాస మనసుకు కల్పనా కథ వలె కన్పిస్తుంది, అయితే దేవుని యొక్క ప్రవక్త దీని విషయములో చెప్పినదేమనదగా "ఆ- యొక్క పరిచర్య ప్రారంభమైనప్పుడు, ఆ సమయములో ఎక్కడో కరువులు సంభవించినచో, అచ్చట పంటలు ఎండిపోయినప్పుడు ఎవరో ఒకరు అచ్చటకి వచ్చి ఓ దేవుని కుమారుడా, వర్షమును పంపెదవా అని అడిగినప్పుడు, ఆ సహోదరుడు ఇలా చెప్తాడు, "నేను నీకు వర్షమును పంపిస్తున్నాను" మరియు అచ్చట వర్షము వచ్చును.

<u>నేను మీకు వర్షమును పంపించెదను- మాట మాత్రము సెలవిమ్ము.</u>

<u>**ప్రవక్త మాట :-**</u> 80 ఇప్పుడు ఈ ప్రపంచము మరియు ప్రకృతి అంతయూ మూల్గుచూ ఏడుస్తున్నది. ప్రతీది దేని కొరకు కదులుచున్నది? దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు, నిజకుమారులు, జన్మించిన కుమారులు నింపబడిన కుమారులు మాట్లాడినప్పుడు వారి యొక్క మాట నెరవేరుతుంది. మనము దానికి ఇప్పుడు చాలా సమీపములోని ఉన్నామని నేను నమ్ముచున్నాను. అవునండీ. ఈ పర్వతముతో మాట్లాడుము అది అలా జరుగును.

"సహోదరుడా, ఏదో ఒక విషయము జరుగవలెనని నేను పలానా- పలానా కోరుకొనుచున్నాను. నేను యేసుక్రీస్తులో ఒక విశ్వాసిగా యున్నాను" "నేను దీనిని నీకు ప్రభువైన యేసుక్రీస్తు నామములో ప్రసాదిస్తున్నాను. ఆమేన్ ఒక ప్రదర్శన రాబోవుచున్నది. ఓ సహోదరుడా, నా యొక్క పంట బయట పొలములో ఎండిపోవుచున్నది. నేను ఏ విధమైన వర్షమును కలిగిలేను.

"ప్రభువైన దేవుని నామములో నేను నీకు వర్షమును పంపించెదనా...? ... నీ యొక్క పంట దీవించబడును గాక" ఓ, సమస్త సృష్టి మూల్గుచూ ఎదురుచూచుచున్నది. దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచున్నది. దేవుడు దీనిని ఆదిలోనే అభిషేకించాడు. దేవుడు మనిషికి ఆధిపత్యమిచ్చాడు. (పుత్రస్వీకారము 4వ భాగము- ఆయన చిత్తము గురించి ముందుగా నిర్ణయించబడిన మర్మము 60- 0522 సా॥).

దేవుని ప్రవక్త చెప్పినదేమనగా, "కేన్సరు కన్నా ఘోరమైన ఒక వ్యాధి రాబోవుచున్నది; అప్పుడు రాబోవుచున్న ఆ యొక్క పరిచర్య అట్టి రోగులందరిని స్వస్థపరచబోవుచున్నది" ప్రస్తుతం మనము AIDS రోగమును ప్రపంచములో కలిగి ఉన్నాము ఇది ప్రపంచ మంతటిని తినివేస్తున్న మహామ్మారి దీనిని ఎదుర్కొనే పరిచర్య రంగము మీదకి రాబోవుచున్నది అదియే "మూడవ లాగుడు" పరిచర్యగా ఉండబోవును. ఇప్పుడు జరుగుచున్నటువంటి సూచనల్నియు మనకు తెలియజేస్తున్నవేమనగా మనము ఆ పరిచర్య యొక్క అంచుకు దగ్గరగా వచ్చేశాము.

<u>రాబోవుచున్న వ్యాధితో పోల్చుకుంటే ఇప్పటి కేన్సరు కేవలం చిన్న పంటి నొప్పి మాత్రమే.</u>

<u>**ప్రవక్త మాట :-**</u> 85 దేవుడు తన యొక్క సంఘమును ఒక స్థానములో ఉంచవలెనని కోరుచున్నాడు, దేవుని యొక్క కుమారులు మరియు కుమార్తెలు... దాని కొరకు నేను ఎదురుచూస్తున్నాను, వీధిలోనికి వెళ్లే సమయం కోసం ఎదురుచూస్తున్నాను. అచ్చట తన తల్లి గర్భం నుండి పుట్టినది మొదలుకొని కుంటివాడు కలడు, "వెండి బంగారములు నా యొద్ద లేవు గాని...?" ఓ, దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకై ఎదురుచూచుట (హల్లెలూయ), దేవుడు తనకు

తానుగా తెలియజేసుకొనినప్పుడు, వారు వ్యాధిని ఆపుచేయుదురు, కేన్సరును వారు ఆపుచేయుదురు, వారు వ్యాధులను ఆపుచేయుదురు.

కేన్సరు అనేది ఒక పెద్ద వ్యాధి అని మీరు అనుకొనుచున్నారా? పరిశుద్ధ గ్రంథం చెప్పుచున్నదేమనగా ఒక సమయము రాబోవుచున్నది మనుష్యులు వారి యొక్క శరీరములోనే కుళ్లిపోతారు మరియు వారు చనిపోక ఆ యొక్క పీనుగును డేగలు తింటాయి. రాబోవుచున్న వ్యాధితో పోల్చుకుంటే కేన్సరు అనేది కేవలం చిన్న పంటి నొప్పి మాత్రమే (పుత్రస్వీకారము 4వ భాగము, ఆయన చిత్తమును గూర్చి ముందుగా నిర్ణయించబడిన మర్మము 60-0522 సా॥).

మీ యొక్క శ్రమలలోను మరియు పరీక్షలలోను ఆయనకు మీరు దగ్గరగా రావలెనని దేవుడు మిమ్ములను నెట్టుచున్నాడు. వ్యాధులు? సమస్యలు? అవును, ఆయనకు మీరు దగ్గరగా రావలెనని ప్రభువు మిమ్ములను నెట్టుటకు ప్రయత్నించుచున్నాడు. పిమ్మట ఆయనకు మీరు అర్పించుకొనండి. ఆయనకు మీ యొక్క హృదయమును, ప్రాణమును, శరీరమును అర్పించండి మరియు మనము ఏ ఘడియలో జీవిస్తున్నామో ఎరిగి చేయండి.

ఈ సూచనలు అన్నియు ఏదో ఒక దానికి మనలను నడిపిస్తూ ఉన్నవి. ఏదో ఒకటి జరుగబోవుచున్నది మరియు అది జరగును.

***మార్కు 13:20 <ప్రభువు ఆ దినములను తక్కువ చేయనియెడల ఏ శరీరియు తప్పించుకొనకపోవును; ఏర్పరచబడిన వారి నిమిత్తము, అనగా తాను ఏర్పరచుకొనిన వారి నిమిత్తము ఆయన ఆ దినములను తక్కువ చేసెను >.***

## విదేశాలలో కుమ్మరింపు యొక్క దర్శనం- మహా గొప్ప సూచన.

**<u>ప్రవక్త మాట :-</u>** దీనిని నేను నా యొక్క హృదయమంతటితో, నా మనసంతటితో మరియు ప్రాణమంతటితో నమ్ముచున్నాను. సర్వ ప్రపంచ వ్యాప్తముగా లేచిన ప్రజలున్నారు. (భారతదేశములోను మరియు ఆఫ్రికాలోను ఇతర స్థలాలలో) వీరు ఈ యొక్క దర్శనమును పట్టుకొనగలిగారు. ప్రభువు నిజముగా ఏదో ఒకటి చేయుటకు సిద్ధముగా ఉన్నాడు అనటానికి ఇది ఒక గొప్ప సూచనగా ఉన్నది. మరియు ఆయన దీనిని అతి శీఘ్రముగా చేస్తాడని నమ్ముచున్నాను. ఇది అనుకోకన్నా జరిగిపోయే ఏదో ఒక కార్యము అని నేను నమ్ముటలేదు. ఈ యొక్క దర్శనము భారతదేశమునకు, ఆఫ్రికా ఖండమునకు ఇతర దేశాలకు కూడా ప్రాకినది. మరియు ప్రజలు ఎంతగా దీనికి ప్రతిస్పందించాలో అంతగా ప్రతిస్పందిస్తున్నారు. ఏదో ఒకటి జరుగుటకు సిద్ధముగా ఉన్నది అనటానికి ఇదే నాకు ఒక సూచన.

నేను నిజముగా నమ్ముచున్నదమేనగా E.O.D.H అనేది ఒక పునాది వేయుచున్నది మరియు అనేక సంవత్సరాలుగా ఒక పునాదిని వేసియున్నది. అనగా సహో॥ బ్రాన్‌హాం గారు ఎట్టి పరిస్థితిలోనైనా ఈ వాగ్దానములను తాను జీవించి ఉంటుండగానే చూడవలెనని ఆశించాడు, అనగా మోషే కూడా ఆ వాగ్దాన దేశమునకు వెళ్లవలెనని ప్రయత్నించాడు, గాని లేదు నీవు దానిలోనికి వెళ్లజాలవు అని దేవుడు చెప్పేశాడు. కావున ఇట్టి వాగ్దానమునకు E.O.D.H అనేది ప్రజలను మేల్కొలుపుచున్నది. ఆ ఘడియ మనకు చాలా సమీపముగా ఉన్నదని నేను నమ్ముచున్నాను. సర్వ ప్రపంచ వ్యాప్తముగా ప్రజలను ఈ వాగ్దాన విషయములో మేల్కొలుపుచున్నది.

ప్రియమైన వారలారా, ఇది మనకు కావలసియున్నదని ప్రభువుకు మనము చూపిద్దాము. ఎట్టి పరిస్థితిలోను ఇది మనకు అవసరం. ప్రార్థన చెయ్యండి. ప్రభువును వెదకండి మీ యొక్క హృదయమును ఆయనకు ఇవ్వండి. ఈ వాక్యమునకు ప్రభువు తన ఆశీర్వచనము జత చేయును గాక. దీనిని మీరు ఆనందించారని నేను నమ్ముచున్నాను.

★ ★ ★ ★ ★ ★ ★

# 6వ అధ్యాయము.

## దేవుని యొక్క వాగ్దాన విషయములో మేము సందేహించుట లేదు.

**<u>ప్రవక్త మాట :-</u>** ప్రభువు యొక్క బలమైన సన్నిధిని మనము అనుభవిస్తున్నాము మరియు ఆయన తన యొక్క శక్తి కలిగిన అభిషేకముతో వచ్చినప్పుడు మాట్లాడుట కూడా మనకు కష్టము అవుతుంది. మన మధ్యలో ప్రభువు యొక్క సన్నిధి ఉన్నప్పుడు, అచ్చట స్వాతంత్ర్యం ఉంటుందని మనకి తెలుసు, ప్రజలు వారి యొక్క జీవితాలను వారు సరి చేసుకుంటారని మనకు తెలుసు, ఈ యొక్క సభకు వారికి వారు సిద్ధమౌతారని తెలుసు, ప్రజలు దేవుని యొక్క వాగ్దానమును నమ్ముచూ, త్వరలో రాబోవుచున్న పరిశుద్ధాత్మ కుమ్మరింపు కొరకు గొప్ప ఆశతో ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు, కావున ఇది మాకు నమ్మకాన్నిస్తున్నది. దీని వలన నేను అర్ధము చేసుకొనుచున్నదేమనగా, క్రీస్తు పిలిచిన ఉన్నత పిలుపునకు తగినట్లుగా దేవుని యొక్క ప్రజలు యుద్ధమును కొనసాగిస్తున్నారని. మీ యొక్క హృదయములను ఉత్సాహపరచుటకు మేమిక్కడ ఉన్నాము. మీకు మేము దేవుని యొక్క వాక్యమును ప్రసంగించుట ద్వారా మరియు మా యొక్క సహవాసము ద్వారా ఆశీర్వాదముగా ఉండగలమని.

మేము మీకు మా యొక్క కరేబియన్ దీవుల సంఘము నుండియు దక్షిణ అమెరికా సంఘముల నుండియు మీకు వందనములు చెల్లిస్తున్నాము. మా యొక్క బెతేలు సంఘము నుండియు ప్రతీ ఒక్క సేవకుడు మీకు వారి యొక్క ప్రేమను తెలియజేయు చున్నాడు. Grenade మరియు St.. Vincent నుండి మీకు వారి యొక్క ప్రేమను తెలియజేయుచున్నారు. వారు కూడా అదే వాగ్దానము నిమిత్తము పోరాడుచున్నారు. అచ్చట గయానాలో ఉన్నవాడు కూడా ఇచ్చట కనెక్టికట్‌లో ఉన్న మీకు వారి యొక్క ప్రేమ మరియు శుభాకాంక్షలును తెలియజేయుచున్నారు. మేము కొన్ని సంవత్సరములుగా కలిగియున్నటువంటి వారిని ఇప్పుడు కలిగియున్నాము వారెవరనగా భారతదేశము నుండియు మరియు ఆఫ్రికా నుండియు ఫిలిప్పీన్స్ నుండియు మరియు ఐరోపా నుండియు వారంతా మీకు వందనములు తెలియజేయుచున్నారు.

వీరంతా అదే దర్శనమును పంచుకొని ఉన్నతమైన పిలుపునకు గురుతుగా ముందుకు కొనసాగుచున్నారు. దీనినే మేము అనేక సంవత్సరాలుగా పంచుకొనియున్నాము మరి యొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు కొరకు వీరంతా ఎదురుచూస్తున్నారు. వీరంతా మరియొక ఉజ్జీవము కొరకు మరియు ప్రజలకు బహిరంగముగా తెలియజేయుబడు ఏడు ఉరుముల కొరకు ఎదురుచూస్తున్నారు.

## దేవుని యొక్క కుమ్మరింపును చాటుచున్న సేవకులు.

నేను ఇచ్చట సంఘకాపరియైన కెన్ని మఫీ గారిని, ఇచ్చట సంఘ ప్రజల మధ్య అతడు చేసిన పనికొరకు గొప్పగా అభినందించుచున్నాను. ఆయన బాగా చేశాడని నేను నమ్ముచున్నాను. అవును, మీ యొక్క ధనాన్ని సరియైన రీతిలో ఖర్చుపెట్టారు. ఆ విషయములో మీరు నిశ్చయత కలిగి ఉండగలరని నేను కోరుచున్నాను. ఈ సేవకుడు మీ యొక్క కానుకలు మరియు దశమభాగముల కొరకు ఇచ్చట లేడు. మరియు ఇచ్చట ఉన్న ఏ సేవకుడు కూడా అలాంటి వ్యక్తి కాదు. సహో॥ గెరాల్డ్ రెన్నర్ గారు ఇచ్చట ఒక సహాయ కాపరిగా మరియు మిగతా సేవకులు కూడా మీ యొక్క ఆత్మల కొరకే యున్నారు.

నేను నమ్ముచున్నదేమనగా, సహో॥ బ్రాన్‌హాం గారు మరియు పూర్వ సంఘకాపరులైన సహో॥ లాంబర్ట్ గారు, సహో జార్జి పరిల్లా గారు, సహో॥ CARLTON MCGHEE గారు వీరంతా ఈ ఉదయకాల సమయంలో బాల్కాని పై నుండి రహస్యముగా చూడగలరు మరియు మన యొక్క సంఘమును మరియు దేవుని యొక్క వాగ్దానము వెనుక చేయు కృషిని వారు చూడగలరు మరియు మన కొరకు వారు విడిచి పెట్టిన ప్రత్యక్షతను మరియు

దానిని మనము వెంబడించుచున్న రీతిని చూచి అత్యానంద భరితులుకాగలరు.

మేము ఆత్మలో మునగవలెనని కోరుచున్నాము. నా మనసులో ఒక ప్రార్ధనా వరుసను కలిగి ఉండాలని కోరుకొన్నాను. మేము మీలో ప్రతీ ఒక్కరి కొరకు మరియు మీరంతా కలసి ఆరాధన చేయుటకు మరియు ప్రభువును స్తుతించుటకు మరియు ఆయన యొక్క అద్భుతమైన కృపను గూర్చి మాట్లాడుటకు మేమెంతో సంతోషిస్తూ ప్రభువుకు వందనస్తులమైయున్నాము. ప్రభువు మీ యొక్క హృదయములను దీవించును గాక.

***రోమా 4:16-21*** < ***ఈ హేతువుచేతను ఆ వాగ్దానమును యావత్సంతతికి, అనగా ధర్మశాస్త్రముగలవారికి మాత్రము కాక అబ్రాహామునకున్నట్టి విశ్వాసముగలవారికి కూడ ధృఢము కావలెనని, కృప ననుసరించినదై యుండునట్లు, అది విశ్వాసమూలమైనదాయెను. తాను విశ్వసించిన దేవుని యెదుట, అనగా మృతులను సజీవులనుగా చేయువాడును, లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడునైన దేవుని యెదుట, అతడు మనకందరికి తండ్రియైయున్నాడు, ఇందును గూర్చి నిన్ను అనేక జనములకు తండ్రినిగా నియమించితిని అని వ్రాయబడియున్నది. నీ సంతానము ఈలాగు ఉండునని చెప్పినదానినిబట్టి తాననేక జనములకు తండ్రియగునట్లు, "నిరీక్షణకు ఆధారము లేనప్పుడు అతడు నిరీక్షణ కలిగి నమ్మెను." మరియు అతడు విశ్వాసమునందు బలహీనుడు కాక, రమారమి నూరేండ్ల వయస్సుగలవాడై యుండి, అప్పటికి తన శరీరము మృతతుల్యమైనట్టును, శారా గర్భమును మృతతుల్యమైనట్టును ఆలోచించెను గాని, "అవిశ్వాసమువలన దేవుని వాగ్దానమును గూర్చి సందేహింపక "దేవుని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసము వలన బలమునొందెను*** >.

నా ప్రభువా! వంద సంవత్సరములు గల ఒక మనిషి, అతని యొక్క శరీరము మృతతుల్యమైపోయినది మరియు శారా యొక్క గర్భము మృతుతుల్యమైపోయినది, అయినప్పటికీ దేవుని యొక్క వాగ్దాన విషయములో అతడు అవిశ్వాసపడక మరియు బలహీనుడు గాక ప్రతి దినము మరియు ప్రతీ రాత్రి అతడు దేవునిని మహిమ పరచుచూ విశ్వాస విషయములో బలముపొందుకొనెను.

## మనము కూడా ఒక వాగ్దానమును కలిగియున్నాము- మనము కూడా బలహీనపడము.

<u>ప్రవక్త మాట:-</u> సహో॥ పౌలు గారు అబ్రహామును గూర్చి ఆయన చెప్పుచున్న ఈ సహజమైన కథను నేను ఇష్టపడతాను.

"అవిశ్వాసము వలన దేవుని వాగ్దానమును గూర్చి సందేహింపక! దేవుని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించుచు విశ్వాసము వలన బలము నొందెను."

ఈ అంత్యకాలములో మనము కూడా ఒక ఆత్మసంబంధమైన వాగ్దానమును కలిగియున్నాము. మరియు మనము కూడా అబ్రహాము యొక్క సంతానమునకు నేను నమ్ముచున్నదేమనగా దేవుని యొక్క అన్ని వాగ్దానముల కొరకు నమ్ముటకు అట్టి రకమైన విశ్వాసమును కలిగియున్నాము. అయితే మనకు వాగ్దానం చేయబడిన ఒక గొప్ప వాగ్దానమున్నది. మరియు అది మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు. ఆయొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపు ద్వారా బైబిలు గ్రంథములోను మరియు కాల వర్తమానము ద్వారా వాగ్దానము చేయబడిన మిగతా వాగ్దానములన్నియు నెరవేరవలసియున్నవి.

ఇప్పుడు నా వర్తమానము యొక్క అంశమేంటంటే దేవుని యొక్క వాగ్దాన విషయములో మనము బలహీన పడుట లేదు, సందేహ పడుట లేదు. ఈ యొక్క వాగ్దానము నెరవేరినచో ఇది మిగతా వాగ్దానములన్నింటిని నెరవేరేటట్లుగా చేస్తుంది. అబ్రహాము దేవుని వాగ్దాన విషయములో సందేహపడలేదు అని వ్రాయబడియున్నది. మన కాలములో దేవుని యొక్క వాగ్దాన విషయములో సందేహ పడని వారిని గూర్చి మనము పరిశీలిద్దాము.

నేను ఈ యొక్క ప్రసంగ అంశమును "**బ్రాన్హాం గారు దేవుని యొక్క వాగ్దాన విషయములో సందేహపడలేదు**"అని

పెట్టాలను కున్నాను. అవును, మనము కూడా దీనిలో చేరవలెనని కోరుకొనుచున్నాము కావున మేము చెప్పుచున్నదేమనగా, "దేవుని యొక్క వాగ్దాన విషయములో మేము సందేహపడుట లేదు" అది సహో॥ బ్రాన్హాం గారిని కూడా చేరుస్తుంది. అబ్రహాం గారిని కూడా చేరుస్తుంది. సహో॥ జార్జి గారిని కూడా చేరుస్తుంది. మరియు మఫీ గారిని కూడా చేరుస్తుంది మరియు అన్నిటికి పైగా మీ సంఘ కాపరి సహో॥ లాంబర్ట్ గారిని కూడా చేరుస్తుంది. ఎందుకనగా ఇతడు దీని కొరకు తన రక్తముతో సాక్ష్యమిచ్చాడు. కావున లాంబర్ట్ గారు ఆ యొక్క వాగ్దాన విషయంలో సందేహపడలేదు గాని విశ్వాసంలో, బలము పొందుకొని దేవునిని మహిమ పరచుచు, దేవుడు తాను వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడు అని ఒప్పించబడియున్నాడు. ఎందుచేతననగా ఈ వాగ్దానము లేఖనములోను మరియు పరిశుద్ధ గ్రంథములోను ఇలా చెప్పబడినది.

***2 పేతురు 3:9 <కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని ఎవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారు మనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడైయున్నాడు >.***

## వాగ్దానము చేయబడిన కుమ్మరింపు ఆలస్యమగుటకు దేవుని కృపయే కారణము.

<u>ప్రవక్త మాట :-</u> శత్రువు మిమ్ములను నిరాశకు గురి చేసినప్పుడు, ఎల్లప్పుడు మీ మనసులో ఒక విషయమును ఉంచుకొనండి మరియు శత్రువు మీకు సందేహాలను మరియు మీ మనసులో మనము ఎదురు చూస్తున్న ఈ వాగ్దానము గూర్చి భయాలను పెట్టునపుడు (అబ్రహాము వేచియున్నట్లుగా ఆ కాలమును ఇది వరకే దాటియున్నాము) సహో॥ పేతురు గారు చెప్పిన రీతిగా మనము అవగాహణ చేసుకోవాలి, ప్రభువు యొక్క దీర్ఘశాంతము ఆ యొక్క వాగ్దానము మనకు ఇంకను రాకున్న ఆపుచేస్తున్నది. అనగా దేవుని యొక్క మనస్సు ఎవరో ఎచ్చటో మారుమనస్సు పొందవలెనని చూస్తున్నది.

ఒక వేళ దేవుడు ఈ యొక్క వాగ్దానమును ఇప్పుడే అతి శీఘ్రముగా పంపించినచో అప్పుడు ఆయన ఈ యొక్క అవకాశమును ఒక వ్యక్తి మారుమనస్సు పొందడానికి మరియు రక్షించబడడానికి అవకాశము ఇవ్వటం లేదు అని అర్థం. ఎల్లప్పుడూ మీరు ఒక విషయమును గుర్తుంచుకొనండి, ప్రభువు క్రిందికి చూచినప్పుడు సర్వ ప్రపంచమును చూస్తున్నాడు. (మీరు దానిని ఊహించగలరా?) ఆయన ప్రతీ జంతువును చూస్తున్నాడు, ప్రతీ పక్షిని చూస్తున్నాడు, సముద్రములో ఉన్న ప్రతీ చేపను చూస్తున్నాడు మరియు ప్రతీ మానవ మాత్రుని చూస్తున్నాడు. ఆయన మనలో ప్రతీ ఒక్కరి యొక్క ఆలోచనలు వింటున్నాడు. నా కంటే ఆయనకు బాగా తెలుసు మరియు మీ కన్నా ఆయనకు బాగా తెలుసు. ఆయన తన మహా జ్ఞానములో ఒక పలానా శిశువు జన్మించేంత వరకు ఆ యొక్క వాగ్దానమును ఆలస్యము చేయుచున్నాడు. ఎందుచేతననగా ఆ యొక్క బిడ్డ ఎన్నిక చేయబడియున్నాడు. కావున మనము, "ప్రభువా, మీ మార్గమును మీరు కలిగియుండండి" అని చెప్పవలసియున్నాము.

సహోదరులారా ఆలోచించండి, మనము మన మధ్య మన యొక్క పిల్లలను ఇంకా ప్రత్యక్షత పొందుకొనని వారిని కలిగియున్నాము. వారు ఇంకా తిరిగి జన్మించలేదు. ఆ యొక్క వాగ్దానము నేడే వచ్చినచో మరియు ఆ యొక్క ఎత్తబాటు నేడే జరిగినచో దైవ ప్రత్యక్షత పొందుకొనకున్నా వీరు శ్రమకాలమునకు వెళ్లిపోతారు. అలాంటప్పుడు దేనిని మీరు కోరుకుంటారు? కావున దేవుని యొక్క చిత్తము ఈ యొక్క చిన్న బిడ్డల యొక్క జీవితాలలో నెరవేరు వరకు మరి కొద్ది కాలము వేచి ఉండాలని నేను కోరుకుంటాను. మీరు ఎత్తబాటులోనికి వెళ్లిపోయిన పిమ్మట మీ యొక్క చిన్న పిల్లలు శ్రమకాలము కొరకు విడువబడుట అత్యంత భయంకరమైన విషయము. దానిని గూర్చి కొంత ఆలోచించండి మరియు దీనిని గూర్చి మేము కొంత మాట్లాడవచ్చు.

ప్రియమైన వారలారా, ఆ యొక్క విషయములను గూర్చి నేను ఆలోచిస్తున్నాను దేవుని యొక్క కృపను మరియు దేవుని యొక్క ప్రేమను నేను చూడగలను. ప్రభువు యొక్క దీర్ఘశాంతాన్ని నేను చూడగలను, ఆయన

యొక్క సహనము సంవత్సరములు తరబడి పొడిగించబడుచున్నది. 30 సంవత్సరముల క్రితము ఏమి జరిగినదో మీకు తెలుసా, ప్రభువు ఆయన యొక్క దీర్ఘశాంతాన్ని ఇప్పటి వరకు పొడిగించనిచో మీలో కొంతమంది నేడు ఇచ్చట ఉండేవారా? అయితే మీరు వచ్చి, దేవుని వాక్యమును విని, అర్ధము చేసుకొనుటకు, మరియు మీ యొక్క పిల్లలు నేడు ఇంతవరకు ఎదుగుటకు మరియు వారు కూడా పిల్లలను కలిగియున్నారు. వీటన్నింటికీ దేవుని యొక్క దీర్ఘశాంతమే కారణమయ్యింది. కావున మీరు చుట్టూ చూచి మన మధ్యలో దేవుని యొక్క దీర్ఘశాంతాన్ని చూడండి. పిమ్మట ఇప్పటికి ఎదురుచూస్తున్నటువంటి ప్రభువు యొక్క దీర్ఘశాంతాన్ని గూర్చి ఆలోచించండి బైబిలు చెప్పుచున్న రీతిగా...

***1 పేతురు 3:20 <దేవుని దీర్ఘశాంతము ఇంక కని పెట్టుచుండినప్పుడు పూర్వము నోవహు దినములలో ఓడ సిద్ధపరచబడుచుండగా, అవిధేయులైన వారి యొద్దకు, అనగా చెరలో ఉన్న ఆత్మల యొద్దకు, ఆయన ఆత్మరూపిగానే వెళ్లి వారికి ప్రకటించెను. ఆ ఓడలో కొందరు అనగా ఎనిమిది మంది నీటి ద్వారా రక్షణపొందిరి.>***

దేవుడు 120 సంవత్సరములు వేచియున్నాడు, ఎవరో ఒకరు మారు మనస్సు పొందుతారనే వేచియున్నాడు. ప్రభువు చాలా సంవత్సరాలుగా ఈ యొక్క వాగ్దానమును వెనుక పట్టుకొని యున్నాడు. మరియు ఆయన యొక్క కారణములన్నియు మంచివని నేను నమ్ముచున్నాను, మానవులకు అవి ఎంతో మంచివని. ఒక పిల్లవానికి 5 సంవత్సరములు కావచ్చు, మరియొక పిల్లవానికి 7 సంవత్సరములు కావచ్చు, మరియొక ముసలి వ్యక్తి, తన మంచం మీద చనిపోతూ ఉండవచ్చు, అతనిని ఎవరో ఒకరు ప్రభువు దగ్గరికి నడిపించవచ్చు. ఈ విషయమును మీరు ఆలోచించండి అప్పుడు ఈ వాగ్దానం మనకు ఎందుకు రాలేదో అని ప్రభువు యొక్క దీర్ఘశాంతమును అర్ధం చేసుకుంటారు.

అయితే ఇంకను దేవుని వాగ్దాన విషయములో మనము సందేహపడుట లేదు గాని విశ్వాసము నందు మనము బలము పొందుకొనుచున్నాము, గతములో మీలో చాలా మంది యవ్వనస్తులు, ఇప్పుడైతే మీరు వృద్ధులు. గతంలో మీలో చాలా మంది పిల్లవారు, ఇప్పుడైతే మీరు పెద్దవారు. అవును ఇదంతయూ ప్రభువు యొక్క కృప మాత్రమే. దైవజనుడు ఇచ్చటికి వచ్చినప్పుడు మీలో చాలా మంది ఇచ్చటకు ఇంకా రాలేదు, ఇప్పుడైతే మీరు అర్ధం చేసుకున్నారు. కావున దాని కొరకు మీరు దేవునికి వందనములు చెల్లించవలసియున్నారు. మరియు ఎదరుచూచు కాలమును గూర్చి మనం గౌరవభావంతో ఉండాలి.

అవిశ్వాసము ద్వారా మేము దేవుని యొక్క వాగ్దానమును సందేహపడుట లేదు. కాలమును బట్టి దేవుని యొక్క వాగ్దాన విషయములో మేము సందేహపడుట లేదు, గతించిన సంవత్సరాలను బట్టి కూడా మేము సందేహపడుట లేదు. లేదండీ, మేము ఇచ్చటనున్నాము, మేము ఎదురుచూస్తూ ఉన్నాము, మేము గమనిస్తూనేయున్నాము, ప్రతీ దినము, ప్రతీ సంవత్సరము, మేము పైకి చూస్తూనేయున్నాము. కొన్ని సార్లు మన యొక్క విశ్వాసము ఎదుగుతూ ఉంటుంది, కొన్ని సార్లు అది బలహీనపడుతుంది. అయితే మేము ప్రభువుతోనే కొనసాగుచున్నాము.

సమస్యల మూలముగా దేవుని యొక్క వాగ్దాన విషయములో మనము సందేహపడుట లేదు. అనారోగ్యము మూలముగా దేవుని యొక్క వాక్యము విషయాలలో మేము సందేహపడుట లేదు. మరణము గుండా కూడా దేవుని యొక్క వాగ్దాన విషయములో మేము సందేహపడుట లేదు. చనిపోయిన ఒక ఇద్దరు సంఘకాపరులను మేము సమాధి చేశాము. ఈ విశ్వాసం కొరకు పోరాటం చేసిన అద్భుతమైన కొంతమంది సహోదరులను మేము సమాధి చేశాము. వారు ఒకప్పుడు యవ్వనస్తులుగా ఉండిరి మరియు వృద్ధులైరి అయినప్పటికీ వారి మరణము మా యొక్క దేవుని సంఘమును ఏ విధముగాను భంగపరచలేదు.

అవిశ్వాసము ద్వారా మేము దేవుని యొక్క వాగ్దానమును ఎన్నడూ సందేహించలేదు. మేము ముందుకే కొనసాగుచున్నాము. ఆ వాగ్దానము ఈ దినము రానిచో, అది రేపు వస్తుంది. ఒక వేళ రేపు రానిచో, తరువాత నెలలో వస్తుంది. అది తరువాత నెలలో రానిచో, తరువాత సంవత్సరం వస్తుంది. కావున మేము యుద్ధాన్ని కొనసాగిస్తూ

మందుకే సాగిపోతాము.

మనము ముందుకు యుద్ధాన్ని కొనసాగిస్తూ వెళ్లుచుండగా అదే దర్శనాన్ని, అదే విశ్వాసాన్ని మనలో ప్రతీ ఒక్కరము కలిగి ముందుకే కొనసాగుదాము, కాలము నిన్ను సందేహపడేటట్లు చేయనివ్వొద్దు. సమస్యలు నిన్ను సందేహపడేటట్లుగా చేయనివ్వొద్దు మరియు ఆ వాగ్దానమును నీవు పొందకొనలేవేమో అని ఆలోచించవద్దు. రుగ్మత నిన్ను సందేహపడేటట్లుగా చేయనివ్వొదు. సంఘములో ఎవరో ఒకరు చనిపోవుట అనే సంభవము దేవుని వాగ్దాన విషయములో నిన్ను సందేహపడేటట్లుగా చేయనివ్వొద్దు మరియు ఇతర వాగ్దానములైన స్వస్థతా వాగ్దానం మరియు రక్షణ వాగ్దానం విషయంలో కూడా సందేహ పడవద్దు, ఎవరో ఒకరు లోకములోనికి జారిపోవుట అనే విషయము నిన్ను సందేహపడేటట్లుగా చేయనివ్వొద్దు మరియు ఒక యవ్వనస్తునిగా, యవ్వనస్తురాలిగా అతని తరువాత నేను పడిపోతానేమో అని ఆలోచించవద్దు. లేదండీ, అలా చేస్తే దేవుని యొక్క వాగ్దాన విషయంలో నీవు సందేహపడినట్టే.

## ఇస్సాకు : క్రీస్తుకు మరియు కుమ్మరింపునకు మాదిరిగా ఉన్నాడు.

**ప్రవక్త మాట :-** 100 సంవత్సరముల ముదుసలి అబ్రహామును గూర్చి మరియు ఆయన యొక్క శరీరమును గూర్చి ఆలోచించండి, శారాను గూర్చి మరియు ఆమె యొక్క మృతతుల్యమైన గర్భమును గూర్చి ఆలోచించండి. పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నదేమనగా, అబ్రహాము దేవుని యొక్క వాగ్దాన విషయములో సందేహ పడలేదని. అతడు సందేహపడలేదు సరికదా విశ్వాసములో బలం పొందుకొనియున్నాడు. అతడు విశ్వాసంలో బలం పొందుకోవడం మాత్రమే కాదు గాని అతడు ప్రతీ ఉదయమున పైకి ఎగురుతూ మరియు దేవునిని స్తుతిస్తూ, దేవునిని మహిమపరుస్తూ ఉండేవాడు మరియు దేవుడు తనకు వాగ్దానము చేసిన దానిలో, " ఈ యొక్క తాత ఒక అబ్బాయిని కలిగి ఉండబోవుచున్నాడు! ఈ యొక్క బామ్మ, మృతతుల్యమైన తన యొక్క గర్భములో ఒక బిడ్డకు జన్మనివ్వబోవుచున్నది!" అని చెప్పుకొనే వాడు. ఆమె ఎలా ప్రసవ నొప్పులను భరించగలదో ఏమో నాకు తెలియదు, దేవుడు అలా చెప్పాడు గనుక నేను నమ్ముచున్నాను అని అనుకొనే వాడు; అవునండి, అతడు ప్రతీ రాత్రి, ప్రతీ పగలు కూడా దేవునిని మహిమ పరచేవాడు, అతడు ఒక చిన్న గుడిసె నిర్మించి, ఆ శిశువు పుడతాడని ముందుగానే బట్టలు సిద్ధము చేసెను. నేను ఊహిస్తున్నదేమనగా, అతడు కొన్ని సార్లు ఆ యొక్క బూట్లును మరియు డయాపర్సుని పట్టుకొని ఊపుతూ ఉండేవాడు మరియు దేవునికి మహిమను మరియు వందనములును చెల్లిస్తుండేవాడు అని!

ఇప్పుడు విశ్వాసమనగా అదియే! దానితో పోల్చుకుంటే నీ అనారోగ్యం ఎక్కడ! అది ఏమీకాదు! నేను చెప్పుచున్నదేమనగా, అబ్రహాము యొక్క స్థితితో సరిపోల్చుకున్నచో నీ యొక్క అనారోగ్యము ఏమీ కానే కాదు మరియు శారా యొక్క స్థితిని అనగా ఇస్సాకు అనే ఈ యొక్క బాలుని వారు కనబోతున్నారు అని నమ్ముతూ ఉండేవారు.

నేను ఆ యొక్క శిశువు మరియు వారు ఎదురుచూసిన ఆ యొక్క వాగ్దానం అనేవి ఈ అంత్యకాలములో మన యొక్క వాగ్దానమునకు సమాంతరముగా నున్నది. అనగా ఈ యొక్క అంత్యకాలములో వధువు ద్వారా క్రీస్తు యొక్క జన్మ మరళా రాబోవుచున్నది.

***గలతీ 4:19 < నా పిల్లలారా, క్రీస్తు స్వరూపము మీయందేర్పడు వరకు మీ విషయమై మరల నాకు ప్రసవవేదన కలుగుచున్నది >.***

ఆ యొక్క వాగ్దాన పుత్రుడైన ఇస్సాకు నేడు మన సంఘమునకు మాదిరిగా నున్నాడు, అనగా ఎత్తబాటుకు మందుగా క్రీస్తు మరియొక సారి సంఘమునకు ప్రదర్శింపబడబోవుచున్నాడు. ఇది ఏదో ఒక క్రొత్త విషయం కాదు, అదే దేవుని యొక్క వాగ్దానము కొరకు ఎదురు చూచే ప్రజలు నేడు ఉన్నారు. మరియు వారు ఆ యొక్క దేవుని వాగ్దానము కొరకు ఎదురుచూస్తూ ఉన్నారు, అది అబ్రహాము కన్నా మరియు శారా కన్నా ఎక్కువ రోజులు పట్టుచున్నది.

మనము ఆ యొక్క అబ్రహాము దినాలను దాటి వచ్చేశాము మరియు ఆ యొక్క దేవుని వాగ్దానము కొరకు

ఎదురు చూస్తున్నాము. మనము మన యొక్క చిన్న చిన్న పరీక్షలను కలిగియున్నాము, మనము మన యొక్క చిన్న చిన్న సమస్యలను కలిగియున్నాము, మనము మనయొక్క రుగ్మతలను కలిగియున్నాము, మనం దయ్యపు యుద్ధాలను కలిగియున్నాము, మనము కొన్ని సార్లు నిరాశలను కలిగియుంటున్నాము. మనలో అందరము బలవంతులము కాదు, కొంత మంది బలహీనులు అయితే పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నదేమనగా...

***ఎఫెసీ 6:10 <తుదకు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి "ఆయన యందు" బలవంతులై యుండుడి >.***

అబ్రహాము విశ్వాసముతో బలవంతుడగుచు దేవునిని మహిమ పరస్తూ ఉండేవాడు. అబ్రహాము విషయాలను నేను చిత్రీకరించగలను. ఈ విషయమును నేను మీకు అవగాహన ఇవ్వాలని కోరుచున్నాను. అనగా మనలాంటి ప్రజలు ఉన్నారనే విషయం మీకు అర్ధమౌతుంది. నీవలె మరియు నావలె అబ్రహాము కూడా ఒక సాధారణ మనిషి, ఇచ్చట ఉన్న సహోదరీల వలె, శారా కూడా ఒక సాధారణ సహోదరి. ఆమె కూడా సమస్యను కలిగి ఉన్నదని మీకు తెలుసా. ఆమె గుడారము వెనుక నుండి అవిశ్వాసముతో నవ్వియున్నది మరియు అబద్ధమాడి యున్నది. ఆమె కూడా అట్టి చిన్న సమస్యను కలిగి ఉన్నది.

ఏ విధమైన తలనొప్పి లేకున్నా అబ్రహాము గారు 100 సంవత్సరములు జీవించారని మీరు అనుకొనుచున్నారా? మీరు మీ యొక్క పరిశుద్ధ గ్రంథమును ఉన్నది ఉన్నట్లుగా చదవండి. అతడు జ్వరముతో తన మంచం మీద పడియుండి మరియు ఏదో రకమైన అనారోగ్యముతో బాధపడలేదని మీరనుకొనుచున్నారా? అతడు నొప్పులను మరియు బాధలను కలిగి లేడని మీరు భావిస్తూ ఉన్నారా మరియు ఆ వయస్సులో అతడు కీళ్లవాతముతో బాధపడలేదని మీరనుకొనుచున్నారా? ఆ యొక్క వయస్సులో అతని యొక్క హృదయము 16 సంవత్సరముల అబ్బాయివలె ఆరోగ్యంగా, చురుకుగా ఉందని మీరు భావిస్తున్నారా? లేదండి! అతడు కూడా వ్యాధులను కలిగి ఉండేవాడు. అతడు సమస్యలను కలిగి ఉన్నాడు, అతడు తన భార్యయైన శారాని ఇంట్లో సరిచేస్తూ ఉండేవాడు, తన యొక్క గొర్రెల కాపరులకు మరియు లోతు యొక్క గొర్రెల కాపరులకు అతడు తగాదాను పరిష్కరించవలసియున్నాడు.

వారు కూడా సాధారణ ప్రజలే, అబ్రహాము మరియు ఆ కాలంలో జీవిస్తూ ఉన్న ఇతర మనుష్యులకు తేడా ఏమిటంటే అతడు ఏ విధమైన సందేహమూ లేకన్నా దేవుని వాగ్దానము కొరకు ఎదురు చూచాడు. వాగ్దానము రాబోవుచున్నదని అతనికి ఖచ్చితముగా తెలుసు; సరియైన సమయంలో దేవుడు వాగ్దానాన్ని పంపిస్తాడు; అప్పుడు అతడు సమస్త ప్రపంచానికి దీవెనకరముగా ఉంటాడు. కావున అతడు ఒక సాధారణమైన మనిషే శారా కూడా ఒక సాధారణమైన స్త్రీయే. దానికి ముందుగా వారు, సూర్యున్ని మరియు చంద్రున్ని ఆరాధించే ఆరాధికులు, అట్టివారే ప్రపంచములో ఉండే వారు, దేవుడు ఆయనను విగ్రహారాధన నుండి బయటకు పిలిచాడు; అన్యమతము నుండి అతనిని బయటికి పిలిచాడు.

ఇప్పుడే ప్రభువు మనలను అచ్చట నుండే వెదకి మరియు అచ్చట నుండే తెచ్చాడు. అటు పిమ్మట ఆ యొక్క వాగ్దానమును గూర్చి మనము వినేటట్లుగా ఆయన చేశాడు. ప్రియులారా, మనము ఆ వాగ్దానాన్ని నమ్ముచున్నాము, మరియు ఆ వాగ్దానము కొరకు వేచియున్నాము, మరియు ఆ వాగ్దాన విషయములోమనము బలహీన పడుటలేదు. ఎన్ని దశాబ్దాలు గడచినా మనకనవసరం ఎవరు చనిపోయారో మనకు అసవసరం, ఎవరు రోగముతో ఉన్నా పరవాలేదు, ఎవరు దీనిని సందేహపడినా మనకనవసరం, ఎవరు లోకములోనికి వెనుకకు జారిపోయినా మనకు అనవసరం, మనమైతే దేవుని యొక్క వాగ్దాన విషయములో సందేహ పడరాదు గాని నేడు విశ్వాసములో బలము పొందుకొని దేవునిని మహిమ పరుస్తూయున్నాము.

దేవుని యొక్క వాక్యములో చాలినంతగా మనము ఎదిగియున్నామని నేను నమ్ముచున్నాను : మనము దేవుని యొక్క కృపలో ఎదిగాము; మనము విశ్వాసములో ఎదిగాము, ఇది వరకెన్నడూ మనము అర్ధము చేసుకొనని విషయాలను నేడు మనము అర్ధము చేసుకొనియున్నాము. గతములో మనము కలిగి లేని ప్రత్యక్షతలను నేడు

మనము కలిగి యున్నాము. కావున మనము విశ్వాసములో బలంగా ఉన్నాము. దేవునిని మహిమ పరుస్తూ యున్నాము, ఎందుచేతననగా మనము అబ్రహాము సంతానమైతే అబ్రహామువలె మనము నడువ వలసియున్నాము. అబ్రహాము మరియు శారాలు ఆ వాగ్దానము కొరకు ఎదురు చూసిన సమయము కంటే ,ఎక్కువ సమయమే దాటి వచ్చాము. అయితే ఆ వాగ్దానము నెరవేర బోవుచున్నదని మేము నిశ్చయత కలిగియున్నాము.

కరేబియన్ దీవులలో గాని (బెతేలు సంఘము మరియు గయానా లోగాని) వారి యొక్క హృదయములో, "మంచిది, ఆ యొక్క వాగ్దానము వస్తుందని నేను నమ్ముటలేదు" అని మన మధ్య నేడు చెప్పువారెవరైనా ఉన్నారేమో నాకు తెలియదు. అట్టి వారు ఎవరూ నాకు తెలియదు. ప్రియులారా, ఆ వాగ్దానము ఇచ్చటనే యున్నది. అవును. ప్రజలు వారి యొక్క ఎగుడుదిగుడులు కలిగి యుండవచ్చు అయితే వాస్తవ విషయమేమనగా, ఆ యొక్క వాగ్దానము రాబోవుచున్నదని వారు నమ్ముచున్నారు. అది వ్యక్తిగతంగా కూడా సంబంధించినది. నీ జీవితములో ఏమి జరిగినా అనవసరం - - నీ యొక్క పల్లము ఏదైనా, నీ యొక్క ఎత్తు ఏదైనా, నీ యొక్క సమస్య ఏదైనా మరియు నిన్ను సులువుగా చిక్కులు పెట్టు పాపము ఏదైనా అనవసరం గాని ఆ యొక్క ధైర్యము నీ హృదయములో కలిగి ఉండిచూడు, నేను ఆ యొక్క వాగ్దానములను నమ్ముచున్నాను. అది ఇచ్చట ఉండబోవుచున్నదని నేను నమ్ముచున్నాను. అది జరుగబోవు చున్నదని నేను నమ్ముచున్నాను. ప్రభువు అట్టి రకమైన విశ్వాసం వైపుగా చూస్తున్నాడు.

అబ్రహాము గారు దేవుని యొక్క వాగ్దానములను సందేహపడలేదు. పరిశుద్ధ పౌలు గారు అబ్రహాము గూర్చి ఏ రీతిగా అభినందిస్తున్నారో చూడండి.

*"అవిశ్వాసము వలన దేవుని వాగ్దానమును గూర్చి అతడు సందేహపడలేదు గాని..."*

అయితే అబ్రహాము అతడు ఒకానొక సందర్భములో హాగరుని తీసుకొని, ఇష్మాయేలుని కనటము, తద్వారా దేవుని వాగ్దానమును అలా నెరవేర్చుటకు ప్రయత్నించుట నేను లేఖనములలో కనుగొన్నాను. అయితే అట్టి విషయములో కూడా అతడు తన విశ్వాసాన్ని ప్రయోగించాడు. అతడు ఇలా అనుకున్నాడు, "మంచిది, శారా ఈ యొక్క బిడ్డను కనలేకపోయినచో, హాగరు బహుశ అతనిని బయటకు తెస్తుందేమో" అతడు విశ్వాసమును సాధకం చేయుచున్నాడు. అతడు కొన్ని రకాలైన పనులు చేయుచున్నాడు. కానీ, తప్పుడు విధానములో వెళ్లాడు.

ఇప్పుడు నేను నమ్ముచున్నదేమనగా, మనలో ప్రతి ఒక్కరు మనయొక్క ఎత్తుపల్లాలను కలిగియున్నాము. అయితే మీరు మీ హృదయము లోనికి చూడండి, ధైర్యము తెచ్చుకొనండి, నేను నా హృదయములో ఆ వాగ్దానాన్ని నమ్ముచున్నాను .30 సంవత్సరముల క్రితం దీనిని నమ్మాము, ఇప్పటికీ నమ్ముచూనే ఉన్నాము. నేను 20 సంవత్సరముల క్రితం దీనిని నమ్మాను మరియు ఇప్పటికీ దీనిని నమ్ముచూనే ఉన్నాను. 10 సంవత్సరముల క్రితం నుండీ దీనిని నేను నమ్ముచూనే ఉన్నాను. నిన్న దీనిని నేను ఏ రీతిగా నమ్మియున్నానో, నేడును ఆ రీతిగానే నమ్ముచున్నాను. చూచుటకు నీకు అది చాలా ప్రాముఖ్యమైన విషయము, మిగతా విషయములను గూర్చి దేవుడే జాగ్రత్త వహించును. యుద్ధమును కొనసాగించు. జయించుటకు ప్రయత్నించు. ప్రభువుకు దగ్గరగా వెళ్లుటకు ప్రయత్నించు మిగతా విషయములను గూర్చి ప్రభువే జాగ్రత్త వహిస్తాడు. అది సత్యము!

## 1967 నుండి అబ్రహాము ఎదరు చూచిన వాగ్దానము కొరకు ఎదురుచూచుట

**<u>ప్రవక్త మాట</u>** : మీలో చాలా మంది 1967వ సంవత్సరం నుండి దేవుని యొక్క వాగ్దానం కొరకు ఎదురుచూస్తూ ఉన్నారు. సంవత్సరములకు ముందే మీ యొక్క పిల్లలు మరియు మనుమలు పుట్టియున్నారు. అవి 38 సంవత్సరముల కాలము. ప్రియమైన వారలారా, నేను చెప్పుచున్నదేమనగా అబ్రహాము తన యొక్క వాగ్దానము కొరకు 25 సంవత్సరములు ఎదురు చూచాడు, అయితే మన వాగ్దానం కొరకు మనము ఆ కాలాన్ని కూడా దాటిపోయాము. అవును, నేను నమ్ముచున్నదేమనగా, "ఇంత దూరముగా మనలను కృపయే నడిపించినది" ఆ యొక్క మారని అదే

కృప మనలను ఇంకా ముందుకు తీసుకుని వెళ్తుంది.

మీ సమస్యను గూర్చి చింతించవద్దు, మీ రోగాలను గూర్చి చింతిచవద్దు, మీ నిరాశలను గూర్చి చింతించవద్దు, మీ హింసలను గూర్చి చింతించవద్దు, ఆ యొక్క వాగ్దానము తప్పక వస్తుంది, అని నీవు నీ హృదయములో విశ్వసించి నంత కాలము అది నీ కొరకే. అది నా యొక్క భార్య కొరకు నా యొక్క పిల్లల కొరకు, నేను ఒక దయనీయమైన స్థితిలో ఉన్నాను, ఆ యొక్క వాగ్దానమును నీవు ఎలా ఇస్తావో నాకు తెలియదు గాని అది నా కొరకే అని నేను నమ్ముచున్నాను. ప్రభువా! అది వ్యక్తిగతముగా ప్రతి ఒక్కరి కొరకు కూడా.

నీవు ఎంత దిగజారిన స్థితిలోనికి వెళ్లినా మరియు నీ ముందు సమాధి ఉన్నప్పటికీ, "అవును, ప్రభువా, ఇది నా కొరకేనని నేను నమ్ముచున్నాను" అని చెప్పుము. కొన్ని సార్లు సాతానుడు ఒక గొయ్యి తవ్వి, నీ యొక్క తలను తీసివేసి అచ్చట ఉంచుతాడు. అతడు చెప్పాడు, "నిన్ను అచ్చట ఆరు అడుగుల క్రిందికి నెట్టేశాను" అయితే నీవు నమ్ముతూ ఉండు, ప్రభువు యందు నమ్మికయుంచు.

కావున నీవు చనిపోయినచో ఏమి జరుగును, నీవు చనిపోవలసి వస్తే చనిపో ! అబ్రహాం చనిపోయాడు గాని ఆ వాగ్దానం తన యొక్క కుమారునికి వెళ్లింది. ఆ తరువాత వ్యక్తి చనిపోయాడు అయితే ఆ వాగ్దానం తన తరువాత కుమారునికి వెళ్లింది. మరియు ఆ తరువాత వ్యక్తి కూడా అలాగే చనిపోయాడు. అయితే ఆ యొక్క వాగ్దానము తన తరువాత కుమారునికి వెళ్లెను. అబ్రహాము, ఇస్సాకు, యాకోబు -- వాగ్దానము వారితో చేయబడినది; అటు పిమ్మట ఆ వాగ్దానములను యెహోషువా నాయకత్వము క్రింద వారు ఆ యొక్క దేశములను స్వతంత్రించుకొనినప్పుడు నెరవేరినది.

మనము మన హృదయమంతటితో నమ్ముచున్నాము; మనము మన ప్రాణమంతటితో నమ్ముచున్నాము మనము ఈ దినము అబ్రహాము లాంటి వేరొక బ్రాన్హాం అనే వ్యక్తిని కలిగి యున్నాము. ఇప్పుడు మనము ఒక సజీవ ఉదాహరణను కలిగియున్నాము. ఆబ్రహాము గతించిన కాలములో ఎలా ప్రవర్తించాడో మరలా లేఖనములు వెనుకకు వెళ్లి చూడనవసరం లేదు. బ్రాన్హాం అనే మనిషిలో మనము ఒక గొప్ప మాదిరిని చూసియున్నాము.

## వాగ్దానము చేయబడిన కుమ్మరింపు విషయములో బ్రాన్హాం గారు సందేహించలేదు గానీ అతని అనుచరులు మాత్రమే సందేహించిరి.

<u>**ప్రవక్త మాట :**</u> నేను ఈ యొక్క గొప్ప మనిషి అయిన బ్రాన్హాం గూర్చి చెప్పగలను, ఇతడు అబ్రహాముకు ఒక మాదిరిగా ఉన్నాడు గనుక **"అవిశ్వాసము వలన దేవుని యొక్క వాగ్దాన విషయములో బ్రాన్హాం గారు కూడా సందేహపడలేదు"** నేడు అత్యంత దారుణమైన విషయమేమనగా సహో॥ బ్రాన్హాం గారు చనిపోయిన తరువాత ప్రపంచ వ్యాప్తముగా అతని యొక్క అనుచరులు అయిన చాలా మంది అవిశ్వాసము వలన దేవుని యొక్క ఆ వాగ్దాన విషయములో (అనగా రాబోవుచున్న పరిశుద్ధాత్మ కుమ్మరింపు లేక కడవరి వర్షములో) సందేహపడుచున్నారు.

ఆ యొక్క దూత భూమికి దిగి వచ్చినపుడు మరియు అతడు ఇలా చెప్పినపుడు "నీకు ఈ కాలమునకు కుమారుడు కలుగును" అని చెప్పినపుడు శారా సందేహపడినది. అబ్రహామైతే విశ్వసించాడు గాని తన భార్యయైన శారా మాత్రమే నవ్వి ఇలా చెప్పినది, "ఒక ముదుసలి స్త్రీ అయిన నాకు జరుగునా" ఆమె సందేహపడినది గాని అబ్రహాము విశ్వసించెను.

నేను నమ్ముచున్నదేమనగా సహో॥ బ్రాన్హాం గారి ద్వారా వర్తమానము మనకు వచ్చినప్పటి నుండి అటువంటిది ఏదో ఒకటి జరుగుచున్నది. అయితే బ్రాన్హాం గారు దేవుని యొక్క వాగ్దాన విషయములో సందేహపడలేదు. మరియు సహో॥ బ్రాన్హాం గారి వలె అదే వాగ్దానమునకు మనము ఎదురు చూస్తున్నాము.

ఇచ్చట కూర్చొనియున్న మీరు ఈ యొక్క మహా గొప్ప కుమ్మరింపును వినుచున్న మీరు మరియు రాబోవుచున్న ఉజ్జీవమును గురించి వినుచున్న మీరు, ఈ విషయము సహో॥ కెన్ని గారి యొక్క భావన అని లేక ఇచ్చట ఉన్న కొంత మంది సేవకుల యొక్క భావన అని ,కావున ఇది నిజమో కాదో పరిశీలించెదమని ఇది సహో॥ బ్రూస్ గారి యొక్క భావన అని, మీరెన్నడూ మీ మనసులో తలంచవద్దు. ఇది సహో॥ బ్రూస్ గారి యొక్క భావన మరియు దీనిని ఇతడు సహో॥ కెన్నిగారికి మరియు ఇతర సేవకులకు అంటించాడని తద్వారా ఈ సేవకులు సహో॥ బ్రూస్ గారు చెప్పినదే నిజముగా నమ్ముతారని మీరెన్నడూ మీ మనసులో అనుకోవద్దు. లేదు స్నేహితుడా, ఈ యొక్క భావన మనలను వెనుకకు నెట్టుచున్నది!

ఇచ్చట గల దేవుని సంఘములో గల సూత్రములు మరియు నియమాలు రాత్రికి రాత్రి సహో॥ కెన్నిగారు ద్వారానో మరియు సహో॥ బ్రూస్ గారి ద్వారానో ఉద్భవించినవి అనుకోవద్దు. లేదయ్యా ఈ విషయమునకు లేఖనములు ఆధారమైయున్నవి, కాల వర్తమానములో దీనికి పునాది ఉన్నది. నీవెన్నడైననూ అలా ఆలోచించినచో నీవు సందేహపడతావు, నీవు భయపడతావు అయితే దీని యొక్క నిజపునాది ఎచ్చట ఉన్నదో నీవు వెనుకకు వెళ్లినచో నీవు కొట్టబడతావని నేను అనుకొంటున్నాను.

## వాగ్దానము చేయబడిన కుమ్మరింపు వాక్య, వర్తమాన పునాదిని కలిగియున్నది

<u>**ప్రవక్త మాట:**</u> ఈ యొక్క వాగ్దానములకు మొట్ట మొదట పునాది పరిశుద్ధ గ్రంథమే, ఈ యొక్క వాగ్దానములు సంవత్సరముల తరబడి దానిలో ఉన్నవి. ఎత్తబాటు అనే వాగ్దానం 2000 సంవత్సరాలుగా అచ్చట ఉన్నది. వధువులోనికి క్రీస్తు వచ్చి ఆయన యొక్క పరిశుద్ధులలో మహిమ పరచబడుట అనే వాగ్దానము 2 వేల సంవత్సరములుగా అచ్చట ఉన్నది. ఈ యొక్క దేవుని యొక్క వాగ్దానమును మనం అబ్రహాము దగ్గర నుండి మనము చూడగలము. పిమ్మట పాత నిబంధన నుండి అటు పిమ్మట నేరుగా ఇచ్చట గల క్రొత్త నిబంధన వరకు.

ఈ యొక్క వాగ్దానమును స్వీకరించుటకు మనము దేవుని యొక్క కృపను పొందిన ప్రజలముగా నున్నాము. నేను నమ్ముచున్నదేమనగా, మన కివ్వబడిన భాగ్యమును మనకు మనముగా అభినందించుకొన వలసియున్నాము. నేను నమ్ముచున్నదేమనగా, దేవుడు మనకు అనుగ్రహించిన కృపను గూర్చి అభినందించ వలసియున్నాము. నేను నమ్ముచున్నదేమనగా యేసుక్రీస్తు కాలము నుండి పాత నిబంధన వరకు అనేక మంది దేవుని సేవకుల యొక్క కష్టాన్ని మనము అభినందించవలసి యున్నాము. మనము వారు కష్టపడిన కష్టము ద్వారా ప్రతిఫలాన్ని నేడు వారి మూలముగా అనుభవిస్తున్నాము.

***యోహాను 4:37 <విత్తువాడొకడు కోయువాడొకడను మాట యీ విషయములో సత్యమే >.***

## దేవుని యొక్క వాగ్దానము త్వరలో సంభవింపబోవుచున్నది.

<u>**ప్రవక్త మాట :**</u> మనము మన యొక్క వాగ్దానమును చూచుటకు మరియు మనము దేనిలోనికి ప్రవేశిస్తున్నామో దాని కొరకు ప్రభువుకు ఎంతగానో కృతజ్ఞులమై యుండవలసి యున్నది. మీ యొక్క ఆత్మను ఎన్నడూ ఆరిపోనివ్వ వద్దు, సుదూరమైన కాలము వలన మీ యొక్క ఆత్మ సందేహ పడవద్దు. మీరు చిన్నప్పటి నుండి పరిశుద్ధాత్మ కుమ్మరింపు రాబోవుచున్నదని, గురుతు రాబోవుచున్నదని వింటూనే ఉన్నారు కదా, మరియు దీనిని వింటూ వింటూ మీరు అలవాటు పడిపోయారు.

నీవు ఇలా ఆలోచించవద్దు, " ఓ, ఈ విషయమును నేను నా చిన్నప్పటి నుండీ వినుచున్నానే" అయితే ఇది రాబోవుచున్నది! ఇది ఇచ్చట సంభవింపబోవుచున్నది. మీరు చూడండి, ఈ వాగ్దానమును చేసినది నేను కాదు లేక సహో॥ కెన్నీ ఈ వాగ్దానమును చేయలేదు లేదా ఇంకా ఏ వ్యక్తి కూడా ఈ వాగ్దానమును చేయలేదు. ఈ వాగ్దానమును

చేసినవాడు దేవుడే. “దేవుడు దేనినైతే చేసియున్నాడో దానిని చేయుటకు అతడు సమర్థుడు మరియు శక్తిగలవాడు” అని బైబిలు చెప్పుచున్నది (రోమా 4:21) దేవుడు చేసిన ఈ యొక్క వాగ్దానము యొక్క నెరవేర్పు జరగబోవుచున్నది. అవునండి! నా హృదయమంతటితో దీనిని నేను నమ్ముచున్నాను. ఎలీషబెతు ప్రవచించి ఇలా చెప్పినది...

***లూకా 1:45 < ప్రభువు ఆమెకు తెలియజేసిన మాటలు సిద్ధించును గనుక నమ్మిన ఆమె ధన్యురాలనెను>.***

చూడండి మెస్సియా జన్మించునని దేవుడు చేసిన వాగ్దానపు నెరవేర్పునకు ఎంత కాలము పట్టినదో చూడండి; ఒక కన్యక గర్భవతియై కుమారుని కనును (యెషయా 7:14) స్నేహితుడా, యేసు పుట్టుకకు 800 సంవత్సరముల క్రితము ఆ ప్రవచనము చెప్పబడినది! యెషయా ప్రవక్తని ఈ ప్రవచన విషయములో ఎంత మంది అతడు అబద్ధికుడని పిలిచియున్నారో మీకు తెలుసా? ఎంత మంది ఆ ప్రవచనాన్ని నమ్మియుంటారు? అయితే దేవుని యొక్క పిల్లలు మాత్రము అది సిద్ధించే వరకు నమ్ముతారు. “ ఈ విషయములు సిద్ధించును”.

అన్నా అను ఒక అంధురాలైన స్త్రీని చూడండి, ఆమె యవ్వనస్తురాలుగా ఉన్నప్పుడు ఆమె తన యొక్క భర్తను కోల్పోయినది, ఆమె 80 సంవత్సరము గల వయస్సులో దేవాలయములో ఉండినది. మరియు ఆమె మరణమునకు ముందు మెస్సియాను చూచెనని ఆమెకు ప్రత్యక్ష పరచబడినది, సుమెయోను వలె (లూకా 2:25-38) మరియు మెస్సియా ఆ దేవాలయము లోనికి వచ్చుట వారు చూచిరి, ఎన్ని సంవత్సరములుగా నీవు వేచియున్నావు? స్నేహితులారా నేను సమయాన్ని పరిశీలించలేను. మనము కూర్చొని అలా కాలాన్ని ఎందుకు పరిశీలించవలెను? మేము క్రింద కూర్చొని కాలాన్ని పరిశీలిద్దాము; గాని మేము దేవుని యొక్క వాగ్దానము వైపే చూస్తాము! అయితే వాస్తవము ఏమనగా, ఆయన ఆ యొక్క వాగ్దానాన్ని సరియైన కాలములో తెస్తాడు. అవును, ఈ విషయములు సిద్ధించు కాలము ఒకటియున్నది.

ఈ విషయము లాంబర్ట్ అను పిలువబడు మనుష్యుడు ద్వారా ఏదో పొదగబడిన విషయము కాదు. లేదండీ, ఇది దానికి అతీతముగా వెళ్లుచున్నది. ఈ యొక్క వాగ్దాన దర్శనమును మీరు వినుచున్న ఈ యొక్క దేవుని వాగ్దానము మరియు దేవుని యొక్క ఇతర వాగ్దానములు అనేవి పరిశుద్ధ గ్రంథములో లంగరు వేయబడినవి మరియు విలియం బ్రాన్హాం గారి వర్తమానములో లంగరు వేయబడినవి ఇది జరగబోవుచున్నది.

## <u>వర్తమానము అనగా ఏమిటి- వాగ్దాన దేశము మరియు కుమ్మరింపు.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** ఇప్పుడు సహో॥ బ్రాన్హాం గారి యొక్క వర్తమానము యొక్క సంపూర్ణ సారమనేది మోషే యొక్క వర్తమానము వలెయున్నది. దేవుని యొక్క ప్రజలను వాగ్దాన దేశమనేది మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపుకు మాదిరిగానే యున్నది. సహో॥ బ్రాన్హాం గారి యొక్క వర్తమానములో దేవుని వాగ్దానమున్నది అయితే ప్రజలు దానిని గ్రహించలేక పోవుచున్నారు.

ప్రజలు చెప్పుకొనుచున్నదేమనగా వారు వర్తమానమును వెంబడించుచున్నారని. వర్తమానమనగా ఏమిటి, అని మీరు వారిని అడగండి? మంచిది వర్తమానమనగా వారు అనుకొనుచున్నది ఏమనగా, సరియైన నీటి బాప్తిస్మము మరియు స్త్రీలు ప్రసంగించరాదు, మొదలగు ప్రాధమిక విషయాలు వారు చెప్తారు. లేదండీ, **సహో॥ బ్రాన్హాం గారి యొక్క వర్తమానములో అత్యంత ప్రాముఖ్యమైన విషయమేమిటంటే, “మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు”** మీరెన్నడూ దాని నుండి తొలగిపోవద్దు, స్నేహితులారా, సహో॥ బ్రాన్హాం గారి యొక్క వర్తమానములో దాగియున్న ఆ యొక్క వాగ్దానమేమనగా, “మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు రాబోవుచున్నదని”.

అచ్చుటే సమస్త విషయము లంగరు వేయబడియున్నది. ఆ యొక్క విషయమును మనము అనేకమైన ప్రవక్త గారి కొటేషన్ల ద్వారా నిరూపించ గలము, మరియు లేఖనములు నుండి కూడా అనేక చోట్ల నిరూపించగలము (మేము దానిని ఇది వరకే మా యొక్క E.O.D.H -19 పుస్తకాలలో నిరూపించి సర్వ ప్రపంచానికి పంపించాము).

ప్రజలు దీనిని ఇది వరకే పట్టుకొని యున్నారు. వారు దానిని నమ్ముచున్నారు. ఆ యొక్క దేవుని వాగ్దానమును బాగా నిరూపిస్తున్న మా పుస్తకాలలో అతి గొప్ప పుస్తకము E.O.D.H పుస్తకము సంఖ్య 7. మీకు దీనిని సంగ్రహించటానికి చెప్పుచున్నదేమనగా సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క పరిచర్య అంతటిలో అత్యంత గొప్పదైన వర్తమానమే "గురుతు" (అనగా పరిశుద్ధాత్మ కుమ్మరింపు).

## <u>నా యొక్క పరిచర్య అంతటిలో అత్యంత గొప్పదైన వర్తమానము.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** ఈ ఉదయకాల వేళలో, ఈ ఉదయకాలమున నాకు ఈ యొక్క వర్తమానమును నా యొక్క సేవ అంతటిలో అత్యంత ప్రాముఖ్యమైన వర్తమానము; ఈ ఉదయమున, చాచారా, నా యొక్క పరిచర్య అంతటిలో అత్యంత గొప్పదైన వర్తమానము. (నిరాశ 63-0901 సా॥) (గురుతు అను ఈ వర్తమానమును, నిరాశ అను వర్తమానము ప్రసంగించే రోజున ఉదయకాలమున ప్రసంగించబడినది).

## <u>అతీతమైన సంఘము కొరకు తలరాయి.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** 119-4 అది సరియే, ఇప్పుడు ఇచ్చట నేను మీకు ఏమి చెప్పుటకు ప్రయత్నిస్తున్నాననగా: పునరుత్పత్తి నియమము దాని యొక్క జాతిని మరలా తెచ్చును. (ఆది 1:11) చివరి దినములలో, నిజ వధువు సంఘము తలరాయికి వచ్చును, ఒక అతీతమైన సంఘముగా ఉండును, ఒక అతీతమైన జనాంగముగా ఉండును. వారు గొప్ప తలరాయికి సమీపించుచుండగా, వారు ఆయనవలె ఉందురు, ఆయనతో ఏకమయ్యే క్రమములో ఆయన యొక్క స్వంత రూపములో ఉందురు. వారు ఒకటిగా ఉందురు. వారు జీవము గల దేవుని వాక్యము యొక్క ఖచ్చితమైన ప్రదర్శనగా ఉందురు. (పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318) (సంఘకాలము గ్రంథము పేజీలు 171-176 కూడా చూడండి).

<u>ఉరుములు ఆ తలరాయిని మరలా తెచ్చును.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** 48-5 ఇది జరుగగలదా? ఆ యొక్క తలరాయిని మరలా వెనుకకు తెచ్చేది ఈ యొక్క ఉరుములు యొక్క మర్మమేనా? (అయ్యా అంతమునకు సూచన ఇదేనా 62-1230 సా॥).

<u>పెంతుకోస్తుకు ఒక మిలియన్ మైళ్ల దూరములో ఉన్నాము.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** ఓ, ప్రతి పెద్ద విషయమును గూర్చి మరియు ప్రతీ ప్రాముఖ్యమైన విషయమును గూర్చి మరియు ప్రతీ దానిని గూర్చి మీరు ఆలోచిస్తున్నారా... దాని కొరకు చూడవద్దు. ఎందుకనగా, <u>పెంతుకోస్తు నుండి మీరు ఒక మిలియన్ మైళ్ల దూరముగా ఉన్నారు.</u> పెంతుకోస్తు ప్రజలు సామాన్య విషయముల కోసం చూడలేదు (పక్షిరాజు గూడు రేపునట్లు 60-0403).

***మత్తయి 24:14 < మరియు ఈ రాజ్య సువార్త సకల జనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును; అటు తరువాత అంతము వచ్చును >***

***1 థెస్స 1:4-5 < ఏలయనగా దేవుని వలన ప్రేమింపబడిన సహోదరులారా, మీరు ఏర్పరచబడిన సంగతి, అనగా మా సువార్త, మాటతో మాత్రము గాక, శక్తితోను, పరిశుద్ధాత్మతోను సంపూర్ణ నిశ్చయతతోను మీ యొద్దకు వచ్చియున్న సంగతి మాకు తెలియును. మీ నిమిత్తము మేము మీ యెడల ఎట్టి వారమైయుంటిమో మీరెరుగుదురు>.***

దేవుని యొక్క ప్రవక్త సంఘము కొరకు పోరాడినది ఏమనగా, సంఘము నిస్సందేహముగా పెంతుకోస్తు వద్దకు తిరిగివెళ్తుంది అని. అతడు పలుకబడిన మాట యొక్క పరిచర్యను గొప్ప చేశాడు ఆ పరిచర్యలో కోల్పోయిన అవయవ భాగాలు మరియు కాళ్లు చేతులు తిరిగి సృష్టించబడును.

<u>సంఘమునకు సృష్టించే శక్తి రాబోవుచున్నది.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** E- 38 మీరు ఈ రాత్రి నుండి నన్ను ఒక మూఢభక్తి పరుడనని లెక్కించినా సరే ఈ విషయము నన్ను చెప్పనివ్వండి. నేను మాట్లాడుచున్న ఆ యొక్క విషయము జరుగబోవుచున్నది. సంఘములోనికి ఒక శక్తి రాబోవుచున్నది. మరియు ఇప్పుడు వచ్చుచున్నది. అనగా పరిశుద్ధాత్మ ప్రజలను అభిషేకించబోతూ ఉన్నది. అలా ఎంత వరకు అంటే వారు ఒక మాట పలుకగా పిమ్మట దానికదే ఒకటి సృష్టించబోవుచున్నది (ఆయనను వినండి 60-0313).

<u>కోల్పోయిన కాళ్లు చేతులు మరియు అవయవాలు పునరుద్ధరింపబడును.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** 336-3(24) నేను నమ్ముచున్నదేమనగా, కోల్పోయిన అవయవ భాగాలు మరలా పునరుద్ధరించబడునని... నేను నమ్ముచున్నదేమనగా ఉనికిలో లేని ఒక ఉడుతను ఆయన సృష్టించగలిగినప్పుడు... ఇచ్చట ఒక పురుషునికి లేక స్త్రీకి ఏదో ఒక అవయవ భాగము లేనిచో మరియు దానికదే సంపూర్ణముగా చేయబడును. ఓ, ఆయన దేవుడు (ఐదవ ముద్ర 63-0322).

అవును, నేను దానిని నమ్ముచున్నాను. దేవుని ప్రవక్త అతడు మహిమలోనికి వెళ్లేంత వరకు ఆ యొక్క దేవుని వాగ్దానములు కొరకు ఎదురు చూచాడు. సహో॥ బ్రాన్‌హాం గారు మహిమలోనికి వెళ్లిపోయిన తరువాత కూడా ఆ యొక్క దేవుని వాగ్దానము మార్పు చెందలేదు. ఎందుచేతననగా ఆ యొక్క వాగ్దానమును సహో॥ బ్రాన్‌హాం గారు చేయలేదు. లేదండి. బ్రాన్‌హాం గారి యొక్క పరిచర్య అంతటిలో గమనించండి, దేవుని వాగ్దాన విషయములో అతనెన్నడూ సందేహపడలేదు. అతడు మొదటి లాగుడు విషయంలో సందేహపడలేదు. రెండవ లాగుడు విషయంలో కూడా సందేహపడలేదు మరియు మూడవ లాగుడు విషయంలో కూడా సందేహపడలేదు. అదియే పలుకబడిన మాట యొక్క పరిచర్య. ప్రభువు అతనికి ఏమి చెప్పాడో ఆ విషయమును విశ్వాసము ద్వారా ఒప్పుకొనుచూ ఆయన కొనసాగాడు. సహో॥ బ్రాన్‌హాం గారు తానేదైతే బోధించాడో బోధించిన ప్రతీ దానిని నమ్ముకుంటూ కొనసాగాడు.

<u>మాట మాత్రము పలికినచో రోగులు బాగుపడుదురు.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** E- 62 నేను నమ్ముచున్నదేమనగా, జీవము గల దేవునిసంఘము సర్వ ప్రపంచమును కదిలించి వేయుటకు భూగోళము లోనికి కదులుచున్నది... " మీరు దేనినైనా అడగండి దానిని పొందుకొనెదరు మరియు అది మీకు అనుగ్రహించబడును. మీరేది కోరుకొనినను..." ఓ, అది చాలా త్వరలో సంభవింపబోవుచున్నది, ఈ ఉదయకాల సమయములో ఈ సభలో అది జరుగుటకు నేను ఎదురుచూస్తూ ఉన్నాను. ఇది ఇప్పుడే జరుగుటకు నేను వేచి ఉంటున్నాను. ఆ యొక్క అభిషేకము సమస్త జీవము గల దేవుని సంఘమును కొట్టును. మరియు ఆమె ఒక బలమైన సైన్యము వలె తన సైన్యము వలె తన పాదముల మీద లేచి నిలబడును. రోగులు మాట మాత్రము చేత బాగుపడుదురు; గ్రుడ్డివారు చూచెదరు; చెవిటివారు వినెదరు; మృతులు లేపబడుదురు; మరియు దేవుని శక్తి జీవముగల దేవుని సంఘము ద్వారా ప్రపంచాన్ని కదిలించి వేయును. మనము ఇప్పుడు ఆ విధానములోనికి వెళుచున్నాము. నేను నమ్ముచున్నది ఏమనగా ఇది త్వరలో జరుగబోవుచున్నది. అది దాని యొక్క సరియైన మార్గములోనే ఉంటుందని నేను నమ్ముచున్నాను. ఇది దేవుని సంఘమును అతి త్వరలో తాకబోవుచున్నదని నేను నమ్ముచున్నాను. మరియు సర్వ ప్రపంచమును కదిలించి వేయు ఉజ్జీవము రాబోవుచున్నదని, దీనిని నేను నమ్ముచున్నాము. (ఈ పర్వతముతో మాట్లాడుము 59-1123).

<u>ఈ పర్వతముతో చెప్పుము - సంఘములో పరిశుద్ధాత్మ యొక్క సంపూర్ణ శక్తి.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** E-38 ఇప్పుడు సంఘములో జరుగుచున్నటువంటి శక్తి మనము ఇది వరకెన్నడూ

చూడలేదు. నేను దీనిని వాస్తవము కొరకు చెప్పుచున్నాము. " ఈ పర్వతము కదిలిపోవునని మీరు చెప్పండి, మీ హృదయములో సందేహపడని యెడల, అయితే మీరేమి చెప్పారో దానిని విశ్వసించిన యెడల అది జరుగును, నీవు దేనినైతే చెప్పియున్నావో అది పొందుకొనగలవు" సంఘమును స్థానములో పెట్టుట అనగా సంఘములోనికి పరిశుద్ధాత్మ యొక్క సంపూర్ణ శక్తి రావటం. అప్పుడు విమర్శకుల నోళ్ళు మూయబడును. అది తక్కువ కాలముగా ఉండును... ఇది ఎక్కువ కాలము ఉండబోదు గాని, ఇది ఇచ్చట ఉండును. (ఆయనను వినండి 60-0313).

ఇప్పుడు మీరు అర్థము చేసుకొనండి, దక్షిణము నుండి ప్రయాణము చేసికొని తూర్పు నుండి ఇచ్చటకు సహో॥ లాంబర్ట్ గారు వచ్చి మీకు దేవుని యొక్క వాగ్దానమును స్థాపించారు. అయితే ఇది అతని యొక్క ఆలోచన కాదు; ఇది అతని యొక్క భావన కాదు; ఇది అతడు ఎచ్చటో ఒక చోట కల్పించిన విషయము కాదు, ఈ మనిషి ఈ యొక్క దేవుని వాగ్దానాన్ని విలియం బ్రాన్‌హాం గారి వర్తమానములో కనుగొన్నాడు. కావున ఇతని యొక్క మరణము గాని ఎడబాటు గాని దేవుని యొక్క వాగ్దానమును మార్పు చేయలేదు. ఇది ఎలా ఉన్నదంటే, **సహో॥ బ్రాన్‌హాం గారు వెళ్ళిపోయిరి అయితే దేవుని యొక్క వాగ్దానము ఇంకనూ రాబోవుచున్నది.** దైవజనుని యొక్క మరణము గాని లేక సహో॥ లాంబర్ట్ గారి యొక్క మరణము గాని దేవుని యొక్క వాగ్దానమును మార్చలేదు. ఇది జరగబోవుచున్నది.

ఇప్పుడు ఈ దినము మన యొక్క ఏసేవకుల యొక్క మరణము గాని అనగా వారు దేవుని యొక్క వాక్యాన్ని బోధించి చనిపోయినా గాని దీనితో సంబంధము లేదు. దేవుని యొక్క వాగ్దానము ఖచ్చితంగా రాబోవుచున్నది. మరియు మీరు దానిని ఆ రీతిగా నమ్మవలెను. ఎలా? ఎప్పుడు వస్తుంది? ఏమో మాకు తెలియదు, గాని అది ఖచ్చితముగా వస్తుంది.

దేవుని యొక్క వాగ్దాన విషయములో మనము సందేహపడరాదు. ఈ యొక్క దేవుని వాగ్దానమును ఆపు చేయుటకు ఏ విధానములోనైనా మన యొక్క బలహీనత గాని, మన యొక్క పాపము గాని ఇతరులు లోకములోనికి పడిపోవటం గాని ఈ ప్రపంచములో నున్న అనేక యుద్ధాలు గాని కారణము కారాదు. మనము యుద్ధాన్ని కొనసాగిస్తున్నాము, మనము విశ్వాసముతో నమ్మకముంచుచూ ముందుకే వెళ్ళుచున్నాము.

మనము బైబిలు దినాలలో జీవించినచో, మనము సహో॥ పౌలు గారి వలె వ్రాస్తాము, పిమ్మట నేను ఈ లేఖనమును ఇచ్చట మరలా ఉంచుతున్నాను.

***"అవిశ్వాసము వలన బ్రాన్‌హాం దేవుని యొక్క వాగ్దానమును సందేహపడలేదు గాని..."***

నేను మీకు చెప్పుచున్నదేమనగా, ఇది బైబిలు వ్రాయబడే దినములైనచో ఈ వాక్యము కూడా అచ్చట వ్రాయబడియుండును. ఎందుకనగా సహో॥ బ్రాన్‌హాం గారు కూడా అబ్రహాము వలె ఉన్నాడు, "అయితే అతడు విశ్వాసములో బలము పొందుకొనుచూ, దేవునిని మహిమ పరచుచూ, దేవుడు ఆయనకిచ్చిన అన్ని వాగ్దానములను నమ్ముచుండేవాడు."

## "కుమ్మరింపు ఉండకపోవచ్చేమో"- అని ఎక్కడా ప్రవక్త చెప్పలేదు.

మీరు సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క వర్తమానములు చదివినచో, అతడు ఎచ్చటా, ఎన్నడూ కూడా, "మంచిది, దీనిని గూర్చి నేను నిశ్చయత కలిగిలేను మరియు ఇది జరగబోవుచున్నదని నేను అనుకోవడం లేదు" అని అతడెన్నడూ చెప్పలేదు. లేదు స్నేహితుడా! సహో॥ బ్రాన్‌హాం గారు అనుకూలంగానే మాట్లాడారు, దేవుని యొక్క వాగ్దాన విషయములో నిశ్చయ పదాన్నే ఉపయోగించారు మరియు పలుకబడిన మాట శక్తి, పంట కోత, మిగతా దేవుని యొక్క వాగ్దానమును గూర్చి మరియు తన యొక్క శరీర స్వస్థత కొరకు కూడా అతను అనుకూలంగానే మాట్లాడారు.

ఇప్పుడు దేవుని ప్రవక్త కలిగియున్న ఈ విశ్వాస మంతటిలో కూడా అతడు కూడా ఒక మానవ మాత్రుడే. అతనికి తన యొక్క చిన్న చిన్న సమస్యలున్నవి; అతనికి తన యొక్క చిన్న చిన్న బుగ్మతలున్నవి. మీకు తెలుసా,

సహో॥ బ్రాన్‌హాం గారు కొన్ని సంవత్సరాలుగా కడుపు నొప్పి అనే బాధతో బాధపడి ఉన్నారు. మరియు దానిని ఆయన యొక్క మరణమునకు ఒక్క నెల ముందుగా మాత్రమే దేవుడు అతనిని స్వస్థపరచినట్లుగా ప్రకటించాడు. అయితే అది సహో॥ బ్రాన్‌హాం గారి విశ్వాసమును కలవరపరచలేదు; ఆ వ్యాధి సహో॥ బ్రాన్‌హాం గారిని దేవుని యొక్క వాగ్దాన విషయములో సందేహపడేటట్లుగా చేయలేదు.

సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క ప్రసంగాలన్నింటిలో కూడా ఎక్కడైనను, "పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు ఉండదేమో"లేక "మరియొక ఉజ్జీవము ఉండదేమో" (లేదు, అతడు అలాంటి ఉహాగానాలు వేయలేదు" లేక "బహుశ ప్రభువు నన్ను స్వస్థరచడేమో" అని చెప్పాడా. అతడు దేవుని యొక్క వాగ్దాన విషయములో సందేహించలేదు.) "ఈనాడు ప్రపంచములో ఉన్న అనేక పాపముల మూలముగా ఒక వధువు అనేది ఉండదు మరియు ప్రజల యొక్క అవిశ్వాసము వలన వధువు ఉండదు అని ప్రవక్త ఎన్నడైనను చెప్పెనా? వధువు అనేది ఉంటుందని నేను అనుకొనుట లేదు, ఎత్తబాటు అనేది ఉంటుందని నేను అనుకొనుట లేదు" అని చెప్పెనా? లేదండి! అతడు విశ్వాసములో బలము పొందుకొనెను! "ఒక అతీతమైన సంఘము ఉండబోదు లేక తలరాయి రాదేమో అని సహో॥ బ్రాన్‌హాం గారు ఒక్క స్థలములోనైనా చెప్పియున్నారేమో నాకు చూపించండి.

ప్రియులారా, ఆ యొక్క వాగ్దానమును శారా ఎంత వరకు అవిశ్వాస పడినదో మనకు అనవసరం అయితే "అబ్రహాము" మాత్రము నేడు విశ్వాసముంచుచున్నాడు. అతడు దేవునికి మహిమను చెల్లించుచున్నాడు. దేవుని యొక్క ప్రవక్త చాలా ఆనందంగా ఉండే మనిషి, దేవుని ప్రవక్త ఒక విశ్వాస వీరుడు. దేవుని ప్రవక్త త్యాగ మనిషి, ఒక గుహలోనికి వెళ్లి 3 రోజులు ఉపవాసముండి మరియు ప్రార్థన చేసి తన కుంటుంబాన్ని గూర్చి జ్ఞాపకము చేసుకొన్నాడు. సమస్త ప్రపంచానికి వ్యతిరేఖముగా ఎలా నిలబడవలెనో మరియు సంస్థ హింసలకు వ్యతిరేఖముగా ఎలా నిలవబడవలెనో ఆయనకు బాగా తెలుసు.

నేను నమ్ముచున్నదేమనగా, సహో॥ బ్రాన్‌హాం గారు అబ్రహాము కన్నా గొప్పవారు. ఇలా నేను చెప్పటం బాధ్యతా రాహిత్యమైనది అనుకోవద్దు బాప్తిసమ్మమిచ్చు యోహాను ప్రవక్తలందరి కన్నా గొప్పవాడని బైబిలు చెప్పుచూ ఉన్నది, ఎందుకనగా అతడు దేవుని రాజ్యమును గూర్చి బోధించాడు. మరి అటువంటప్పుడు సహో॥ బ్రాన్‌హాం గారి గూర్చి ఏమిటి?

## వాగ్దానము చేయబడిన కుమ్మరింపును ప్రవక్త ప్రకటించాడు.

సహో॥ బ్రాన్‌హాం గారు ఆ యొక్క దేవుని వాగ్దానాన్ని గూర్చి ఎన్నడూ తృణీకరించలేదు. అది ఏదైనప్పటికి దేవుని యొక్క వాగ్దానాన్ని నమ్ముటకు అతడు మోషే లాంటివాడు. పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును గూర్చి ప్రకటించిన వ్యక్తి ఇతడే. ఒక అతీతమైన సంఘము రాబోవుచున్నదని ప్రకటించిన మొట్ట మొదట వ్యక్తి ఇతడే. తలరాయి రాబోవుచున్నదని మాట్లాడిన వ్యక్తి ఇతడే, ఉజ్జీవము ప్రకటించినది ఈయన మాత్రమే. అతడెన్నడూ దానిని చూడలేదు గాని ఇది ఇచ్చట ఉండబోవుచున్నది.

ఇది ఈ యొక్క కనెక్టికట్‌లో, తూర్పున, లాంబర్ట్ అనే మనిషి ద్వారా కల్పించబడినదేదీ, కాదు. కొంత కాలం తరువాత వారు లాంబర్ట్ గారిని చంపివేసిరి. అటు పిమ్మట కొంత మంది ప్రజలు ఇచ్చట తూర్పులో మోసగించబడ్డారు. అయితే స్నేహితులారా మనము మోసగించబడినచో సహో॥ బ్రాన్‌హాం గారు కూడా మోసగించబడియున్నారు. మరియు సహో॥ బ్రాన్‌హాం గారు మోసగించబడలేదు! ఇతడు అబ్రహాము వలే దేవుని వాగ్దాన విషయములో సందేహపడలేదు. అయితే సహో॥ లాంబర్ట్ గారు చేసినదంత ఏమిటంటే ఆ యొక్క వర్తమానము లోనికి ప్రవేశించటమే. ఇతడు ఆ యొక్క ఆత్మావేశమును పట్టుకొనియున్నాడు, సహో॥ బ్రాన్‌హాం గారు దేనినైతే ఉత్పత్తి చేయుటకు ప్రయత్నించాడో, దేనినైతే ప్రకటించాడో ఆ యొక్క దర్శనాన్ని ఇతడు పట్టుకొనియున్నాడు.

<u>ప్రవక్త యొక్క ఉద్దేశము: దేవుని కొరకు శక్తి కలిగిన గృహాలను కట్టడం.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** 27-5 మనము ఏ సంఘశాఖను నిర్మించుట లేదు నేను ఈ ఉదయకాల సమయములో ఒక సంస్థను నిర్మించటానికి లేను. ఒక శాఖను నిర్మించుటకు క్రీస్తు నన్నెన్నడూ పంపలేదు. యేసు క్రీస్తు యొక్క స్వరూపానికి ప్రతీ వ్యక్తీ నిర్మించబడవలెనని క్రీస్తు నన్ను పంపియున్నాడు. అప్పుడు వారు శక్తి గలిగిన గృహములుగా ఉండెదరు...? ఆయన యొక్క వాక్యము ద్వారా ఆయన యొక్క ఆత్మ యొక్క నివాస స్థలముగా ఉండుటకు (హు-హు)-- ఆయన వాక్యము ద్వారా. చూచారా? ప్రతీ వ్యక్తిని ఆ యొక్క స్థానమునకు నిర్మించుటకు, అంతే గాని ఒక గొప్ప సంస్థను, శాఖను నిర్మించుటకు కాదు, అయితే దేవుని యొక్క కుమారులుగాను మరియు కుమార్తెలు గాను వ్యక్తిగతముగా వారిని నిర్మించుటకు. అదియే ఆలోచన (ఒక పరిపూర్ణ మానవుని స్వరూపము 62-1014 ఉ॥).

అదియే నేడు మన యొక్క ప్రత్యేకమైన విధి, నేను ఎందుకు ఇచ్చట ఉన్నాను? దేవుని కొరకు శక్తి కలిగిన గృహాలను నిర్మించుటకు నేను ప్రయత్నిస్తున్నాను. 1979 నుండి, ట్రినిడాడ్ నుండి మరలా మరలా అమెరికాలో గల మీ వద్దకు 25 సార్లు ఇప్పటికి వచ్చియున్నాను? పురుషులు మరియు స్త్రీలును ఎచ్చటైతే వారు దేవుని కొరకు శక్తి కలిగిన గృహాలుగా మారుతారో ఆ యొక్క యేసుక్రీస్తు యొక్క **పరిపూర్ణ మానవుని స్వరూపానికి మిమ్ములను నిర్మించుటలో నేను శ్రద్ధ కలిగియున్నాను.** మీలో ప్రతీ ఒక్కరిని, ప్రతీ యవ్వనస్తుని, ప్రతీ యవ్వన స్త్రీని, చూడవలెనని నేను శ్రద్ధ కలిగియున్నాను. అనగా మహా గొప్ప పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు మరియు దేవుని యొక్క సంపూర్ణతను వారు పొందుకొనునట్లుగా మీరును పొందుకొనవలెనని, దానిని చూడవలెనని నేను శ్రద్ధ కలిగియున్నాను. 9 వరాలు కార్యరూపములోనికి రావలెనని చూచుటకు నేను ఆశిస్తున్నాను! అయిదు విధములైన పరిచర్య క్రమములో పెట్టబడవలెనని చూచుటకు నేను ఆశిస్తున్నాను! అవును, కుంటికాళ్లు బాగుపడవలెనని నేను ఎదురుచూస్తున్నాను! మహా బలమైన సూచనలు మరియు అద్భుతములు జరుగవలెనని నేను ఎదురుచూస్తున్నాను!

నేను ఆయొక్క గదిలో యేసు నీటి మీద నడుస్తుంటే చిత్రాన్ని చూచాను, ఓ, మై, నేను చెప్పాను, ''ప్రభువా, నేను కూడా దానినే కోరుకొనుచున్నాను''. అడగటానికి అది గొప్ప విషయమేమీ కాదు ఎవరో ఒకరు నీటిమీద నడిచెదరు! నేను నమ్ముచున్నది ఏమనగా, నేను నీటి మీద నడిచెదనని. అవునండి! అది మూఢ విశ్వాసమేమీ కాదు.

***యోహాను 14:12 < నేను తండ్రి యొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును, వాటి కంటే మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను>.***

మేము దేవుని వాగ్దాన విషయములో అవిశ్వాస పడుట లేదు. అతడు ఎంత సౌకర్య వంతముగా నడుచుచున్నాడో ఆ యొక్క చిత్రము నిరూపించుచున్నది , ఆ యొక్క చిత్రకారుడు మంచి భావన కలిగియున్నాడని నేను నమ్ముచున్నాను. యేసు సముద్రములో ఉన్న ఆ యొక్క తరంగాల పైన నడుస్తున్నాడు. గాని ఆయన చాలా ప్రశాంతముగా ఉన్నాడు. ఆయన ఆ అలలను దాటుటకు తన యొక్క పాదములను ఎంతో ఎత్తుకి వేయటం లేదు, ఆయన ఒక రహదారి మీద ఎలాగైతే నడుస్తున్నాడో అలాగే సముద్రము మీద కూడా ప్రశాంతముగా నడుస్తున్నాడు. ఓ, అది నన్నెంతో ఆత్మావేశానికి గురిచేసింది. నేను చెప్పాను ప్రభువా మేము దానినే కోరుకొనుచున్నాము! అవును, నేను దీనిని సందేహించలేను, దానినిచేయుటకు ప్రభువు సమర్ధుడు. నీవు నీటి మీద నడువలేవని ఎందుకనగా అది నీ కొరకు కాదని సందేహిస్తూ నాకు చెప్పవద్దు, దానికన్ననూ మరి గొప్పవాటిని మీరు చేసెదరని ప్రభువు వాగ్దానము చేసెను.

యేసుక్రీస్తు యొక్క క్రియలేవనగా: ఆయన నీటి మీద నడిచియున్నాడు, మరియు 4 దినములుగా సమాధిలో ఉన్న లాజరును పిలిచియున్నాడు. అవి కేవలము యేసుక్రీస్తు యొక్క క్రియలు, అయితే వాటికన్ననూ మనము మరి ఎక్కువ క్రియలు చేసెదము. అలాగైతే నీటి మీద నడవటము కూడా రెండవ కోవకు చెందినది. నాలుగు దినములుగా చనిపోయి, కుళ్లిపోయిన మరియు కంపు కొట్టిన ఒక శవమును లేపటం కూడా 2వ కోవకు చెందిన విషయము

ఎందుకనగా అవి యేసుక్రీస్తు యొక్క క్రియలు అయితే మనము వాటి కన్నా మరి గొప్ప వాటిని చేసెదము: "పలుకబడిన మాట పరిచర్య" దానిని నేను నా హృదయమంతటితో నమ్ముచున్నాను.

కావున సందేహములు మీ మనసులోనికి వచ్చునపుడు మరియు లాంబర్ట్ అనే మనుష్యుడు ఎవరినో మోసగించాడు అని నీవు అనుకొన్నచో మరియు అతడు ఇవన్నిటిని ఊహించాడు అని నీవు అనుకొన్నచో, అతడు కుమ్మరింపును ఊహించాడు, అతడు రాబోవుచున్న ఉజ్జీవమును ఊహించాడు, అతడు తలరాయిని ఊహించాడు, గానీ అదెన్నడూ రాలేదు గనుక వారు ఆ మనిషిని చంపేసి పాతి పెట్టేశారు, పిమ్మట దేవుని యొక్క వాగ్దానములు కూడా పాతి పెట్టబడినవి, అని నీవు అనుకున్నచో అది తప్పు! ఇవన్నియు దేవుని చేత తయారు చేయబడిన వాగ్దానములు అయితే వీటిని దేవుడే ఈ కాల వర్తమానికుడైన విలియం బ్రాన్‌హాం గారికి ఇవ్వటం జరిగినది.

**ఎవరో ఒకరు ఆ దర్శనమును చూచి ముందుకు పట్టుకొని పోతారు.**

**ప్రవక్త మాట :-** E-31, సంఘము పరిశుద్ధాత్మతో నింపబడవలెనని దేవుడు కోరుచున్నాడు. ఆయన ఇచ్చట భూమి మీద ఉన్నప్పుడు చేసిన అవే కార్యములను, చేయుటకు అట్టి రకమైన సంఘమును ఆ బోధకుడు అనగా పరిశుద్ధాత్మ దేవుని ముందు ఉంచవలెనని కోరుచున్నాడు... మరియు యేసు చేసిన అవే కార్యములను అదే ఆత్మతో సంఘము చేయబోవుచున్నది; అలా కానిచో ఇది ఎన్నడూ ఎత్తబాటులోనికి వెళ్లజాలదు... సంఘము అదే రీతిగా ఖచ్చితముగా ఉండవలసియున్నది. యేసు ఎల్లప్పుడూ తన తండ్రి యొక్క పనిమీదనే ఉండేవాడు అలా చేస్తూ అది ఆయన దృష్టికి ఎంతో అనుకూలమని భావించే వాడు... హనోకు దేవునితో 500 సంవత్సరాలు నడిచాడు. మరియు అతడు దేవునిని సంతోష పరిచినట్లుగా సాక్ష్యమును కలిగియున్నాడు మరియు అతడు ఎత్తబడే సంఘమునకు ఒక మాదిరిగా ఉన్నాడు. ఓ, కాని మనము కురచగానే ఉన్నాము. పిమ్మట ఆ బిడ్డ... దేవుడు ఇంకొక బిడ్డను లేపవలసియున్నాడు. మరియు పెంతుకోస్తు వారు దేవుని విషయములో విఫలమైనచో, దేవుడు అబ్రహాముకు ఈ రాళ్ల వలన పిల్లలను పుట్టింపగలడు. దేవుడు దీనిని లూథరన్ నుండి పిలువగలడు, బాప్టిస్టు నుండి, ప్రెస్బిటేరియన్‌ల నుండి, అబ్రహాముకు ఈ రాళ్లవలన పిల్లలను పుట్టింపగలడు. అయితే **ఎవరో ఒకరు ఈ దర్శనమును గ్రహించి మరియు దీనిని ముందుకు తీసుకొని పోతారు. (ఆయనను వినండి 60-0313).**

నా సహోదరి, సహోదరులారా నేను ఇచ్చట (G.C.C) మీకు చెప్పవలసినదేమనగా మీ యొక్క సంఘకాపరిగారు ఆ యొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపు యొక్క దర్శనాన్ని పట్టుకొనియున్నారు మరియు రాబోవుచున్న ఉజ్జీవమును మరియు రాబోవుచున్న తలరాయిని మరియు ఉరుములు బహిరంగముగా విప్పబడుటను గూర్చి అతడు దర్శనమును కలిగియున్నాడు మరియు అతడు దీనిని ముందుకు మోసుకొని పోయాడు. ప్రపంచము ఏమి చెప్పుచున్నదో నాకు అనవసరం గాని పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును గూర్చి మరియు ఒక అతీతమైన సంఘమును గూర్చి **ఒకే ఒక్క మనిషి ప్రకటించియున్నాడు. అతడే లాంబర్ట్ అను పిలువబడు మనిషి!** అవును సర్ అతడు ఆ దర్శనాన్ని పట్టుకొనియున్నాడు.

స్నేహితులారా, ఆలోచించుటకు ఇది ఎంతో మహిమకరమైన విషయము ఎందుకనగా సహో॥ బ్రాన్‌హాం గారు మోషేకు మాదిరిగా ఉన్నారు. అతడు ఈ యొక్క మహా గొప్ప ఉజ్జీవములోనికి ఎన్నడూ ప్రవేశించనప్పటికీ (మోషే కూడా ఆ వాగ్దాన దేశములోనికి ప్రవేశించ కుండా నిషేదించబడ్డాడు) మోషే నమ్మియున్నాడు. సహో॥ బ్రాన్‌హాం గారు కూడా తన హృదయమంతటితో నమ్మియున్నారు. అదే రీతిగా మోషేను నమ్మి, మోషే తరువాత ప్రజలు కూడా ఆ యొక్క వాగ్దాన దేశములోనికి ప్రవేశించియున్నారు. మనము ఈయొక్క గుంపును కాలేబుకు మాదిరిగా, చూడగలము యెహోషువా మరియు కాలేబులు చెప్పిరి "ఆ యొక్క భూమిని స్వతంత్రించుకొనుటకు మనవెంతో సమర్థులమైయున్నాము. అవును, ఆ యొక్క దేశమును మనము స్వతంత్రించుకొనబోవుచున్నాము".

**కాలేబు నిజ విశ్వాసులకు మాదిరిగా ఉన్నాడు.**

**ప్రవక్త మాట :-** 120-5 ఇప్పుడు మనము ఆ యొక్క వాగ్దాన దేశము సమీపిస్తుండగా కాలేబు వలె నిలువబడదాము, ఇది ఇవ్వబడిన సమయమునకు దగ్గరవుచున్నది. "యెహోషువా" అను మాటకు "రక్షకుడు" అని అర్థము మరియు ఇతడు సంఘమును నడిపించుటకు అంత్యకాలములో వాగ్దానము చేయబడిన నాయకునికి మాదిరిగా ఉన్నాడు. కాలేబు మాత్రము యెహోషువాను వెంబడించిన ఒక నిజవిశ్వాసికి మాదిరిగా ఉన్నాడు. (పలుకబడిన మాటయే మూలవిత్తనము 62-0318).

స్నేహితులారా, ఆ యొక్క వాగ్దానమును నమ్ముచూ మరియు ఆ యొక్క వాగ్దానము కొరకు ఎవరు ఎదురు చూస్తున్నారో, మరియు ప్రకటిస్తున్నారో ఈ భూమి మీద నాకు చూపించండి. నేను దీనముగా చెప్పుచున్నదేమనగా అమెరికా సంయుక్త రాష్ట్రముల అంతటిలో నుండి కేవలం కొద్ది మంది ప్రజలు మాత్రమే (మరియు దీనిని నేను మిగతా ప్రపంచమునకు కూడా విస్తరిస్తున్నాను) సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క దర్శనమును నమ్ముటకు దేవుని యొక్క దృష్టిలో ఈ కొంత మంది మాత్రమే కృప పొందియున్నారు. మరియు ఆ వాగ్దానము కొరకు నేటి వరకు పోరాటముచేయుచున్నారు. మీరు ఆ ప్రజలైయున్నారు. దేవుని దృష్టిలో మీరు మహా కృపను పొందియున్నారు మరియు మీరు ఇంకా ఇచ్చటనున్నారు. కొంత మంది సమాధిలోనికి వెళ్లియున్నారు (అది సరియే) అయితే వాగ్దానము వస్తుంది. కొంత మంది వారి యొక్క జుత్తులను కోల్పోయారు, కొంత మంది యొక్క వెంట్రుకలు నెరసినవి అయితే దేవుని యొక్క వాగ్దానం మాత్రము ఇచ్చటకు రాబోవుచున్నది.

మన యొక్క వాగ్దానములను గూర్చి మనము ఆనందించవలసియున్నాము! ప్రతీ దినము కూడా మనము నిద్రలేచి మన దినము కొరకు ఇవ్వబడిన ఈ యొక్క వాగ్దానము కొరకు దేవునికి వందనములు మరియు మహిమను చెల్లించవలసియున్నాము, బహుశ ఇది ఇప్పుడు రాకపోవచ్చు గానీ ఖచ్చితముగా వస్తుంది.

కావున కొద్ది మంది ప్రజలున్నారు. ఇది ఎచ్చటో ఒక చోట ప్రారంభం కావలసియున్నది. ఒక వేళ ప్రజలు దానిని నమ్మనిచో అది మాకు సంబంధం లేదు. ఎందుకనగా సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క దర్శనమును గ్రహించిన కొంత మంది ప్రజలు మాత్రము భూమి మీద ఉన్నారు. ఇచ్చట గల నా యొక్క సంఘకాపరి (ఈ యొక్క దైవజనుని నా యొక్క పాస్టర్‌గా పిలుచుటకు నేను సిగ్గుపడుట లేదు). ఇతడు ఈ యొక్క వాగ్దానపు దర్శనమును పొందుకొనియున్నాడు మరియు ఇతడు జన్మతోనే ఒక ఉజ్జీవపు వ్యక్తి.

## ఉజ్జీవపు మనిషి మరియు హతసాక్షి ఆ యొక్క వాగ్దానమును చాటియున్నాడు.

మలాకీ 4:5-6 యొక్క వర్తమానము కొరకు మొట్ట మొదటి హతసాక్షి. (రాబర్ట్ లాంబర్ట్ అనే ఉజ్జీవపు మనిషి) అనే పుస్తకమును మేము బయటకు పంపించియున్నాము మరియు ప్రజలు ఆ యొక్క పుస్తకమును చదివారు. రెన్నర్ సోదరుడా, నేను అనేకమైన ఉత్తరాలను పొందుకొనియున్నాను! వారు చెప్పారు, "నేను దానిని చదివినప్పుడు నాకు నేనుగా ఏమి చేయవలెనో నాకు తెలియలేదు" ఒక వ్యక్తి ఇలా చెప్పియున్నాడు, "నేను సంతోషించాను! నేను ఏడ్చాను! నేను గంతులు వేశాను! ఈ దైవజనుని జీవితము కొరకు నేను దేవునిని స్తుతించాను" ఈ యొక్క పుస్తకము చదివిన ఎవరినుండైనా గాని నేను ఒక్క చెడ్డ ఉత్తరాన్ని కూడా పొందుకొనలేదు. "నేను దానితో ఏకీభవించుట లేదు మరియు ఈ సాక్ష్యాన్ని నేను నమ్ముట లేదు అని ఒక్క వ్యక్తి కూడా నాకు చెప్పలేదు.

ఇచ్చట గల ఒక వ్యక్తి మాత్రము అతడు ఒక జోకర్, ఎల్లప్పుడూ ఈ సంఘమును విమర్శిస్తూ ఒక లేఖ రాశాడు. అతడు తన పేరును కూడా దానిలో వ్రాయకన్నా ఇలా చెప్పాడు, " ఆ యొక్క పుస్తకములో ఒక చెడ్డ భాగము కలదు. మరియు అదేమనగా వర్తమానమును తృణీకరించిన వారిని గూర్చి మరియు ఆ ప్రత్యక్షత క్రింద ఉన్నావారు తప్పు చేసిరి అని మీరు మాట్లాడిన విషయము" నేను అతనికి తిరిగి ఇలా సమాధాన మిచ్చాను "బైబిలును రచించిన రచయితలు సువార్తలో యూదాను గూర్చి మాట్లాడినప్పుడు అది సువార్తలో ఉన్న ఒక చెడ్డ భాగము అని

మీరు చెప్పెదరా? వారు యేసు యొక్క జీవిత చరిత్రను వ్రాసినప్పుడు, ఆయన బోధనలను మరియు దేవుని వాక్యముతో అతను ఎలా నిలువబడియున్నాడు, మరియు యూదా ఇష్కరియోతు ప్రభువును ఎలా మోసం చేశాడో అని వ్రాసిన విషయాలు చెడ్డ భాగమని మీరు చెప్పెదరా".

కావున నేను కూడా చెప్పాను, ఈ పుస్తకములో చెప్పబడెను, అట్టి కొంత మంది మోసగాళ్లు మరియు యూదా ఇష్కరియోతులు, కావున మేము కాలాన్ని సరిగ్గా పాటించాము. మీరు చూచారా, ప్రజలు విషయాలు చెప్పారు, అయితే బైబిలులో ఉన్న విషయాలు మర్చిపోతారు కావున ఇతడు మరలా నాకు ప్రత్యుత్తర మివ్వలేకపోయాడు. ఆ లేఖకుడు మంచితో చెడును కూడా వ్రాశాడు; మరియు మనము కూడా అదే చేశాము మా యొక్క ఆ పుస్తకమైన మొదటి హతసాక్షిలో మంచితో చెడును కూడా ఉంచాము.

ఓ, దైవజనుడు ఆ వాగ్దానాన్ని చాటినందుకు నేను దేవునికి వందనస్థుడను మరియు లాంబర్ట్ గారు దేవుని యొక్క వాగ్దాన విషయములో అవిశ్వాసము వలన ఎన్నడూ సందేహపడలేదు గాని దేవునిని మహిమ పరుస్తూ విశ్వాసములో బలము పొందుకొనేవాడు.

ఈ సంఘానికి సంబంధించిన జార్జి పరీల్లాగారు దేవుని వాగ్దాన విషయములో ఎన్నడూ సందేహపడలేదు. ఆ మనుష్యుడు ఒక హీరో. అవునయ్యా. మీరు ఒక ఎదురు తిరిగే మనిషి గూర్చి మాట్లాడుచున్నారు! ఒక సారి ఒక విషయం జరిగినది. నేను చెప్పాను, "సహో॥ జార్జి గారు, ఎవరో ఒకరు మీకు హాని చేయబోతున్నారని మరియు మిమ్ములను అచ్చట చంపబోతున్నారని, మీరు భయపడుట లేదా. ఆ వృద్ధ సైనికుడు చెప్పాడు, బ్రూస్ సోదరుడా, అది మంచిది, ఎంత వేగముగా జరిగితే నేను అంత వేగముగా ప్రభువు సన్నిధిలోనికి వెళ్లిపోతాను".

మన కాలములో ప్రభువు లేపిన గొప్ప కథా నాయకులు వీరు! నా ప్రియులారా, మనము ఇచ్చట పరిశుద్ధ గ్రంథము మరలా మరలా చెప్పుచున్నది చూడవలెను, గొప్ప మనుష్యులు, గొప్ప జీవితాలు, గొప్ప కథా నాయకులు పునరావృతమౌచున్నారు.

ఇది సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క ఆలోచన. చిన్నబిడ్డలారా దానిని మీ హృదయములలో పొందుకొనండి, సహో॥ లాంబర్ట్ గారు కల్పించిన ఏదో ఒక విషయాన్ని మీరు వెంబడించుట లేదు మరియు సహో॥ కెన్ని గారు విడిచి పెట్టిన విషయాన్ని మీరు వెంబడించుట లేదు. దానిని గూర్చి మాకు తెలియదు లేక దానిని గూర్చి మేము నిశ్చయత కలిగి లేము మరియు అది జరుగుతుందో లేదో నేనెరుగను అని మీరు అనుకున్నచో ఒక విషయం వినండి, ఇది సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క వర్తమానము, ఈ యొక్క వాగ్దానమును దేవుడే విలియం బ్రాన్‌హాం గారికి ఇచ్చాడు మరియు అతడు ఒక నిరూపింపబడిన ప్రవక్త. కావున ఈ విషయాలను మనకు మనముగా ఏమీ ఊహించలేదు.

లేదండీ, ఈ విషయములలో మనము అందరము కలసి కట్టుగానే ఉన్నాము మరియు మనము యుద్ధాన్ని కొనసాగిస్తున్నాము. ఆ యొక్క వాగ్దానము జరగబోవుచున్నదని ఇంకా మేము నమ్ముచునే ఉన్నాము. ఉజ్జీవము రాబోవుచున్నదని ఇంకా మేము నమ్ముచునే ఉన్నాము, తలరాయి వచ్చుచున్నదని ఇంకా మేము నమ్ముచునే ఉ న్నాము. మిగతా దేవుని యొక్క వాగ్దానాలు అన్నింటిలో మేము నమ్ముచునే యున్నాము. ఎత్తబాటు వచ్చుచున్నదని మేము ఇంకను నమ్ముచునే యున్నాము, మీరు ఇంకను ఈ వాగ్దానాల విషయములో భయము లేక అవిశ్వాసమును ఇచ్చట కలిగి ఉన్నచో, దానిని మీ మనసులో నుండి తీసివేసుకొనండి! సహో॥ బ్రాన్‌హాం గారి వర్తమానమునకు తిరిగి వెళ్లండి. ఈ విషయములు గురించి వాదించిన వ్యక్తి ఇతడే. గురుతు అనేది ఇతని యొక్క అత్యున్నతమైన వర్తమానము.

## <u>గురుతు వర్తమానము- నా పరిచర్య అంతటిలో గొప్ప వర్తమానము.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** 9, ఈ ఉదయకాల సమయములో ఈ వర్తమానమును నా యొక్క పరిచర్య అంతటిలో నా యొక్క గొప్ప వర్తమానము, ఈ ఉదయమున (చూచారా?) నా యొక్క సేవ అంతటిలో గొప్ప వర్తమానము, ఇది

ఎలా వచ్చినదో ఏదో ఒకరోజు నేను మీకు చెప్పెదను మరియు ఆయొక్క వర్తమానము కొరకు సమస్తమును నెలలు, నెలలు మరియు నెలలుగా సమస్తమును పనిచేసుకుంటూ వచ్చినది. అదియే దాని యొక్క మూతపెట్టే సమయముగా ఉంటుంది. (నిరాశ 63-0901 సా॥).

అవును, అతీతమైన సంఘము తలరాయి ద్వారా మరియు 7 ఉరుములు ద్వారా రాబోవుచున్నది, ఎందుచేతననగా ఏదో ఒకటి దాని యొక్క మార్గములో గొప్ప ప్రాముఖ్యముగా ఉన్నది.

ప్రియమైన వారలారా, గురుతు అనే వర్తమానము మరియు రాబోవుచున్న ఉజ్జీవమును, రాబోవుచున్న తలరాయిని గూర్చి సర్వ ప్రపంచములో సహో॥ లాంబర్ట్ గారిని మినహాయించి ఎక్కడైనా ఎవరైనా చాటుచున్నట్లుగా ఏ మనిషినీ నేను చూడలేదు, వినలేదు మరియు చదువలేదు ఒక వేళ ఇంకొకరెవరైనా ఉన్నచో అట్టి వ్యక్తిని మనము ఈ 38 సంవత్సరములలో చూడలేదు, ఇప్పుడు మనము వినే ఒకే ఒక్క మనుష్యుడు మరియు అతనిని మొట్ట మొదటి హతసాక్షి గాను మరియు సహో॥ బ్రాన్‌హాం గారి తరువాత ఉజ్జీవపు మనిషి గాను ప్రకటించుటలో మనము సిగ్గుపడుట లేదు.

ఈ యొక్క ఉజ్జీవపు మనిషి రాబోవుచున్న పరిశుద్ధాత్మ కుమ్మరింపు కొరకు ముందుగా చూచాడు. సహో॥ లాంబర్ట్ గారు తనకు తానుగానే ఒక ఉజ్జీవపు మనిషి, పిమ్మట ఈ యొక్క మనిషి ప్రవక్త గారి యొక్క దర్శనమును పట్టుకొని ముందుకు కొనసాగియున్నాడు. ఇతడు చాలా వ్యతిరేకతను ఎదుర్కొని ఉన్నాడు. ఈ యొక్క ఉజ్జీవపు మనుష్యుని గూర్చి ఆ పుస్తకాన్ని చదివిన ప్రతీ ఒక్కరు చాలా ఆకర్షితులయ్యారు. అయితే ఒకరిద్దరు బుద్ధిహీనులు మాత్రము దానితో పోరాటము చేయగా వారి యొక్క నోళ్లు మూయబడ్డాయి.

***లూకా 24:25 < అందుకాయన అవివేకులారా, ప్రవక్తలు చెప్పిన మాటలనన్నిటిని నమ్మని మందమతులారా>.***

***సామెతలు 18:2 <బుద్ధిహీనుడు వివేచన యందు సంతోషించక తన అభిప్రాయములను బయలుపరుచుట యందు సంతోషించును. >***

ఏదో ఒక గొప్ప విషయము జరిగినది మరియు ఇప్పుడు మొదటి హత సాక్షి అను పుస్తకము హిందీ భాషలో కూడా అనువదించబడినది, ఎందుకనగా హిందీ అనేది భారతదేశము యొక్క జాతీయ భాష. తద్వారా భూమి మీదనున్న వందకోట్లు జనాభాకు రాబర్ట్ లీ లాంబర్ట్ గారి యొక్క కథ తెలుస్తుంది. కావున అది ఒక గొప్ప విషయముగా నేను భావిస్తున్నాను. మరియు E.O.D.H పుస్తకములు ఇతర భాషలోనికి కూడా తర్జుమా అవుచున్నవి మరియు త్వరలో వాటిని ముద్రించండి భారతదేశం మొత్తం పంపించండి, అనే మాట కోసం వారు ఎదురు చూస్తున్నారు. ఆ పుస్తకాలు అనేక మంది ప్రజలను కలుసుకోబోతున్నాయి. వారు దేవుని యొక్క వాక్యము కొరకు ఎంతో ఆకలితో ఉన్నారు. అమెరికా దేశమునకు ఇవి అవసరములేనిచో ప్రపంచములో ఇంకెవరో వీటిని కోరుకొనుచున్నారు సోదరులారా! దేవుని ప్రవక్త చెప్పినదేమనగా, పరిశుద్ధాత్మ ఆత్మలను వెదకుకుంటూ ఇతర దేశాలకు ఎగిరి వెళ్లినది, ఎందుచేతననగా అమెరికా దేశము గొప్ప దేవుని ప్రవక్తను తృణీకరించినందుకు గాను.

## <u>పరిశుద్ధాత్మ మన నుండి ఎగిరిపోయినది.</u>

<u>**ప్రవక్త మాట :-**</u> E- 56 పరిశుద్ధాత్మ మన నుండి ఎగిరి వెళ్లిపోయినది మరియు అది నివశించుటకు గొర్రె పిల్లలను వెదకు కుంటూ విదేశాలకు పోయినది. అది నిజము, వాస్తవముగా అది జరుగుచున్నది... ఇది ఎలా ఉన్నదనగా, ఈ దేశము దీనిని ఎక్కువగా పొందుకొనుచుండగా మరింత దూరముగా పోవుచున్నది. (లోయను సంపూర్ణ గోతులుగా చేయుట 56-0728).

అయితే నేను ఇంకా నమ్ముచున్నదేమనగా, మరియొక ఉజ్జీవము రాబోవుచున్నదని, మరియు అది సహో॥

బ్రాన్‌హాం గారు చెప్పిన రీతిగా ఇచ్చట తూర్పు భాగమున ప్రారంభం కాబోతుంది.

## <u>కొత్త ఇంగ్లాండులో ఉజ్జీవము ప్రారంభమగుట (తూర్పు (U.S.A లో).</u>

**<u>ప్రవక్త మాట :-</u>** E-3... సేవలో మనము గొప్ప ముగింపును గూర్చి ఎదురుచూస్తున్నాము మరియు ఈ మార్గములో ఏదో జరుగుటకు ప్రార్థించుచున్నాము. అనగా ప్రజలు దేవుని కొరకు వారి హృదయములను ఒక అగ్నిగా ఉంచుటకు ఏదో ఒకటి జరగబోవుచున్నది, అనగా ఒక ప్రాచీన ఉజ్జీవము ఇక్కడ క్రొత్త ఇంగ్లాండులో ప్రారంభం కాబోవుచున్నది. ఇది పశ్చిమ కోస్తాలో ప్రయత్నించబడినది. ఇది మధ్య తూర్పులో ప్రయత్నించబడింది, దక్షిణములో ప్రయత్నించబడినది. అయితే ఈ స్థలమే మనము ప్రయత్నించుటకు చివరి స్థలముగా కన్పిస్తున్నది: కొత్త ఇంగ్లాండులో. ఇచ్చట అనగా ఈ యొక్క ప్లయ్‌మౌత్ బండపైన మన యొక్క పూర్వీకులు మత స్వాతంత్ర్యము కొరకు విచ్చేసియున్నారు.... మనము నిజాయితీగా ఉండి మరియు దేవుని యందు విశ్వాసముంచినచో అనగా వారు సేవించిన దేవునిని అదే గౌరవంతో మనమూ సేవించినచో, మనమూ ఒక ఉజ్జీవమును చూడబోవుచున్నాము. మరియు నేను నమ్ముచున్నదేమనగా ఇది క్రొత్త ఇంగ్లాండులో ప్రారంభమగునని. మనము దీనిని మోసుకొని పోవుటకు సిద్ధముగా ఉన్నచో దేవుడు దానిని మనకు ఇచ్చుటకు సిద్ధముగా ఉన్నాడు. (పరీక్షింపబడిన విశ్వాసము వస్తువులను లేక విషయాలను ఉత్పత్తి చేయును 58-0518).

ఆ యొక్క ఉజ్జీవము అనేది న్యూ ఇంగ్లాండులో ఎచ్చటో ఒక చోట ఖచ్చితముగా ప్రారంభము కాబోవుచున్నది. నేను దీనిని నా హృదయమంతటితో నమ్ముచున్నాను. మరియు దాని కొరకు నేను ఇచ్చట నిరీక్షించుచున్నాను. దానిలో నేను కూడా ఒక భాగస్వామిని అవుతానిని నిరీక్షించుచున్నాను. కావున నేను నా యొక్క ప్రజలు వద్దకు తిరిగివెళ్లి (ప్రభువు నన్ను ఎచ్చటకు పంపితే అచ్చటకు) మరియు ఇలా చెప్తాను, "విలియం బ్రాన్‌హాం గారు మాట్లాడినది దీనిని గూర్చియే, జార్జిపరిల్లా గారు మాట్లాడినది దీనిని గూర్చియే, లాంబర్ట్ గారు మాట్లాడినది దీనిని గూర్చియే, పాస్టర్ మఫీ గారు మాట్లాడినది దీనిని గూర్చియే" అవునయ్యా. మనము ఎత్తబాటులోనికి వెళ్లుటకు సరియైన పదార్థముతో వెళ్లవలసియున్నాము. మరియు అదియే (ఎత్తబాటుకు కావల్సినది) దేవుని యొక్క సంపూర్ణత అయిన పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు.

## సమస్త వాగ్దానముల యొక్క నెరవేర్పు కుమ్మరింపులో ముడిపెట్టబడియున్నవి.

వారు రాబర్ట్ లాంబర్ట్ అనే ఈ మనుష్యుని హింసించారు. అయితే నేను నిజముగా నమ్ముచున్నదేమనగా అతడు దేవుని యొక్క వాగ్దానముల యొక్క దర్శనాన్ని పట్టుకొనగలిగియున్నాడు.

స్నేహితులారా, ఆ గురుతు లేక పరిశుద్ధాత్మ కుమ్మరింపు లేకున్నా మీరు ఎత్తబాటులోనికి వెళ్లలేరు. ఆ గురుతు మరియు కుమ్మరింపు లేకున్నా ఉజ్జీవము రానే రాదు. గురుతు లేకున్నా పలుకబడిన మాట యొక్క పరిచర్యను మీరు కలిగి ఉండలేరు, ఒక మహా గొప్ప అభిషేకము మాత్రమే ఆ పరిచర్యను చేయవలసియున్నది.

ఇప్పుడు ప్రజలతో ఉన్న సమస్య ఏమిటి? ప్రజలు అలా కూర్చొని, ఆ ఎత్తబాటు కొరకు ఎదురుచూస్తూ మరియు ఆ పరిశుద్ధాత్మ కుమ్మరింపు అనేది అన్ని విషయముల వలె ఒక సామాన్యమైన చిన్న విషయముగా భావిస్తున్నారు. అయితే అంత్యకాలములో సమస్తమును మరియు దేవుని యొక్క సమస్త వాగ్దానములు మరియొక పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపులోనే ముడివేయబడి ఉన్నవి. ఈ యొక్క అంత్యకాలములో పరిశుద్ధాత్మ కుమ్మరింపులేనిచో ఉరుములు బహిరంగముగా బయలుపరచబడవు; వధువు యొక్క ఉజ్జీవమును మీరు కలిగియుండలేరు. ఎత్తబాటులోనికి మీరు వెళ్లలేరు; **అది లేకుండా సమాధులలో ఉన్న మృతులు బయటకు రాలేరు.** కావున ఇప్పుడు ఏది ప్రాముఖ్యమైన విషయము? ఇది గురుతు కాదా? అది సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క అత్యున్నతమైన వర్తమానము కాదా? మంచిది, కావున ఆ యొక్క గొప్ప వర్తమానమును మనము నమ్ముదాము.

మేమెచ్చట తప్పు చేస్తున్నామో మాకు చెప్పండి. మేమెన్నడూ తప్పు చేయలేదు! మేము నిదానముగా మరియు అన్ని సమయములలో ఇరుకైన మార్గములలోనే వెళ్లుచున్నాము. మేము ముందుకే కొనసాగుచున్నాము. మేము యుద్ధాన్ని కొనసాగించుచున్నాము; అవిశ్వాసము వలన దేవుని యొక్క వాగ్దాన విషయములో మేము సందేహించుట లేదు, మేము ఈయొక్క విషయాన్ని మా హృదయ మంతటితోను, మా ప్రాణము లంతటితోను, మా మనస్సులంతటితోను నమ్ముచున్నాము. మీ యొక్క అనారోగ్యాలను గూర్చి పట్టించుకోవద్దు; మీ యొక్క సమస్యలను గూర్చి మీరు ఎన్నడూ చింతించవద్దు. దేవుడు మనకు మరియు నాకు ప్రసాదించిన ఈ యొక్క గొప్ప భాగ్యమును గూర్చి ఆలోచించుచుండగా, మీరు వినిన దానిని వినుటకు  సరియైన సమయములో ఒక వ్యక్తి జన్మించియున్నాడు. (దానిని నేను వినియుండేవాడనుకానేమో) అయితే దేవుడు మిమ్మును ఎన్నుకొన్నాడు. ఆ యొక్క చిన్న కాలేబు ఆ దర్శనాన్ని పట్టుకొనిన రీతిగా ఈ అంత్యకాలములో పరిశుద్ధాత్మను వెంబడించటానికి. వలెవున్నది.

## ఉజ్జీవపు మనిషి దేవుని వాగ్దానమును సందేహపడలేదు.

దేవుడు లాంబర్ట్ అను ఈ మనిషిని పైకి పట్టుకొని అనగా ఈ దేశములో గల దక్షిణ ప్రాంతము నుండి అతనిని లేపి మరియు ఈ వాగ్దానమును అతనికి బయలుపరచియున్నాడు. స్నేహితులారా, దేవుడు అతనికి ఈ వాగ్దానాన్ని బయలు పరిచాక, అతడు శ్రమ పడ్డాడు; అతడు హింసించబడ్డాడు. సహో॥ లాంబర్ట్ గారు వచ్చి, అంత్యకాల వధువు కొరకు దేవుని యొక్క వాగ్దానాన్ని మాట్లాడుట ప్రారంభించినపుడు, అది చాలా వేగముగా జరిగినది. అనగా సహో॥ బ్రాన్‌హాం గారి మరణమునకు ముందుగానే అతడు ప్రారంభించాడు. మొదటి హతసాక్షి అనే పుస్తకమును చదవండి మీరు ఇంకా బాగా అర్ధము చేసుకుంటారు.

దేవుడు ఈ మనిషికి, సహో॥ బ్రాన్‌హాం గారికి దేనినైతే బయలు పరిచియున్నాడో అవే విషయములు ఇతనికి కూడా బయలు పరిచాడు: “ఒక ఉజ్జీవము రాబోవుచున్నది, మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు రాబోవుచున్నది మరియు పలుకబడిన మాట యొక్క పరిచర్య రాబోవుచున్నది” అని దేవుడు ఇతనికి చెప్పెను. కావున ఈ మనిషి ఈ వాగ్దానములను గూర్చి ప్రకటిస్తూ ఉండేవాడు. ఇప్పుడు సహో॥ బ్రాన్‌హాం గారు చనిపోయిన తరువాత; చాలా మందిప్రజలు కూర్చొని మరియు ఎత్తబాటు ఎప్పుడైనా వచ్చేస్తుంది అనుకుంటూ వున్నారు . మరియు ఎత్తబాటులో వారిని తీసుకొని వెళ్లుటకు సహో॥ బ్రాన్‌హాం గారు సమాధిలోనుండి మరలా లేస్తారని వారు ఎదురు చూచారు. ఆ సమయములోనే అట్టి పునరుత్థాన సిద్ధాంతమును సహో॥ బాబ్ గారు వ్యతిరేఖించారు. అతడు వారి యొక్క అవిశ్వాసమునకు ఎదిరించాడు ఎందుచేతననగా వారికి పరిపూర్ణ విశ్వాసమున్నదని, పరిపూర్ణ ప్రేమ ఉన్నదని మరియు వారు ఏ సమయములోనైనా ఎత్తబాటుకు సిద్ధముగా ఉన్నారని వారు తలస్తూ ఉండేవారు. అయితే ఆ సమయములో వారు చెప్పినదేమనగా వారు లాంబర్ట్ అనే వ్యక్తి ఒక అబద్ధ ప్రవక్త అని ఉజ్జీవము లేదు, గురుతు లేదు, కుమ్మరింపూ లేదు అని ప్రచారం ప్రారంభించారు మరియు వాటిన్నింటిని వారు ఇది వరకే కలిగియున్నామని వారు  చెప్పుకున్నారు. చూచారా, అదియే లవొదికయ యొక్క ఆత్మ (ప్రకటన 3:14-22).

సమస్త వర్తమాన ప్రపంచానికి ఈ యొక్క ఉజ్జీవపు మనిషి ఒకే ఒక్కడు వ్యతిరేకముగా నిలువబడియున్నాడు. అందుకే, “లాంబర్ట్ గారు దేవుని యొక్క వాగ్దాన విషయములో అవిశ్వాసము వలన సందేహపడలేదు గాని విశ్వాసములో బలము పొందుకొనుచు, దేవునిని మహిమ పరచుచూ, దేవుడు తాను వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని నమ్మియున్నాడు” అనే అభినందన నేను అతనికి ఇచ్చుచున్నాను.

ఇప్పుడు వారు అలా నిలువబడినచో మనము మరలా నిలువబడగలము? “దేవుడు తాను వాగ్దానము చేసిన ఈ విషయాలను నెరవేర్చగల సమర్థుడు” అని మనమును చెప్పెదము- దానిని నా హృదయమంతటితో నేను నమ్ముచున్నాను.

ప్రజలు ఈ విషయమును అర్ధము చేసుకొనుట లేదు. వారు అనుకొనుచున్నదేమనగా, వర్తమానములో ఉ

న్న ప్రతీ ఒక్కరు కుమ్మరింపును మరియు ఉజ్జీవాన్ని నమ్ముచున్నారని. లేదండి! వారు అతనిని కుక్కగా భావించారు, అబద్ధ ప్రవక్తగా చెప్పారు. అయితే ఆ యొక్క అవిశ్వాసము అంతటినీ ఆ మనిషి ఎదిరించి నిలువబడ్డాడు. మరియు మరియొక పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు, మరియొక ఉజ్జీవము రాబోవుచున్నదని గట్టిగా ప్రకటించాడు!

దక్షిణ ప్రాంతములో అతనిని ఎవ్వరూ నమ్మలేదు మరియు అతడు సుమారు 70 అద్దె స్థలాలు మరియు సంఘములకు వెళ్లవలసి వచ్చినది మరియు అతడు తూర్పున గల ఇచ్చటకు (U.S.A లో) వచ్చి ఒక చిన్న "కాలేబు" ను కనుగొన్నాడు. అతడు ఇచ్చటకు వచ్చి దేవుని యొక్క వాగ్దానాన్ని చాటియున్నాడు. ఆ యొక్క దేవుని యొక్క వాగ్దానమును వినిన తరువాతే మీరు (G.C.C సంఘము) అతనిని నమ్మారు. అవునండి!

ఈ విషయములు సిద్ధించుట జరుగును, ఈ విషయములు ఖచ్చితముగా సిద్ధించవలసియున్నవి. ఇది ఏదో ఊహా వ్యవహారము కాదు, ఇది సహో॥ బ్రాన్‌హాం గారికి వాగ్దానము చేయబడినది. మీరు ఒక బట్ట తల గల వ్యక్తిని వెంబడించుట లేదు (అతడు చెప్పిన రీతిగా) మరియు ఏదో ఒక విషయమును చుట్టూ ఊహించుట లేదు, మీరు ఒక స్థిరమైన ప్రవచన వాక్యమును వెంబడించుచున్నారు. సహో॥ బాబ్ గారు ఒక వాగ్దానము ఉండబోవుచున్నది అని చెప్పారు గనుక నేను దాని విషయములో నిశ్చయత కలిగి లేను అనే భావన మీ మనసులో నుండి తీసివేసి కొనండి. ప్రియులారా, ఈ యొక్క వాగ్దానమును దేవుడే విలియం బ్రాన్‌హాం గారికి ఇచ్చియున్నాడు మరియు ఇది దేవుని సంఘమునకు సంబంధించినది.

సహో॥ బాబ్ అనే ఈ మనిషి ఆ యొక్క దర్శనము కొరకు అనేక మంది చేత హింసించబడ్డాడు. అయితే నేడు ఏమి జరుగబోవుచున్నదో అనే దాని గురించి అతడు ప్రత్యక్షత కలిగియున్నాడు. అతడు పలుకబడిన మాట పరిచర్య ప్రత్యక్షత కలిగియున్నాడు. అతడు పలుకబడిన మాట పరిచర్య విషయములో ఒక స్థిరమైన విశ్వాసి, వధువు యొక్క ఉజ్జీవము విషయములో ఒక స్థిరమైన విశ్వాసి, పెంతుకోస్తు ఈ కాలములో మరలా రాబోవుచున్నది అనే విషయములో ఒక స్థిరమైన విశ్వాసి, సంఘమునకు దేవుని యొక్క సంపూర్ణ శక్తి రాబోవుచున్నది అనే విషయములో అతడొక స్థిరమైన విశ్వాసి. అవును, అతడు దేవుని యొక్క వాగ్దాన విషయములో అవిశ్వాసము వలన సందేహపడలేదు గానీ హతసాక్షిగా వెళ్లాడు. అనగా అతడు ప్రసంగించిన చివరి వర్తమానము కూడా నమ్ముచూ హతసాక్షి అయిపోయాడు, అతని యొక్క చివరి వర్తమానములో కూడా అగ్ని వలె మండుచూ దేవుని యొక్క వాగ్దానమును చాటియున్నాడు.

ఓ, అవునండి! దేవుని యొక్క సమస్త వాగ్దానముల కొరకు మనము ఆయనకు మహిమ చెల్లించవలసిన వారమైయున్నాము గాని, ప్రాముఖ్యమైన విషయమేమనగా (ఆది అపోస్తులుల సంఘమునకు వచ్చిన మాదిరిగానే మన అంత్యకాల సంఘమునకు కూడా) మరియొక సారి పరిశుద్ధాత్మ కుమ్మరింపు రాబోవుచున్నది మరియు ఆ యొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపు నుండి సమస్తమును మిగతావన్నియు నెరవేరును. మీరు ఎదురు చూస్తున్న మిగతా విషయములన్నియు అచ్చట నుండి బయటకు ప్రవహించును.

దేవుడు ఇతర ప్రజలకు ఎంత కృప కలిగినవాడో మీరు తెలుసుకొనవలెనని నేను ఆశిస్తున్నాను. ఈ యొక్క మహా గొప్ప దర్శనాన్ని అమెరికా దేశములో తూర్పు నుండి పడమర వరకు తృణీకరించారు. దీనిని గతములో తృణీకరించిన కొంత మంది ప్రజలు మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు రాబోవుచున్నదని మరలా ఇప్పుడు ప్రసంగాలు ప్రారంభించారు. అయితే వారేమి మాట్లాడుచున్నారో వారికి తెలియదు గాని **వారి యొక్క సంఘాలు బయటకు పోకన్నా కాపాడుకొనుటకు అలా మాట్లాడుచున్నారు.** ఏదో ఒకటి జరిగినది. ప్రభువు కరేబియన్ దీవులలో కొంత మందికి ఎంతో కనికరముగా ఉన్నాడు. ఈ యొక్క దర్శనమును ఆయన కొద్ది మంది ప్రజలకు చేరవేసియున్నాడు. ఇప్పుడది దినదినము అభివృద్ధి చెందుచున్నది. "ట్రినిడాడ్‌లో ఒక శక్తి వంతమైన సంఘము ఉన్నది!" అని మీ కాపరి చూసిచెప్పినప్పుడు అది ఇంకా చూచుటకు ఎక్కడా లేదుగాని, అట్టి శక్తివంతమైన సంఘము ఆ తరువాతనే ఉద్భవించినది.

## E.O.D.H వాగ్దానము చేయబడిన కుమ్మరింపును అత్యున్నతము చేసినది మరియు సమస్త భిన్నబోధనలను బయలుపరచినది.

దేవుడు కృప కలిగినవాడు! నేడు ప్రభువు ఆయన యొక్క ప్రజలను దీవిస్తున్న గొప్పదీవెనలేవనగా, దేవుడు "నాశనకరమైన భిన్నబోధనల యొక్క బయలుపాటు అనే పుస్తకాలను ప్రచురించుటకు మమ్ములను కదిలిస్తున్నాడు. ఆ యొక్క భిన్న మైన బోధనలను బయలుపరచుటకు ముందుగా దేవుని యొక్క వాగ్దానమును మరియు ఉజ్జీవమును మేము ఉన్నతం చేయవలసియున్నాము. ఇది సర్వ ప్రపంచ వ్యాప్తముగా మేము పంపిణీ చేయుచున్నాము ఎందుచేతననగా మమ్ములను పోరాటము లోనికి వారు ప్రేరేపించారు: వారు సమస్త చెత్తను మా పైన పోయుచున్నారు, ఇది, అది మాకు చెప్పుచున్నారు. కావున మేము కూడా వారందరితో పోరాటము చేయుచూ మరియు సర్వ ప్రపంచ వ్యాప్తముగా నున్న భిన్నమైన బోధనలను బయలుపరచ నిశ్చయించుకొన్నాము. ఓ, అవి లేక వారు భూమి యొక్క ఒక భాగము నుండి మరియొక భాగమునకు బద్ధలైపోయినవి భారతదేశము నుండి ఆఫ్రికా ఖండము వరకు మరియు ఫిలిప్పిన్స్ వరకు మరియు ప్రపంచ వ్యాప్తముగా ఒక కొద్ది మంది భిన్నబోధకులు మాత్రమే ఇంకా బయలుపరచబడలేదు మరియు మాతో జోక్యము కలుగజేసుకున్నందుకు వారిప్పుడు ఎంతగానో విచారిస్తున్నారు!

సహో॥ బ్రాన్‌హాం గారు ఎత్తుపట్టుకొనిన ఈ యొక్క దేవుని వాగ్దాన దర్శనము మా యొక్క ఈ పుస్తకాలలో మేము అత్యున్నతం చేశాము. సహో॥ లాంబర్ట్ గారు ఎత్తి పట్టుకొనిన ఈ యొక్క దర్శనమును మేము మా యొక్క పుస్తకాలు అన్నింటిలోను ఉన్నతంగా ప్రచురించాము. మరియు ఇవి ముందుకు వెళ్లి విస్తరించినవి. ఇప్పుడు మేము అనేక మంది ప్రజలు గొప్ప సమూహ కూడికలను కలిగియున్నాము (ఒకే స్థలములో అని కాదు గాని) ఆ యొక్క దర్శనాన్ని భారతదేశములోను, ఆఫ్రికాలోను, ఫిలిప్పీన్స్‌లోను మరియు జర్మనీలోను మద్దతునిచ్చుటకు. ఈ మా యొక్క పరిచర్యకు ఆర్థికముగా సహాయపడుచున్న కొంత మంది బలమైన దేవుని సేవకులను గూర్చి కూడా మేము మాట్లాడుచున్నాము. మరియు నేను మాట్లాడుచున్నదేమనగా, ఈ యొక్క ప్రత్యక్షతే ప్రజలును ధైర్యవంతులుగా చేయుచున్నది. వారు ఖచ్చితముగా నడుస్తూ, ఎవరైతే దీనిని నమ్ముటలేదో వారు బయటికి పోవచ్చు అని చెప్పుచున్నారు! అవును స్నేహితులారా, ఈ యొక్క ప్రత్యక్షతను వారు వినినప్పుడు వారు పొందుకొనే ధైర్యమును గూర్చి నేను మాట్లాడుచున్నాను.

ఈ పుస్తకములను స్వీకరించిన అనేక మంది నుండి నేను వేలకొలది ఉత్తరాలను పొందుకొనియున్నాను. ఆ యొక్క ఉత్తరాలు అన్నియు మేము చదవలేకపోయాము కూడా. మరియు వీరిలో అధికమైన ప్రజలు మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు ఉన్నదని ఒప్పుకొనుచూ చాటుచున్నారు.

ఇప్పుడు నేను మీకు బలముగా చెప్పుచున్నదేమనగా సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క హృదయములో ఉన్న ఆ యొక్క దర్శనము మీ వద్దకు చేరినది. మేము కూడా దానిని ఒక చిన్న సందులో, ట్రినిడాడ్ అనే ఒక చిన్న స్థలములో కలిగియున్నాము. అయితే ఇది ఇప్పుడు ప్రపంచమంతా కలిగియున్నది. ఏదో ఒకటి జరుగుచున్నది. నేను నమ్ముచున్నదేనమగా, ప్రజలు యొక్క హృదయములను సిద్ధపరుచుటకు అది బయటకు వెళ్లినది అనగా ఆ యొక్క మహా గొప్ప కుమ్మరింపు దిగివచ్చినపుడు, అవునా ఇది అదే అని వారు చెప్పెదరు!

దాని కొరకే మేము ఎదురు చూస్తున్నాము. నేను నమ్ముచున్నదేమనగా, అది జరగనిచో, ఏమి జరగబోవుచున్నదో ప్రజలకు తెలియదు, వారు అపొస్తలుల కార్యములు గ్రంథములో ఉన్న పిల్లలైయుందురు.

***అపో॥ 19:2 < మీరు విశ్వసించినప్పుడు పరిశుద్ధాత్మను పొందితిరా? అని వారిని అడిగినప్పుడు వారు పరిశుద్ధాత్ముడున్నాడన్న సంగతియే మేము వినలేదని చెప్పిరి.>***

పిమ్మట పౌలు గారు అచ్చట ప్రారంభించిరి, బాప్తిస్మమిచ్చు యోహాను గూర్చి మాట్లాడుచు, పిమ్మట యేసును

గూర్చి మాట్లాడుచూ, పిమ్మట పెంతుకొస్తు దినము గురించి ప్రజలకు అర్ధమవుటకు మాట్లాడెను. ఇది ఎలా ఉన్నదనగా మన సహో॥ కెన్నీ మఫీ గారు ఖచ్చితముగా చెప్పినట్లుగా ఉన్నది, మేమెన్నడూ ఆశించలేదు, మెమెన్నడూ కలగనలేదు, ఇలా జరుగుతుందని మేమెన్నడూ ఊహించలేదు మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు రాబోవుచున్నదని, దానిని గూర్చి ప్రజలు అర్ధము చేసుకుంటారని మరియు వధువు కొరకు మరియొక ఉజ్జీవము రాబోవుచున్నదని, దీనిని మీరు అర్ధము చేసుకుంటారని బయలుపరచబడుచుండగా ప్రజలు ఏదో ఒక విషయమును పట్టుకొనుచున్నారు. అదియే: ఏదో ఒకటి మార్గములో యదార్ధముగా ఉన్నది అది రాబోవుచున్నది.

తలరాయి రాబోవుచున్నదని బోధించే ఈ పరిచర్యకు మద్ధతునిచ్చే వారు మరియు అంకిత భావం చూపేవారు మరియు ఒప్పుకోలు లేఖలు రాసేవారిని గూర్చి చెప్పాలంటే సమయము సరిపోదు. అనేక మంది మనుష్యులు లేచి ఆ యొక్క భిన్నమైన బోధనలకు ఎదురు తిరిగారు మరియు ఒక పరిశుద్ధాత్మ కుమ్మరింపు రాబోవుచున్నదని చాటుతున్నారు, వధువు కొరకు ఒక ఉజ్జీవము రాబోవుచున్నదని చాటుతున్నారు. ఇప్పుడు వర్తమాన చరిత్రలో అది ఎన్నడునూ జరుగలేదు అయితే ఇప్పుడు అది బయటకు వెళ్లినది ప్రభువును వారు, వారి హృదయమంతటితో నమ్ముచున్నారు.

భారతదేశములో అనేక మంది సేవకులను నడిపించే కొంత మంది బలమైన సేవకులను మనము కలిగియున్నాము. వారు E.O.D.H పరిచర్యకు ప్రాముఖ్యమైన వారు, మిగతా వారు వారి ప్రశ్నలకు సమాధానమిచ్చెదరు. వారు ఇవ్వలేని వాటిని మాకు వ్రాసెదరు. కావున అచ్చట అనేకమంది సేవకులు కలిసి ఈ దర్శనాన్ని పట్టుకొని సభలకు కూడుకొనుచున్నారు. ఒక పరిశుద్ధాత్మ కుమ్మరింపు రాబోవుచున్నదని వారు గుర్తెరిగి యున్నారు. వారు దీనిని ఎరిగియున్నారు మరియు వారు దీనిని నమ్ముచున్నారు. అచ్చట వారు ఒక ఆకలిని ఖచ్చితముగా కలిగియున్నారు. ఎవరో ఒకరు ఎచ్చటో ఒక చోట ఆశీర్వదించబడుచున్నారు. మరియు నేను ప్రభువుకు వందనములు చెల్లించుచున్నాను. వారిలో కొంతమంది చాలా బీదవారు, వారి యొక్క అవసరాలను మీరు ఒక్కసారి వినినచో, మీ యొక్క గుండె రక్తస్రావమవుతుంది. కావున మనము ప్రార్ధించుట కొనసాగిద్దాము. నేను ఇప్పుడు నమ్ముచున్నదేమనగా సహో॥ బ్రాన్‌హాం గారు మరియు సహో॥ బ్రూస్ గారు ఎత్తి పట్టుకొని ప్రకటించిన ఈ దర్శనాన్ని ప్రపంచములో నేడు అనేక మంది సేవకులు పట్టుకొనగలిగారు. దేవుడు వాగ్దానము చేసిన ఈ విషయాలు త్వరలో సిద్ధించును. ఆమేన్.

★ ★ ★ ★ ★ ★ ★

# 7వ అధ్యాయము

## మృతతుల్యమైన శారా యొక్క గర్భమును గూర్చి మనము ఆలోచించుట లేదు.

***రోమా 4:19-22 < మరియు అతడు విశ్వాసమునందు బలహీనుడు కాక, రమారమి నూరేండ్ల వయస్సుగలవాడైయుండి, అప్పటికి తన శరీరము మృతతుల్యమైనట్టును, శారా గర్భమును మృతతుల్యమైనట్టును ఆలోచించెను గాని అవిశ్వాసము వలన దేవుని వాగ్దానమును గూర్చి సందేహింపక, దేవుని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి, విశ్వాసము వలన బలము నొందెను. అందుచేత అది అతనికి నీతిగా ఎంచబడెను.>***

### అబ్రహాము- బ్రానహాము- శారా.

చదువబడిన ఆయన పరిశుద్ధ వాక్యమును దేవుడు తన ఆశీర్వవచనము జతచేయును గాక! ఆమేన్. మనము మరలా అబ్రహాము యొక్క అంశమునకు వచ్చెదము మరియు ఈ యొక్క చిన్న బోధనను, "మృతుతుల్యమైన శారా యొక్క గర్భమును గూర్చి మనము ఆలోచించము" గా నామకరణం చేద్దాం, ఆ చిన్న వాక్యము బయటకు వెళ్లింది: "శారా యొక్క మృతతుల్యమైన గర్భము" ఇది ఈ దినమునకు చాలా ఎక్కువ విషయము మరియు దేవుని ప్రవక్త సంఘమును పెంతుకోస్తు వద్దకు మరలా తీసుకొని వెళ్లుటకు ప్రయత్నించిన ఈ యొక్క అంత్యకాల సంఘమునకు మాదిరిగానే యున్నది. ఇది మనలో ప్రతీ ఒక్కరికి మేలు చేస్తుంది: దైవిక స్వస్థత కొరకును మరియు సువార్త పొలములో పని చేయుచున్న వారి కొరకును.

మృతతుల్యమైన శారా యొక్క గర్భమును గూర్చి మనము చింతించుట లేదు. గతములో ఒక మనిషి జీవించాడు మరియు అతడెన్నడునూ శారా యొక్క గర్భమును గూర్చి ఆలోచించలేదు. అతడే అబ్రహాము. అలాగే మన తరములో జీవించిన ఒక మనుష్యుడు ఉన్నాడు, అతడు కూడా 20వ శతాబ్దంలో ఉన్న శారా యొక్క మృతతుల్యమైన గర్భమును గూర్చి చింతించలేదు. అతడు 1933 నుండి 1965 వరకు విత్తనములు దారి గుండా విత్తుకుంటూ వెళ్లాడు. తన యొక్క మనసులోనికి వచ్చిన ఏ దర్శనాన్ని గూర్చి కూడా అతడు అవిశ్వాస పడలేదు మరియు దేవుడు ప్రత్యక్ష పరచబడిన దేవుని కుమారులను, పెంతుకోస్తు, మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు ద్వారా వస్తున్నదని పిమ్మట ఎత్తబాటు జరుగక ముందుగానే ఒక సజీవమైన సంఘము ఉత్పత్తి కాబోవుచున్నదని నమ్మియున్నాడు. ఆ ప్రవక్త గారి యొక్క కొటేషన్‌లతో మిమ్ములను విసుగింప చేయవలెనని నా ఉద్దేశము కాదు గాని, ఈ యొక్క కొటేషన్‌లు చాలా అద్భుతమైనవి గనుక చదవండి.

### <u>సంఘములోనికి మరలా శక్తి అవసరం- పది లక్షల మైళ్లు దూరముగా ఉన్నది.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** మన యొక్క విద్య గొప్ప అవరోధముగా ఉన్నది, సువార్తకు విద్య ఎప్పుడూ అవరోధమే. మనకు కావలసినది విద్య కాదు సంఘములో మరలా శక్తిని ప్రదర్శించుటకు మనకు పరిశుద్ధాత్మ యొక్క బల ప్రదర్శన మరియు శక్తి అవసరం... మనము ఇంకా చేరవలసిన దానికి ఒక మిలియన్ మైళ్ల దూరములో ఉన్నాము. మనము ముందుకు కొనసాగుదాం. పెంతుకోస్తు విందు వద్ద ఎచ్చటైతే ఆయనను మనం విడిచిపెట్టియున్నామో. అచ్చటకే వెనుకకు వెళ్దాము. (దీనిని నీవు నమ్ము 60-0402).

శారా యొక్క గర్భము ఎంతగా చావునకు లోనైనదో మరియు బ్రాన్‌హాం గారు తన యొక్క దర్శనాన్ని ఎంతగా కలిగియున్నారో మీరు తెలుసుకొనుటకు ఈ యొక్క ప్రవక్త మాటను నన్ను మీకు చదవనివ్వండి. ఇది శారా యొక్క మృతతుల్యమైన గర్భమును గూర్చి తెలియజేయును, అయినప్పటికీ సహో॥ బ్రాన్‌హాం గారు దేవుని వాక్యాన్ని

ఎత్తిపట్టుకొనుటలోను మరియు ప్రసంగించుటలోను ముందుకే కొనసాగిరి. ఎందుకనగా ఏదో ఒక రోజు ఈ రహదారి అంతమున ఒక సహజాతీతమైన సంఘము ఆవిర్భవించునని ఎరిగియున్నాడు.

<u>ప్రపంచములో మూడులో రెండు వంతుల జనాభా సువార్తను ఇంకా శక్తితో చూడలేదు.</u>

**<u>ప్రవక్త మాట :-</u>**E- 74 కనికరము, మంచితనము. మన యొక్క అవసరమేమనగా సువార్త అనగా పరిశుద్ధాత్మ యొక్క బల ప్రదర్శన మరియు శక్తి... అందుకే ప్రపంచములో 3 భాగాలలో ఇంకా రెండు భాగాలకు సువార్త చేరలేదు. (రెండవ వైపున ఉన్న అంగీ (వస్త్రము) 56-1205).

ఇస్సాకు అను ఒక వాగ్దాన పుత్రుని తెచ్చుటకు అబ్రహాము ప్రయత్నించిన రీతిగా వధువు లోనికి క్రీస్తును ఉత్పత్తి చేయుటకు నేడు మనము సహో॥ బ్రాన్‌హాం గారిని కలిగియున్నాము.

***గలతీ 4:19*** < ***నా పిల్లలారా, క్రీస్తు స్వరూపము మీయందేర్పడు వరకు మీ విషయమై మరల నాకు ప్రసవ వేదన కలుగుచున్నది.*** >

అంత్యకాల వర్తమానములో, సంఘములోనికి క్రీస్తు స్వరూపాన్ని తెచ్చుటకు ఒక ప్రసవ వేదన కలిగియున్నాడు. అనగా సంఘము ఒక ఉజ్జీవమును తీసుకురాబోవునని, పెంతుకోస్తుకు మరలా వెళ్లునని మరియు ఒక సజీవ సంఘముగా ఉండునని. అదియు ప్రపంచము చూడవలెనని ఆశిస్తున్నట్లు అతనికి తెలియును. అన్యులు కూడా దానినే చూడవలెనని ఆశిస్తున్నారు. దీనినే ఆఫ్రికాలోను మరియు భారతదేశములోను మరియు ప్రపంచ వ్యాప్తముగా ఉన్న ప్రజలు చూడవలెనని ఆశిస్తున్నారు. దేవుని యొక్క పిల్లలు రంగము మీదకు రావలెనని మరియు వారు దేవుని యొక్క శక్తితో బయలు పరచబడవలెనని వారు ఎదురుచూస్తూ ఉన్నారు. సహో॥ బ్రాన్‌హాం గారికి దానిని గూర్చి ఒక దర్శనం వచ్చింది. అట్టి సంఘమును ఉత్పత్తి చేయుటకు అతడు తన సువార్త యుద్ధమును కొనసాగించాడు.

<u>భారతదేశమును ఒకటి కదిలిస్తుంది - దేవుని యొక్క నిజశక్తి.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** ఇటీవల మేము ఒక భారతదేశ మిషనరీతో మాట్లాడుచున్నప్పుడు, అచ్చటకు వెళ్లమని దేవుడు నాకు చెప్పియున్నాడు, అచ్చట నేను 3లక్షల ప్రజలను ఒకే సభలో కలిసియున్నాము... గమనించండి అదే వ్యక్తి అతడిలా చెప్పియున్నాడు, "బ్రాన్‌హాం సోదరుడా, భారతదేశములో గల మహమ్మదీయులను మరియు విగ్రహారాధిక ప్రజలును ఉజ్జీవింపజేయునది ఒకే ఒక్కటి, అదేమనగా దేవుని యొక్క నిజమైన శక్తి. అచ్చట దయ్యములు పైకి లేచినపుడు దేవుని యొక్క శక్తి వాటిని అనగద్రొక్కవలసియున్నది. నీవు దేనిని గూర్చి అయితే మాట్లాడుచున్నావో దానిని గూర్చి నిశ్చయత కలిగి ఉండు. (మీరిప్పుడు విశ్వసించుచున్నారా? 52-0817).

అన్య భారతదేశమును కదిలించవలెనంటే ఒకే ఒక్క విషయము అవసరము, అదేమనగా దేవుని యొక్క శక్తి. సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క దర్శనాన్ని మీరు బాగా చూడగలరు. ప్రవక్త యొక్క దర్శనమేమనగా ఒక సహజాతీతమైన సంఘమును ఉత్పత్తి చేయుటయే.

<u>భారతీయులు శక్తిని మరియు బల ప్రదర్శనను చూడవలసియున్నారు.</u>

**<u>ప్రవక్త మాట :-</u>** చూడండి, (నేను దీనిని గౌరవభావంతో చెప్పుచున్నాను) సంఘము చదవటం, వ్రాయటం మరియు లెక్కలు చేయుట. మరియు సువార్త యొక్క మానసిక సంబంధమైన దానిని చేయుట మొదలగు విషయాలు కన్నా ఎక్కువగా ఉత్పత్తి చేయనిచో ఆ భారతీయులందరి పని అయిపోయినట్లే ఆఫ్రికా యొక్క ఆదిమ వాసుల వలె, భారతీయులు కూడా దేవుని యొక్క శక్తిని మరియు ప్రదర్శనను చూడవలసియున్నారు. (ఇశ్రాయేలు మరియు సంఘము 53-0329).

## ప్రవక్త యొక్క మరియు నిజ సేవకుల యొక్క దర్శనము, శక్తి & బలప్రదర్శన

సహో॥ బ్రాన్హాం గారు తన యొక్క జీవితాంతము, ఎవరి పేర్లయితే జీవగ్రంథములో ఉన్నవో ప్రపంచ వ్యాప్తముగా ఉన్న ఆ యొక్క హిందువులు, విగ్రహారాధికులు, భారతీయులు మరియు ఆఫ్రికన్‌లను మార్చుటకు మరియు వారికి ఒక నిజ సంఘమును ఉత్పత్తి చేయుటకు ప్రయత్నించాడు. అతనికి బాగా తెలిసిన విషయమేమనగా దేవుని యొక్క శక్తి మనకు లేనిచో సువార్తను ప్రసంగించ లేము మరియు ప్రజలను ఒప్పింపజేయలేము. మనము ప్రస్తుతము కొద్దిపాటి మాత్రమే చేయగలుగుచున్నాము.

ఒక అతీతమైన సంఘము దేవుని యొక్క శక్తితో కలిగి ఉండుటకు, ప్రపంచానికి సువార్త ప్రకటించుటకు సహో॥ బ్రాన్హాం గారు కలిగియున్న అదే దర్శనాన్ని సహో॥ లాంబర్ట్ గారు కూడా కలిగియున్నారు. మరియు ఇది మన యొక్క దర్శనము కూడా, ఇది ఇచ్చట పాస్టర్ కెన్నీ మఫీ గారి యొక్క దర్శనము కూడా, ఇది నా యొక్క దర్శనము కూడా, కరేబియన్‌లోను మరియు దక్షిణ అమెరికాలోను అనేక మంది సేవకుల యొక్క దర్శనము కూడా.

ఇప్పుడు ఇదే దర్శనమును : సువార్తను పరిశుద్ధాత్మ యొక్క శక్తితోను మరియు బల ప్రదర్శనతోను బోధించుటకు, మరియు అది భారతదేశమునకు, పిలిప్పీన్స్‌కు, ఐరోపాలో చిన్న భాగమునకు, ఆఫ్రికాకు వెళ్ళియున్నది. ఈ దర్శనాన్ని ప్రజలు ఇది వరకు కలిగిలేరు, అయితే ప్రవక్త యొక్క వర్తమానము మరియు ప్రవక్త యొక్క దర్శనము ముందుకు కొనసాగుచున్నందుకు నేను దేవునికి వందనాలు చెల్లిస్తున్నాను. దేవుని యొక్క ప్రవక్త ఆ దర్శనాన్ని సజీవముగా ఉంచాడు.

<u>ప్రజలు ఎక్కువ కాలం వేచివుండలేరు - ఆ యొక్క శక్తి ఆసుపత్రులకు వెళ్ళి, సూచనలు, అద్భుతాలు మరియు ఆశ్చర్య కార్యాలు చేయవలసియున్నది.</u>

**<u>ప్రవక్తమాట :</u>** E - 50 నేననుకొనుచున్నాను, ఈ యొక్క చివరి కొద్ది సంవత్సరములలో ఈ యొక్క మహాగొప్ప ఉజ్జీవము ప్రపంచమును కుదుపు పెట్టిన తరువాత, నేనను కొనుచున్నదేమనగా దేవుని యొక్క పరిశుద్ధులు ప్రతిచోట ఆకాశములో ఉందురు మరియు దేవుని యొక్క శక్తి ఆసుపత్రులకు వెళ్లును మరియు ప్రతి స్థలమునకు వెళ్లును, అప్పుడు మహాగొప్ప సూచనలు మరియు అద్భుతములు మరియు ఆశ్చర్యకార్యములు జరుగును. అయితే ఆయన ప్రజలను ఎక్కువ కాలముగా వేచి ఉంచలేడు (ఆయనను వినండి 62-0711).

అదియే ప్రజలు చేసిరి, వారు సమయానికి ముందుగానే బయటకు పరుగెత్తిరి, ప్రభువు వారిని దీవించే వరకు వారు వేచి ఉండలేక పోవుచున్నారు మరియు ప్రభువు వారిని ఒక నూతన జన్మ అనుభవానికి మంచిది, పిమ్మట ఆయన వారిలోనికి పరిపూర్ణ మానవుని స్వరూపమును పెట్టాలను కొంటున్నాడు. అయితే ఆ యొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపు వచ్చేంత వరకు వారు ఎదురు చూడలేక పోవుచున్నారు. ఇప్పుడు నేను ఒక దానిని నిరూపించుటకు ఇస్తున్నాను

<u>పెంతుకోస్తుకు తిరిగి వెళ్లుట - చలన శక్తి యొక్క ఆవశ్యకత</u>

**<u>ప్రవక్త మాట :</u>** 377-2 ఈ యొక్క కాలము 20వ శతాబ్ధపు మలుపులో ప్రారంభమైనది. ఈ యొక్క కాలములోనే పెంతుకోస్తు వచ్చే నిజ సంఘము ఒక వధువుగా ఉండబోవుచున్నది, చలన శక్తి మరళా వచ్చే అవసరత ఉందని మనకు తెలుసు... అనేక మంది భాషలతో మాట్లాడుట మరియు ఆత్మ యొక్క వరములు ప్రదర్శింపబడుట దానికి సమాధానముగా కన్పిస్తూ ఉన్నది (సంఘకాలముల గ్రంథము-- 10వ అధ్యా॥)

<u>యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. పెంతుకోస్తు యొక్క సంపూర్ణత</u>

**ప్రవక్తమాట** : 379-1 అయితే నిజ విత్తనము గూర్చి ఏమిటి?... దేవుని యొక్క ప్రజలు ఈ కాలపు వర్తమానికుని ద్వారా సత్య వాక్యము ద్వారా సిద్ధమగుచున్నారు. ఆమెలో పెంతుకోస్తు యొక్క సర్వ సంపూర్ణత ఉండబోవుచున్నది, వారెచ్చటైతే ప్రారంభమయ్యారో వారిని అచ్చటకు ఆత్మ, ఆ యొక్క ప్రజలను తీసుకువెళ్తుంది. అదియే ''యెహోవా

ఈలాగు సెలవిచ్చుచున్నాడు''. యోవేలు 2:22-26 (సంఘకాలముల గ్రంథము 10వ అధ్యా॥)

అతడు చెప్పెను, ''అదియే యెహెూవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు'' మేము కల్పనా కథలను వెంబడించుటలేదు. మేము ఒక మనిషి యొక్క తర్జుమాను వెంబడించుట లేదు. మేము దక్షిణము నుండి ఇచ్చటకు వచ్చిన ఒక మనిషిని ఎవరినైతే ప్రభువు ఇచ్చటకు నడిపించారో ఆ మనిషిని వెంబడించుట లేదు, అతడు ఆ యొక్క దర్శనముతో ఆమెరికా సంయుక్త రాష్ట్రములో గల, ఇచ్చట గల న్యూ ఇంగ్లాండుకు దేవుడు అతనిని తెచ్చువరకు, అమెరికా సంయుక్త రాష్ట్రములంతటి గుండా వారాయనను తన్ని వేశారు. మీలో కొంత మందికి మీ భాగ్యమేమిటో మీరెరుగుట లేదు. మీరు మీ యొక్క భాగ్యములను చూడవలసియున్నారు. ఈ యొక్క దర్శనము ప్రవక్త యొక్క హృదయములో ఉన్నది.

<u>ఎవరో ఒకరు ఈ యొక్క దర్శనమును చూచి మరియు పట్టుకొని ముందుకు వెళతారు.</u>

**<u>ప్రవక్తమాట :</u>** E-31 సంఘము పరిశుద్ధాత్మతో నింపబడవలెనని దేవుడు కోరుచున్నాడు. ఆయన ఇచ్చట భూమి మీద ఉన్నప్పుడు చేసిన అవే కార్యములను చేయుటకు అట్టి రకమైన సంఘమును ఆ బోధకుడు అనగా పరిశుద్ధాత్మ దేవుని ముందు ఉంచవలెనని కోరుచున్నాడు... మరియు యేసు చేసిన అదే కార్యములను అదే ఆత్మతో సంఘము చేయబోవుచున్నది; అలా కానిచో ఇది ఎన్నడూ ఎత్తబాటులోనికి వెళ్లజాలదు... సంఘము అదే రీతిగా ఖచ్చితముగా ఉండవలసియున్నది. యేసు ఎల్లప్పుడూ తన తండ్రి యొక్క పనిమీదనే ఉండేవాడు, అలా చేస్తూ అది ఆయన దృష్టికి ఎంతో అనుకూలమని భావించే వాడు... హానోకు దేవునితో 500 సంవత్సరాలు నడిచాడు. మరియు అతడు దేవునిని సంతోష పరిచినట్లుగా సాక్ష్యమును కలిగియున్నాడు మరియు అతడు ఎత్తబడే సంఘమునకు ఒక మాదిరిగా ఉన్నాడు. ఓ, కాని మనము కురచగానే ఉన్నాము. పిమ్మట ఆ బిడ్డ... దేవుడు ఇంకొక బిడ్డను లేపవలసియున్నాడు. మరియు పెంతుకోస్తు వారు దేవుని విషయములో విఫలమైనచో, దేవుడు అబ్రహాముకు ఈ రాళ్ల వలన పిల్లలను పుట్టింపగలడు. దేవుడు దీనిని లూథరన్ నుండి పిలువగలడు, బాప్టిస్టు నుండి, ప్రెస్బిటేరియన్‌ల నుండి, అబ్రహాముకు ఈ రాళ్లవలన పిల్లలను పుట్టింపగలడు. **అయితే ఎవరో ఒకరు ఈ దర్శనమును గ్రహించి మరియు దీనిని ముందుకు తీసుకొని పోతారు.** (ఆయనను వినండి 60-0313).

**<u>ప్రవక్త మాట :</u>** 92-4 దేవుడు ఒక సంఘమును కలిగి ఉండబోవుచున్నాడు... ఓ, ప్రజలు యదార్థముగా మీ హృదయములలో నుండి చేయగలిగినచో మనలో ప్రతి ఒక్కరము దానిని చెప్పగలము, ''నీ మాట ప్రకారము జరుగునుగాక, ప్రభువా'' నిజముగా దీనికి అర్థమున్నది. ఒకరు లేక ఇద్దరు లేక ఎచ్చటో అక్కడ బయట, ఇది ఎవరో ఒక ముందు నిర్ణయములో ఉన్న వ్యక్తిని పట్టుకొనుచున్నది, అది నిజముగా సరియే మరియు సహోదరుడా, అప్పుడు అగ్నిజ్వాలలు కచ్చితముగా ఎగురుట నీవు చూడగలవు (అది నిజము) (పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318సా).

## నూతన ఇంగ్లాండులో ఉజ్జీవం

ఇది ఇచ్చటకు మొదటిగా వచ్చినది మేమేమి చెప్పుచున్నామో సర్వ ప్రపంచమును విననివ్వండి. నూతన ఇంగ్లాండులో ఉజ్జీవము రాబోవుచున్నది! ఇచ్చట గల కనెక్టికట్‌లో ఉన్న ఈ సంఘము దాని కొరకు వరుసలో ఉన్నది మరియు ఆ యొక్క ఉజ్జీవము కేవలము పరిశుద్ధాత్మ కుమ్మరింపు ద్వారా మాత్రమే వస్తుంది. సర్వ ప్రపంచ వ్యాప్తముగా శారా యొక్క గర్భము (అంత్యకాల వధువు అని అర్థము) మృతమైనా నాకనవసరం; ఒక ఉజ్జీవం మాత్రము రాబోవుచున్నది! దేవునికి మహిమ!

<u>న్యూ ఇంగ్లాండులో ప్రారంభము కాబోవుచున్న ఉజ్జీవము.</u>

**<u>ప్రవక్త మాట:-</u>** E-3 మరియు ఈ మార్గము గుండా ఒకప్పుడు ప్రార్థిస్తూయున్నాను, దేవుని కొరకు ప్రజల

యొక్క హృదయాలు మంట కలిగియుండుటకు, ప్రజలకు ఏదో జరగబోవుచున్నదని, అనగా ఆ యొక్క ప్రాచీన కాలపు ఉజ్జీవము నూతన ఇంగ్లాండులో ప్రారంభము కాబోవుచున్నదని.

"ఇది పశ్చిమ కోస్తాలో ప్రయత్నించబడినది, ఇది మధ్య తూర్పులో ప్రయత్నించబడినది, దక్షిణములో ప్రయత్నించబడినది అయితే ప్రయత్నించుటకు ఇదే మనకు చిట్ట చివరి సమయమైయున్నది; నూతన ఇంగ్లాండు. ఇచ్చటే మన యొక్క పూర్వీకులు ప్లెయ్‌మౌత్ బండ మీద మత స్వేచ్ఛ కొరకు దిగియున్నారు..."

"వారు దేవునిని నమ్మిన రీతిగా మనమును నమ్మినచో, వారు ఉన్నట్లుగా మనమును యదార్థముగా ఉన్నచో మరియు ఆయనను వారు గౌరవ భావముతో సేవించినట్లుగా మనమును సేవించినచో, మరలా మనము మరియొక ఉజ్జీవమును చూచెదము. మరియు ఇది న్యూ ఇంగ్లాండులో ప్రారంభము కాబోవుచున్నదని నేను నమ్ముచున్నాను. మనము దీనిని మోసుకొనిపోవుటకు సిద్ధముగా ఉన్నచో దేవుడు దానిని పంపుటకు సిద్ధముగా ఉన్నాడు. (పరీక్షింపబడిన విశ్వాసము వస్తువులను ఉత్పత్తి చేస్తుంది 58-0518).

## ఏది ఏమైనప్పటికీ, దేవుడు పునరుద్ధరించును.

**ప్రవక్త మాట :-** 69-4 దేవుడు చెప్పెను, " నేను దానిని పునరుద్ధరించెదను. వారెంతగా దానిని వ్యవస్థీకరించినప్పటికీ, వారెంతగా దీనిని చేసినప్పటికీ, దానిని లేక ఇంకొక దానిని, నేను దీనిని పునరుద్ధరించెదను" అది దీనిని పరిష్కరిస్తుంది. సమస్త నవ్వులు, ఎగతాళి చేయటం, పరిహాసం చేయటం, పరిశుద్ధ బండ రాళ్లని పిలవటం, బుద్ధిలేనిదిగా మాట్లాడటం, ప్రతీది నీవు కోరుకొనుచున్నావు, అయితే దేవుడు ఇలా చెప్పుచున్నాడు "నేను పునరుద్ధరించెదను, ప్రభువు చెప్పుచున్నాడు."

"ఆయన యేసుని సమాధిలో మూడు దినాల తరువాత, మూడు భాగాలు తరువాత, మూడు స్థలాల తరువాత, ఆయన సంఘమును దాని యొక్క సంపూర్ణతకు మరియు శక్తికి మరలా లేపును." నేను పునరుద్ధరించెదనని ప్రభువు చెప్పుచున్నాడు. (ఆ వధువు వృక్షము యొక్క పునరుద్ధరణ 62-0422).

కావున మృతతుల్యమైన శారా యొక్క గర్భమును గూర్చి మనము ఆలోచించుట లేదు. ఈ యొక్క వర్తమానమును వెంబడించుచున్న మిశ్రిత జనాంగము ఎంతటి చచ్చిన స్థితిలో ఉన్నారో నాకు అనవసరం, మేము దానిని ఆలోచించుట లేదు. అది దేవుని యొక్క వాగ్దానముతో మరియు పరిశుద్ధాత్మ కుమ్మరింపుతో ఎట్టి మార్పును ఉండదు. అది ఎత్తబాటు వాగ్దానము తోను లేక నూతన ఇంగ్లాండులో రాబోవుచున్న వాగ్దానముతోను దానికి ఏ సంబంధము లేదు. లేదు! ప్రభువు దీనిని వాగ్దానము చేసియున్నాడు, గనుక దీనిని చేయుటకు ఆయన శక్తి గలవాడు. సంవత్సరముల తరబడి నేను చూస్తున్నదేమనగా, మేము విశ్వాసములో బలము పొందుకొనుచునేయున్నాము. ఆ యొక్క గ్రహింప శక్తిని ఎంత మంది పొందుకొని యున్నారో నాకు తెలియదు గాని నేను నమ్ముచున్నదేమనగా, సంఘము, ఎచ్చటైతే ఆ యొక్క వాగ్దానాన్ని ఎత్తిపట్టుకొనుచున్నారో వారంతా విశ్వాసములో బలము పొందుకొనుచున్నారు. మేము బలహీనులమగుచున్నట్లుగా ఎవరైనా చూచినచో, వారు తప్పైయున్నారు.

ప్రియులారా, గతములో ఎన్నడూ వినని గొప్ప విషయములను నేడు మనము వినియున్నాము. గతములో ఎన్నడూ లేని విధముగా ప్రభువు యొక్క ఆత్మ మన మధ్య ఇప్పుడు కొంత పరిమాణము చొప్పున నివసించుచున్నది. సంఘములో ఏదో ఒక అభ్యంతరము వచ్చినప్పుడు, అది సహాయము చేయుచున్నది. మీకు ప్రసంగించిన కొంత మంది గొప్ప సేవకుల దినాలలో దేవుని యొక్క ఆత్మ మూడు నెలలుగా విడిచి వెళ్లిపోయినది. అయితే ఇచ్చట ఇప్పుడు, ఆత్మ యొక్క నిరంతర ప్రవాహము కొనసాగుచున్నది. **పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును మనము సమీపిస్తున్నామని నేను నమ్ముచున్నాను.**

అబ్రహాము దాని కొరకు వేచియున్నాడు మరియు వేచియున్నాడు మరియు వేచియున్నాడు అయితే అది

జరిగినట్లుగా కన్పించలేదు గాని, అది ఒక రోజున జరిగినది. మనము కూడా ఇచ్చట వేచియున్నాము, వేచియున్నాము మరియు వేచియున్నాము. అది ఖచ్చితముగా జరుగుతుంది. మనలో ఉన్న ప్రతీ ఒక్కరము అది నాకొరకే అని నమ్మవలసియున్నాము.

శారా యొక్క మృతతుల్యమైన గర్భమును గూర్చి మనము చింతించుట లేదు. ఒక విశ్వాసిగా నీవు ఏ స్థితిలో ఉన్నప్పటికీ దానిని గూర్చి చింతించకు, నీ ప్రాణము యొక్క మృతతుల్యమైన స్థితిని లెక్కించకు. నీవు చేయవలసినదంతా ఏమనగా, ముందుకు కొనసాగుచూ మరియు దేవుని యొక్క వాక్యముతో నడువుము. **మారు మనస్సు పొందుము, ప్రార్థించుము, ఉపవాసము చేయుము లోకములోనికి తిరిగి వెళ్ళిపోవడానికి ఎన్నడూ ఆలోచించకుము.** నీ యొక్క శరీరములో అనారోగ్యమున్నచో, శారా యొక్క శరీరమును ప్రభువు మార్చగలిగినచో నీ యొక్క శరీరమును కూడా ఆయన మార్చగలడని నేను నమ్ముచున్నాను.

దేవుడు ఆ ముసలి స్త్రీని తీసుకొని, ఒక యవ్వన స్త్రీగా మార్చగలిగినచో ప్రభువు ముందు క్యాన్సర్ అనేది ఏమీ కాదని నేను నమ్ముచున్నాను. **ప్రభువు ముందు తలనొప్పి అనేది ఏమీ కాదు అని నేను నమ్ముచూ ఉన్నాను, కీళ్ల వాతము అనేది ప్రభువు ముందు ఏమీ కాదు, షుగరు వ్యాధి ప్రభువు ముందు ఏమీ కాదు,** ఆయన నీ నుండి ఆశిస్తున్నదేమనగా నీవాయనను నమ్మవలెనని. విశ్వాసములో బలముగా ఉండు.

దైవిక స్వస్థతను మనము నమ్ముటకు ప్రభువు మన యొక్క వీపులను గోడకు ఆనిస్తాడు మరియు, ఇది ఇప్పుడు ఖచ్చితముగా జరుగుచున్నది. సంఘము ఆయన వైపుగా దైవిక స్వస్థత కొరకు చూచు లాగున ఆయన మనలను అటువంటి స్థలములోనికి నెట్టుతాడు మరియు ఇప్పుడే మనము దానిని ప్రారంభించుట మంచిది. సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పినదేమనగా, చేతులుంచి స్వస్థపరిచే దినాల కన్నా మనమెంతో ఎక్కువైన స్థితిలో ఉండవలసియున్నాము.

## <u>మనము ఒక ఉన్నతమైన స్థాయిలో ఉండవలసియున్నాము</u>

**<u>ప్రవక్తమాట :</u>** E-19 యాయిరు ఇలా చెప్పెను "దయతో వచ్చి నా కుమార్తె మీద చేతులుంచుము, అప్పుడు ఆమె బాగుపడును" యూదులైతే ఎల్లప్పుడూ చేతులుంచుట గూర్చి నమ్ముతారు... అయితే అన్యులను గూర్చి గమనించండి అది అలాకాదు. "నీవు నా ఇంటికి వచ్చుటకు నేను పాత్రుడను కాను. కేవలం మాట మాత్రము సెలవిమ్ము, నీ దాసుడు బాగుపడును" మరియు ఆయన (యేసుక్రీస్తు) చుట్టూ తిరిగి ఇలా చెప్పెను, "ఇశ్రాయేలులోనైనా నేను ఇంతటి విశ్వాసమును ఎక్కడా చూడలేదు" అది అచ్చటనున్నది. మనము దానికన్ననూ ఉన్నతమైన స్థితిలో ఉండవలసియున్నాము... అన్యజనులు యొక్క పద్ధతేమనగా, కేవలం మాటను నమ్ముటయే (శాబా దేశపు రాణి 60-0710)

"మాట మాత్రము సెలవిమ్ము నా దాసుడు బాగుపడును" అనేటటువంటి అన్యజనుల విశ్వాసమునకు మనము ఎదగవలసియున్నాము మన మెందుకు ముందుకు వెళ్లరాదు? మీకు మీరుగా అటువంటి దిశగా వెళ్లి, "ప్రభువా, నేను ఇప్పుడు నా యొక్క కుర్చీలోనే ఉంటుండగా నేను బాగుపడెదనని నమ్ముచున్నాను" అని నీవెందుకు చెప్పకూడదు. దానిని నేను అంగీకరిస్తున్నాను, దానిని నేను నమ్ముచున్నాను మరియు అచ్చటకు వెళ్లుటకు కొనసాగుము.

## <u>సరియైన మానసిక వైఖరి దానిని జరిగేటట్లుగా చేస్తుంది</u>

**<u>ప్రవక్తమాట :</u>** E-30 దేవుని యొక్క దైవిక ప్రతి వాగ్దానమువైపుగా నీ యొక్క సరియైన మానసిక, వైఖరి, దానిని నెరవేర్చేటట్లుగా చేస్తుంది. (దైవిక స్వస్థత యొక్క నియమములు 51-0923)

నీవు కొనసాగిస్తూనే ఉండవలసియున్నావు, నీవు తట్టుచూనే ఉండవలసియున్నావు. నీవు ఒక సరియైన వైఖరిని కలిగి ఉండాలి. అనగా ప్రతి దాని కొరకు విశ్వాసములను ప్రయోగించి, నీవు స్వస్థత కొరకు ప్రయోగించే విశ్వాసమే, నీ యొక్క రక్షణ కొరకు కూడా ప్రయోగించవలెను. నీవు ఏ విధమైన లోపాలు మరియు అపజయాలు

కలిగియున్న అనవసరము గాని, నీవు కేవలం నమ్మవలసియున్నావు "ప్రభువా నేను రక్షింపబడగలను".

***మార్కు 16:15-16 <మరియు మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును నమ్మని వానికి శిక్ష విధింపబడును >.***

"నేను రక్షింపబడలేను, నేను దానిని చేయలేను, అని నీవు కూర్చొని అవిశ్వాసముతో ఆలోచించినచో జరుగదు. చూడు నాకెన్ని లోపాలున్నవో" అలాగైతే నీవు నశించిపోతావు-- అది చాలా సామాన్యమైనది. నీవు నిజముగా ప్రభువుని సేవించాలనుకున్నచో మరియు ఎత్తబాటులోనికి వెళ్ళాలనుకున్నచో, నీవు కొన్ని లోపాలతో పోరాడవలసి యున్నావు, అయితే , "ప్రభువా, ఏమి జరిగినా నేను పట్టించుకోను, నేను రక్షించబడతానని నేను నమ్ముచున్నాను. నేను దేవుని బిడ్డనని నేను నమ్ముచున్నాను" అనే విశ్వాసమును నీవు కొనసాగించ వలసియున్నావు. **ఇప్పుడు ఆ విశ్వాసమే నిన్ను రక్షిస్తుంది.** ఇది అద్భుతము కాదా? నిశ్చయంగా, రక్షణ ప్రణాళిక అనేది ఒక అద్భుతము! నీ యొక్క రోగాలను గూర్చి ఎన్నడూ పట్టించుకోవద్దు, నీవు కలిగియున్న నీ యొక్క ఏ సమస్యను కూడా పట్టించుకోవద్దు, నీవు విశ్వాసములో బలముగా కొనసాగ వలసియున్నావు.

## బ్రాన్హాం - వాగ్దానము - చేయబడిన కుమ్మరింపు విషయములో విశ్వాస వీరుడు

సహో॥ బ్రాన్హాం గారు నేడు అబ్రహాము వలెనున్నారు. అబ్రహాము గతములో ఒక వాగ్దానమును కలిగియున్నాడు. దేవుని యొక్క ప్రవక్త కూడా అబ్రహాము వలె ఒక వాగ్దానమును కలిగియున్నాడు. నేడు సహో॥ బ్రాన్హాం గారు ఒక గొప్ప విశ్వాసపు మనిషి. చాలా సంవత్సరాల క్రితము రంగము మీదకి రాబోవుచున్న ఒక మహాగొప్ప సంఘమును గూర్చిన వాగ్దానము మరియు ఎత్తబాటు కొరకు సిద్ధపడే క్రమములో ప్రజలు పెంతుకోస్తుకు మరలా వెళ్లవలసి యున్నారు, అనే వాగ్దానములు సహో॥ బ్రాన్హాం గారికివ్వబడినవి. ఈ యొక్క వాగ్దానాలన్నియు అనగా దేవుని కుమారుల ప్రత్యక్షత, కడవరి వర్షము, పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు, ఒక అతీతమైన సంఘము మొదలగు వాగ్దానములన్నియు పరిశుద్ధ గ్రంథములో ఉన్నట్లుగా దేవుని ప్రవక్త బాగా గుర్తెరిగాడు మరియు **ఈ వాగ్దానములన్నియు నెరవేరాలంటే వీటన్నింటి కన్నా ముందుగా పరిశుద్ధాత్మ యొక్క మరియొక కుమ్మరింపు అనే వాగ్దానము నెరవేరవలసి యున్నది** అని అతడు గ్రహించాడు.

దేవుని ప్రవక్త యొక్క పని మోషే యొక్క పనివలె ఉన్నది. మోషే ఒక పనిని కలిగియున్నాడు-- వారిని ఐగుప్తు దేశములో నుండి బయటకు తీసుకొనివచ్చుట మరియు వాగ్దాన దేశము లోనికి తీసుకుపోవుట, ఐగుప్తు దేశము నుండి వారిని వాగ్దానదేశమునకు తీసుకొని పోవుటకు 40 సంవత్సరములు పట్టినది. అది ఎందుకు అంత ఆలస్యమైనదో మీకు తెలుసా? ఇది ప్రజలు యొక్క అవిశ్వాసమే, తద్వారా వారు ఆ దేశమునకు బయట నుండి సంచరిస్తూ 40 దినాలు తిరిగేటట్లుగా జరిగినది.

ఇప్పుడు అదే విషయము వర్తమానము మరియు నేడు వర్తమానికులకు మరియు ఆయనను వినిన ప్రజలకు అన్వయించవచ్చు. సహో॥ బ్రాన్హాం గారు తన మనసులో ఒక దర్శనముతో వచ్చిరి. పిల్లల యొక్క హృదయాలను తండ్రుల వైపునకు త్రిప్పుటకు ఆయన ఒక వాగ్దానముతో వచ్చాడు. నీవు దేనినైనా కోల్పోయినచో ఆ యొక్క విషయములను పట్టుకొని యుండు అని చెప్పబడినది : సహో॥ బ్రాన్హాం గారి యొక్క విధి ఏమనగా పిల్లల యొక్క హృదయాలను తండ్రులపైపు త్రిప్పుట, దాని యొక్క అర్థమేమనగా, ప్రజలును మరలా పెంతుకోస్తుకు తీసుకొని వెళ్లుట. అదియే మలాకీ 4:5-6 యొక్క విధి. సహో॥ బ్రాన్హాం గారు ప్రజలను పెంతుకోస్తుకు తిరిగి తీసుకొని వెళ్లుటకు పంపించబడ్డారు. అని చూపించు లేఖనము అది.

### <u>పెంతుకోస్తుకు విశ్వాసమును పునరుద్ధరించుట</u>

**<u>ప్రవక్తమాట :</u>** E-55 మలాకీ 4 ప్రకారముగా తండ్రుల యొక్క విశ్వాసమును పిల్లలవైపుగా పునరుద్ధరించే

వర్తమానము ఇది, అయితే నిజ సంఘము క్రీ.శ 33వ సంవత్సరములో పెంతుకోస్తు దినమున యెరూషలేములో ప్రారంభమైనది. అచ్చటకే మనము మరళా వెళ్లవలసియున్నది. నేను అచ్చటికి వెళ్లుటకు ప్రయత్నించుచున్నాను. అయితే ఆ యొక్క క్రీస్తు విరోధి యొక్క కదలికను చూడండి, ఆ యొక్క నిజ దేవుని యొక్క ఆత్మ వారిని మరళా నిజ విశ్వాసమునకు వెనుకకు తీసుకు వెళ్లుచుండగా క్రీస్తు విరోధి కూడా కదులుటకు ప్రయత్నించుచున్నాడు? (అస్పష్టమైన ధ్వని 62-0714)

## హృదయాలను తిరిగి పెంతుకోస్తుకు మరల్చుట

**ప్రవక్త మాట :** 363 సంఘము ముందు ఉంచబడిన చిట్టచివరి విషయమేమనగా... ప్రకటన గ్రంథము 3వ అధ్యాయములో ఉన్నట్లుగా లవొదికయ సంఘకాలము కొరకు ఒక వర్తమానికుడు బయటకు వచ్చును. అతడు ఆ ప్రారంభపు లవొదికయ సంఘకాలము కొరకు ఒక వర్తమానికుడు బయటకు వచ్చును. అతడు ఆ ప్రారంభపు తండ్రుల యొక్క హృదయములను త్రిప్పును, వారు దేనినైతే కలిగి ఉండెదమని హక్కును ప్రకటిస్తున్నారో ఆ నిరంతర పెంతుకోస్తు వైపుకు త్రిప్పును (పరిపూర్ణ విశ్వాసము 61-1119)

ఇప్పుడు అది ఒక ఈలవలె స్పష్టముగానున్నది మరియు అతని యొక్క మాటను వినిన తరువాత ఏ విధమైన సందేహముగాని భయము గాని లేవు. అబ్రహాము, శారా ద్వారా ఒక కుమారుడ్ని పొందుకొనబోవుచున్నాడు అని వాగ్దానము ఎలాగైతే పొందుకొని యున్నాడో, బ్రాన్హాం గారు కూడా దేవుని యొక్క వాగ్దానమును పొందుకొనునని అతడు బోధించాడు.

వారు యౌవ్వన ప్రజలు, శారా ఒక అందమైన స్త్రీ ఆ యొక్క దేశములోని ఆమె ఒక సుందరమైన స్త్రీ గనుకనే ఒక రాజు ఆమెను కావాలని కోరుకున్నాడు. అబ్రహాము తన యొక్క భార్యను రక్షించుకొనేందుకు గాను అబద్ధమాడవలసి వచ్చింది. ఆమె అందమైనది అయితే గొడ్రాలుగా ఉన్నది. ఆమె అందమైనది గాని ఫలించనిది. ఆమె ఒక కుమారుని కనబోవుచున్నదనే వాగ్దానాన్ని అబ్రహాము వినియున్నాడు.

సహో॥ బ్రాన్హాం గారు కూడా అదే విషయమును తన యొక్క హృదయములో ఎరిగియున్నాడు. అదేమనగా ఎత్తబాటుకు ముందుగా రంగము మీదకి ఒక అతీతమైన సంఘము రాబోవుచున్నదని. అబ్రహాము దాని కొరకు ఎదురు చూచిన రీతిగానే ఈ రాబోవుచున్న సంఘము దానికి మాదిరిగాయున్నది.

మీ యొక్క కాపరి ఇస్సాకు గూర్చి, బోధించినప్పుడు, అతడు చెప్పెను, "మనము ఇస్సాకును చూచినప్పుడు, మనము నవ్వుచూ పాటలు పాడెదము" ఇంకొక మాటలో మీకు చెప్పాలంటే, "మీరు ఆ యొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపు వచ్చినపుడు మీరు నవ్వుచూ పాటలు పాడెదరు. ప్రియులారా, ఇచ్చట అతడు వాస్తవముగా ఆ యొక్క దర్శనాన్ని కాపాడు కొనవలసియున్నది. ఇప్పుడు దీనిని మనము అభినందించగలము.

అబ్రహాము సహనము వహించిన రీతిగానే, ఇచ్చట ఈ యొక్క అంత్యకాలములో సహో॥ బ్రాన్హాం గారు కూడా సహనాన్ని పాటించారు. అతడు తన యొక్క అన్ని 1150 వర్తమానాలలో కూడా దానిని బాగా గుర్తెరిగారు అనగా సంఘము ఇంకా అప్పటికి పెంతుకోస్తు వద్దకు తిరిగి వెళ్లలేదని ఎరిగియున్నాడు. వారు దానిని ఎచ్చటనూ కూడా పొందుకొనలేదని అతడు బాగా గుర్తెరిగాడు.

## సంఘము సిద్ధమైపోయినదని ప్రవక్త తలంచాడు

వెనుక అచ్చట అబ్రహాము ఎంత ఎక్కువగా విత్తనము విత్తితే, శారా అంత ఎక్కువగా పొందుకొనుచు చెడ్డ రూపములోను మరియు స్థితిలోను ఉండేది అయితే అబ్రహాము ఫలవంతుడుగా ఉన్నప్పటికి (మీకు గుర్తున్నదా, అబ్రహాము వెళ్లి హాగరుతో కలసి ఒక కుమారుని కన్నాడు గదా) కావున సమస్య అబ్రహాములో లేదుగాని శారాతో ఉన్నది, అదే రీతిగా సహో॥ బ్రాన్హాం గారి పరిచర్యలో తప్పిదము లేదు. అతడు ఫలవంతమైన వ్యక్తిగా నిరూపించుకున్నాడు

: అతడు సూచనలు కలిగి యున్నాడు, అతడు అద్భుతములు కలిగియున్నాడు, అతడు ఆశ్చర్యకార్యములు కలిగియున్నాడు, అతడు ప్రపంచము చుట్టూ 7 సార్లు తిరిగాడు, మనుష్యులు అతని ముందు శవాలుగా పడిపోయారు.

అతడు ఫలవంతుడే గాని సమస్య శారా యొక్క మృతతుల్యమైన గర్భముతో ఉన్నది. అయితే దానికి కూడా ఒక ఉద్దేశ్యమున్నది. ఒకవేళ శారా గొడ్రాలుగా ఉండనిచో ఒక చెడ్డవిత్తనమైన ఇష్మాయేలు, ఆమె ద్వారా వచ్చియుండునేమో. కావున ఆ చెడ్డ విత్తనమైన ఇష్మాయేలు హాగరు ద్వారా బయటకు రావలసియున్నాడు, కావున సమస్తమును మేలుకలుగుటకై జరుగుచున్నదని మీరు చూచారా!

<u>భౌతికమైన & ఆత్మ సంబంధమైన సంఘము- రెండు కాలాల ప్రజలు అనే నిబంధనలు.</u>

<u>ప్రవక్త మాట :-</u> 58 ఇచ్చట ఆ విత్తనము ప్రారంభమైనది, పిమ్మట ఆ వాగ్దానము మెల్లగా సందేహించబడినది... దాసి యొక్క బిడ్డ స్వతంత్రురాలు యొక్క పిల్లలతో వారసత్వమును అనుభవించలేదు, ఎందుచేతననగా వారు రెండు విభిన్నమైన తరగతులు... అచ్చటే నేడు సమస్య ఉన్నది, పక్షిరాజుతో కలిసి సంఘశాఖ యొక్క కోడిపిల్లలు నమ్మేటట్లుగా మీరు చెయ్యలేరు... మీరు కలిసి వారసులుకానేరరు... ఇది ఇష్మాయేలుతో వారసత్వముగా ఉండజాలదు, దాసిరాలు యొక్క విత్తనము-- వారి అవిశ్వాస మూలముగా దేవుడు దానిని చేయగలడని శారా కూడా దేవుని యొక్క వాక్యమును సందేహించినది. గమనించండి, అబ్రహాము... దీనిని సందేహపడలేదు... అలాగే భౌతికమైన విత్తనము కూడా ఆత్మ సంబంధమైన దానితో వారసత్వము పొందనేరదు. ఇష్మాయేలు యొక్క పిల్లలు ఇస్సాకు యొక్క పిల్లలతో వారసులు కానేరరు మరియు భౌతికమైన వారు ఆత్మీయులతో వారసులు కానేరరు.

సంఘం భౌతికమైనది, సంఘం ఆత్మ సంబంధమైనది... భౌతికమైన సంఘమున్నది, దానికి ఈ స్త్రీలు మాదిరిగా ఉన్నారు మరియు ఆత్మ సంబంధమైన సంఘము కూడా ఉన్నది. కావున భౌతికమైన సంఘము మరియు ఆత్మ సంబంధమైన సంఘము కలిసి వారసత్వము పొందనేరరు. వారు రెండు విభిన్నమైన, <u>వేరువేరు కాలాలు,</u> రెండు విభిన్నమైన <u>వేరు వేరు ప్రజలు,</u> రెండు విభిన్నమైన <u>వేరు వేరు నిబంధనలు</u> క్రింద ఉన్నారు... కావున వారు కలసికట్టుగా వారసులు కానేరరు. వారు కలిసి కట్టుగా ఎత్తబాటులోనికి కూడా వెళ్లరు. (విత్తనం తొక్కతో వారసురాలు కానేరదు 65-0218).

సహో॥ బ్రాన్‌హాం గారు విత్తనాన్ని విత్తారు. అయితే ఇదియే వధువు అని ఒక సారి ఆయన అనుకున్నారు. అదియే నిజ సంఘము అని అనుకున్నాడు. "సంఘము ఇది వరకే ముద్రించబడియున్నది, అది వెళ్లిపోవుటకు సిద్ధముగా ఉన్నది, కావున ఇంకా జరుగుటకు మిగిలిపోయిన ఒకే ఒక విషయం ఎత్తబాటు" అని అతడు కొన్ని కొటేషన్స్‌లోను మరియు వివరణలోను చెప్పుట మీరు చూచెదరు. సంఘముతో సమస్తమును సరిగానే యున్నది అని ప్రవక్త వాస్తవముగా భావించాడు, ఎందుచేతననగా అతడు బోధించే గొప్ప వర్తమానము వలన.

అబ్రహాము ఎంత ఎక్కువగా విత్తనము విత్తుతుంటే, ముసలి శారా దానిని పొందుకున్నది. ఆమె ఆ శిశువుని కనుటకు సమయము వచ్చినప్పుడు ఆమె ఒక యవ్వన స్త్రీగా సంపూర్తి వికాసములోనేయున్నది; అయితే పిమ్మట ఏమి జరిగినది? ఒక దినాన ఆమె యొక్క పాలిచ్చే నరాలు ఎండిపోయినవి, పిమ్మట కొన్ని సంవత్సరాలు గతించినవి. ఆమె తన యొక్క ఋతుస్రావ క్రమము ఆగిపోయే స్థితికి వెళ్లినది, అనగా దానితో ఆమె యొక్క జీవిత కాలము అయిపోయినది.

ఇప్పుడు ఆ స్త్రీ నవ్వుటకు చాలా కారణములున్నవి, కావున ఆమెను గద్దించవద్దు. ఆమె కొద్ది బలహీన పడినది. ఒక శిశువును కనుటకు ప్రసవ నొప్పులను కూడా తాను భరించలేదని ఆమెకు బాగా తెలుసు. కావున ఆమె నవ్వి మరియు ఇలా చెప్పినది, "ఒక ముసలి స్త్రీనైన నేను ఒక శిశువును కనుచున్నానా-- నా ప్రభువుతో సంతోషముండును గాక?" ప్రభువు ఆమె మాటలు విని గుడారము వైపు తిరిగి ఇలా చెప్పెను," " శారా నవ్వనేల?" శారా ఇలా చెప్పినది, "నేను నవ్వలేదు" ఆమె భయపడినది, ఆయన చెప్పెను, "నీవు నిజంగా నవ్వితివనెను" ఆమె యొక్క అవిశ్వాసములో

కూడా ప్రభువు ఆమెకు కనికరము చూపెను.

## మిశ్రిత జనాంగము- బ్రాన్‌హాం యొక్క అనుచరులు గొడ్రాలుగా ఉన్నారు- శారా యొక్క గర్భము వలె చచ్చిన స్థితిలో ఉన్నారు.

నేడు కూడా మనము ఒక శారాను కలిగియున్నాము. సహో॥ బ్రాన్‌హాం గారు తన పరిచర్య ప్రారంభం నుండి శారాను కలిగియున్నాడు (ఆత్మీయముగా అతని అనుచరులు అని అర్థము) మరియు అతడు ఒక అతీతమైన సంఘమును ఉత్పత్తి చేయుటకు సువార్తను ప్రసంగిస్తూనే ఉండేవాడు మరియు ఆమెను (అనుచరులను) పెంతుకోస్తు వద్దకు మరలా తీసుకొని వెళ్లుటకు ప్రయత్నించాడు. సహో॥ బ్రాన్‌హాం గారు ఎంత ఎక్కువగా బోధిస్తుంటే, సంఘము అంత ఎక్కువగా దిగజారిపోయినది. స్నేహితులారా, ప్రవక్త వెళ్లిపోయిన తరువాత నుండి వారు (వర్తమాన అనుచరులు) నేడు ఇంకా నీచమైన స్థితిలోనికి దిగజారిపోయారు. భిన్నమైన బోధనలు సంఘములోనికి వరదవలె వచ్చినవి. నేను దీనిని సమస్త ప్రపంచానికి చెప్పుచున్నాను! మలాకీ 4:5-6 యొక్క ('మిశ్రిత జనాంగము') అనుచరులు ప్రపంచ వ్యాప్తముగా శక్తిలేని వారుగా ఉన్నారు.

వారు పైకి తెచ్చుటకు ప్రయత్నించుచున్న అన్ని అద్భుతాలు మరియు వారి యొక్క తయారు చేసుకున్న విశ్వాసము మరియు ఆఫ్రికాలోను మరియు భారతదేశములోను మిగతా స్థలాలలోను వారి ద్వారా గొప్ప గొప్ప అద్భుతాలు జరుగుచున్నవి అని ప్రకటించుకొనుచున్నవన్నీ అబద్ధాలే. సర్వ ప్రపంచ **వ్యాప్తముగా** ప్రస్తుతము **జరుగుచున్న అనేక అద్భుతాలలో చాలా వరకు అబద్ధపు సూచనలు మరియు అబద్ధపు అద్భుతాలు.** పరిశుద్ధ గ్రంథము అట్టి వాటిని గూర్చి ముందే చెప్పినది.

ఇప్పుడు నేను దానిని బాగా లంగరువేయవలెనని కోరుచున్నాను. మలాకీ 4 యొక్క విశ్వాసులు మరియు మిశ్రిత జనాంగము అనగా సంఘశాఖల నుండి బయటకు వచ్చిన వారంతా మృతతుల్యమైన శారా గర్భము వలె ఉన్నారు. ఈ వర్తమానమును వెంబడించుచున్న ప్రజలు పెంతుకోస్తు వారి కన్నా నీచమైన వస్త్రాలలో ఉన్నారు. ఇప్పుడు వీరు, వీరి యొక్క జుత్తును కత్తిరించుకొని మరియు ఎత్తుమడాల చెప్పులు కూడా ధరిస్తున్నారు. కొంత మంది పెదాలకు రంగులు పూసుకుని, అది సరియే అని చెప్పుచున్నారు.

వారిలో అనేకమంది ఆటల స్థలములో (Sports field) ఉన్నారు. వారు నీచమైన సన్నని నార వస్త్రాలు ధరిస్తున్నారు, అది వారికి ఒక హుందాగా ఉన్నదంట.

ఆ పద్ధతి అనేది అమెరికా దేశం నుండి వెస్టిండీస్‌కు 1960వ సంవత్సరములో వచ్చినది. అప్పట్లో రక్షింపబడని స్త్రీలు కూడా అట్టి సన్నని వస్త్రాలను ధరించే స్త్రీలను ఖండించేవారు. ఆ యొక్క MERMAID TYPE DRESS విధానము ప్రస్తుతము ప్రపంచములో వర్తమాన విశ్వాసులంతా అనుసరిస్తున్నారు.

ఇప్పుడు శారా నిజముగానే వృద్ధురాలైనది మరియు ఆమె యొక్క పాల నరాలు ఎండిపోయినవి, ఆమె తన యొక్క ఋతుస్రావ క్రమము నిలిచిపోయిన స్థితితోనే ఉన్నది-- నేను ఆత్మీయముగా మాట్లాడుచున్నాను. మాలాకీ 4 యొక్క విశ్వాసులు యొక్క స్థితి ప్రస్తుతము చాలా భయంకరంగా ఉన్నది. ప్రతీ ప్రవక్తలు లేచారు. 8వ వర్తమానికులు అనుకొనుచు, అనేక మంది వ్యభిచారులు, జారులు, అబద్ధికులు మరియు దొంగలు వేదిక వెనకాల ఉన్నారు. ప్రసంగిస్తున్నారు. అదియే మృతతుల్యమైన శారా యొక్క గర్భమునకు నేడు మాదిరిగా ఉన్నది.

## ఒక అతీతమైన సంఘమును ఉత్పత్తి చేయటలో ప్రవక్త విఫలమయ్యాడు - దేవుడు కారణాన్ని కూడా చెప్పాడు

సహో॥ బ్రాన్హాం గారు అని పిలువబడే గొప్ప మనిషిని వారు కలిగియున్నారు. ఈ యొక్క అతీతమైన

సంఘమును ఉత్పత్తి చేయుటకు, ఆ యొక్క దర్శనముతో అతడు దేవుని యొక్క వాక్యమును బోధించాడు. సువార్తను వారికి చెప్పుటకు ఎన్నడూ ఆగిపోలేదు. సహో॥ బ్రాన్హాం అన్నిరకాలైన విషయాలను ప్రయత్నించాడు. అతడు ప్రార్థించాడు, ఉపవాసము చేశాడు మరియు దేవుని యొక్క వాక్యాన్ని బోధించాడు. అతడు విశ్వాసము ద్వారా ప్రజల మధ్య మూడవ లాగుడును ప్రయోగించుటకు ప్రయత్నించాడు, అతడు గదిలోనికి వెళ్లుచుండగా. పిమ్మట ఆ మార్గములో ఏదో ఒకటి జరిగినది. 1962లో సహో॥ బ్రాన్హాం గారు జరిగిన ఒక దానికి ఎంతో ఆశ్చర్యపోయాడు. "నేను దేవుని యొక్క వాక్యాన్ని బోధించియున్నాను. ప్రభువా, అట్టి అతీతమైన సంఘము రంగము మీదకి ఎందుకురాలేకపోయినది?" ప్రభువు ఆయన యొక్క ప్రవక్తతో మాట్లాడాడు మరియు ఉజ్జీవం ఇక అయిపోయినది అని చెప్పాడు. అతని పరిచర్యలో, ఉజ్జీవం ఒక అతీతమైన సంఘమును ఉత్పత్తి చేయలేకపోయే సరికి, సహో॥ బ్రాన్హాం గారు ఇలా చెప్పారు.

### <u>ఉజ్జీవము విజయవంతమైనది - కంపు కొట్టిన సంఘ సభ్యుల గుంపు</u>

<u>**ప్రవక్తమాట :**</u> 142-143 ఆ యొక్క మురికి, చచ్చిన మనిషి మాత్రమే తన యొక్క విజయము గూర్చి, 40 సంవత్సరములు తర్ఫీదును గూర్చి తన వ్రేలును ఎత్తి చూపిస్తాడు; ఒక కంపుకొట్టిన ఐగుప్తీయుడు అచ్చట ఉన్నాడు, కుళ్లిన మరియు మృతతుల్యమైన వ్యక్తి.

"ఈ రాత్రి కూడా ఆ రీతిగానే ఉన్నది. మనము చూపించగలిగిన విషయమేమనగా ఈ యొక్క ఉజ్జీవము గతించిపోయినది, ఇది అలా పిలువబడినది, కంపు కొట్టిన సంఘ సభ్యులు దేవుని గూర్చి వారికేమియు తెలియదు. ఒక మహారోత కలిగిన వ్యక్తులు ఐగుప్తు రాత్రి గూర్చి తెలిసిన దానికన్నా వీరికేమియు తెలియదు... వెనుకకు వ్రేలెత్తి చూపుటకు అది ఒక భయంకరమైన విషయము, ఎందుకనగా ప్రతి అలసటను మరియు పోరాటాలను మరియు సమస్తమును మేము చేసియున్నాము. (పౌలు ఒక ఖైది 63-0717)

ప్రియమైన వారలారా, పైన చెప్పబడిన ప్రవక్త మాట సంఘము యొక్క చచ్చిన స్థితిని మీకు చూసిస్తుంది, శారా యొక్క గర్భము ఎలా అయితే మృతముగా ఉన్నదో అలా దేవుని ప్రవక్త తనకు తానుగా చెప్పినదేమనగా, అతడు ఒక మృతతుల్యమైన సంఘమును ఉత్పత్తి చేసియున్నాడని. అతడే ఆ యొక్క పోలికను చెప్పాడు. ఎందుకనగా సహో॥ బ్రాన్హాం గారు విడిచి పెట్టిన నేటి సంఘము 9 ఆత్మ వరాలను వారి మధ్య కలిగిలేరు. వారి మధ్య 5 విధములైన పరిచర్య ఇంకను క్రమములో పెట్టబడలేదు, అయితే దేవుడు పిలిచిన కొంత గుంపు బోధకులను మాత్రం ఇప్పుడు మీరు కలిగియున్నారు మరియు కొన్ని కొన్ని అద్భుతాలు సూచనలు మాత్రమే కొంత మంది మధ్య, అనగా యదార్థవంతులైన ప్రజల మధ్య జరుగుచున్నవి. మేము సూచనలను మరియు అద్భుతాలను నమ్ముటలేదు అని అపార్థము చేసుకొనవద్దు. మేము ఖచ్చితముగా నమ్ముచున్నాము, అయితే అపోస్తలుల కార్యముల గ్రంధంలో వ్రాయబడినట్లుగా అసంఖ్యాకమైన అద్భుతాలు గురించి నేను మాట్లాడుచున్నాను. దీనిని గూర్చి ప్రవక్త చెప్పుచున్నదేమనగా...

### <u>పెంతుకొస్తు కొమ్మ- మరియొక అపోస్తలుల కార్యముల గ్రంథము</u>

<u>**ప్రవక్తమాట :**</u> మొదటి సంఘము ఆ యొక్క ద్రాక్షావల్లి నుండి బయటకు వచ్చినచో అదియే పెంతుకోస్తు సంఘము, అన్ని వరములతోను, అనగా అది ఎన్నడైననూ వాస్తవముగా మరియొక అపోస్తులల కార్యముల గ్రంధమును దాని వెనుక వ్రాసెదరు. (దేవుడు ఒక గొర్రెపిల్లను ఏర్పాటు చేసికొని యున్నాడు 64-0620 సా)

## ప్రవక్త యొక్క దర్శనము - మన యొక్క దర్శనము - ఎత్తబడే శక్తి, - పలుకబడే మాట

మరియు సహో॥ బ్రాన్హాం గారి యొక్క దర్శనమేమనగా నిజ పెంతుకోస్తు యొక్క ఒక కొమ్మను ఉత్పత్తి చేయవలెనని, అనగా అది, దాని వెనుక మరియొక అపోస్తలుల కార్యముల గ్రంధము రాస్తుంది. అదియే మన యొక్క దర్శనము. అదియే సహో॥ లాంబర్ట్ గారి యొక్క దర్శనము, అదియే జార్జి గారి యొక్క దర్శనము. అదియే

మఘి గారి యొక్క దర్శనము, అదియే మన యొక్క దర్శనము కూడా. మనము దేవుని యొక్క వాగ్దాన విషయములో సందేహించ జాలము మరియు మృతతుల్యమైన శారా యొక్క గర్భమును మనము లెక్క చెయ్యుట లేదు. అది ఎంతటి చచ్చిన స్థితిలోనికి దిగజారిందో మనకు అనవసరం. మరియు ఎంత లోకానుసారముగా ఎంత నీచముగా ప్రజలున్నారో మనకు అనవసరం మరియు ప్రజలు దేవుని యొక్క శక్తిని ఎంతగా తృణీకరించి మరియు "ప్రత్యక్ష పరచబడు దేవుని కుమారులు ఇక రానే రారు, మనము ఇప్పుడే పరిపూర్ణ ప్రేమను కలిగియున్నాము" అని వారు చెప్పుచున్నప్పటికి, మరియు మనలను ఇలా చెప్పుచున్నందుకు వారుద్వేషిస్తున్నప్పటికి, ఇప్పుడు వారు పరిపూర్ణమైన ప్రేమను కలిగియున్నట్లుగా చెప్పుకొనుచున్నారు. అయితే దైవిక స్వస్థత కొరకు చాలినంత విశ్వాసం కూడా వారికి ఇప్పుడు లేదు.

## ఎత్తబడే విశ్వాసం - దైవిక స్వస్థత కొరకు విశ్వాసం

**ప్రవక్తమాట :** నేను నిజముగా నమ్ముచున్నాను, సంఘము ఎత్తబాటుకు ముందుగా ఇది ఎత్తబడే శక్తిని కలిగియుండబోవుచున్నది. మనము దైవిక స్వస్థత కొరకు చాలినంత విశ్వాసాన్ని కలిగి లేము. ఎత్తబడే విశ్వాసమును ఎలా కలిగి ఉండగలము, ఈ యొక్క శరీరములను మార్చి మరియు చలింపచేయు విశ్వాసమును మనము కలిగి ఉండబోవుచున్నాము. మరియు అప్పుడు ఇది కొనిపోబడుతుంది. అట్టి సంఘము ఆ యొక్క రహదారి మీద నేడు ఉన్నదని నేను నమ్ముచున్నాను. జీవము గల దేవుని యొక్క నిజ శక్తి, అనగా మనుష్యులు ఇచ్చటను మరియు అచ్చటను వాక్యమును పలికెదరు. మరియు అది ఒక మెరుపువలె ప్రకాశించును. మరియు ఒక సంఘము బయటకు వచ్చుచున్నది, అది ఒక మానసిక వేత్త, ఏదో ధరించుకొనేది కాదు, తయారు చేసుకొనే విశ్వాసం కాదు, అయితే వాస్తవమైన, యాథార్థమైన, నిజమైన, పరిశుద్ధాత్మ అభిషేకంతో బయటకు పిలువబడిన సంఘము . ఆమేన్. (ఇశ్రాయేలు మరియు సంఘము #4, 53-0328)

నీవు నీ యొక్క స్వస్థత కొరకు విశ్వాసాన్ని పొందుకొనే వరకు ఎత్తబాటును గూర్చి మర్చిపో, నేను అనుకొనుచున్నదేమనగా, ఈ రాత్రిమనము భాగాన్ని ప్రారంభించామని మరియు మనము అనారోగ్యం పాలైనప్పుడు ప్రభువు వైపు చూచుటకు ప్రారంభించాలి. దేవుని ప్రవక్త చెప్పినదేమనగా...

### వైద్యుడు నీకు సహాయము చేయలేనిచో - ప్రభువు వద్దకు వెళ్ళుము

**ప్రవక్తమాట :** E-61 నీవు అనార్యోగం పాలైనప్పుడు చేయవలసిన నీ యొక్క మొట్టమొదటి పని ఏమనగా, నీ యొక్క వైద్యుని యొద్దకు వెళ్లుట. అతడు చేయగలిగిన దంతయూ నీకు చేయును. అతడు దానికన్నా ఇంకా ఎక్కువగా చేయలేకపోయినచో, అప్పుడు నీవు మరియొక మహాగొప్ప ప్రత్యేక వైద్యుని యొద్దకు వెళ్లవలసియున్నావు. (దేవునితో సమావేశమగుట 59-1220 ఉ)

## వైద్యుడు నీకు సహయము చేయలేనిచో - దేవుడు తప్పకచేయును

**ప్రవక్తమాట :** E-26 మరియు ఈ దినము ఒక దుర్ఘటన జరిగినచో, ఈ ప్రపంచానికి తెలియని గొప్ప రోగములను మనము పొందుకొనినప్పుడు, కేన్సర్స్ లాంటి వ్యాధులు, గుండె జబ్బులు అనగా వైద్యులు బాగు చేయలేనప్పుడు దేవుడు అదే మార్గములో చేయుటకు బద్ధుడై యున్నాడు, అనగా ఆయన గతంలో చేసిన రీతిగా లేనిచో ఆయన తప్పు చేసినవాడవుతాడు. ఎందుకనగా ఆయన గతంలో బాగు చేశాడు గనుక. (ఛాయను కలిగియున్న ధర్మశాస్త్రం 56-0621)

అదియే ప్రవక్త బోధించియున్నాడు. నేను నమ్ముచున్నదేమనగా, ఈ రాత్రి ప్రభువు నిన్ను బాగుచేయగలడు. నేను నమ్ముచున్నదేమనగా, ఆయన మన యొక్క రోగగ్రస్త శరీరములను స్వస్థపరచగలడు. మనము దైవిక స్వస్థత నుండి దూరముగా పోయాము మరియు విజ్ఞాన శాస్త్రము మరియు స్వస్థత నుండి దూరముగా పోయాము మరియు

విజ్ఞాన శాస్త్రము మరియు మందుల వైపుగా వంగియున్నాము అయితే నేను ఇప్పుడు మీకొక విషయమును చెప్పుచున్నాను: విజ్ఞాన శాస్త్రం అనేది దాని యొక్క మేధస్సును కోల్పోవు చున్నది. వారు మనకు సహాయము చేయలేని పరిస్థితికి వెళ్లుచున్నారు. దేవుని సంఘముగా దానిని మనము బాగా నమ్ముచున్నాము. ప్రభువు మనలను లోనికి నెట్టవలెనని కోరుకోరాదు, మనము మన యొక్క స్వంత వాంఛ నుండి ఆయనను నమ్మవలసియున్నాము.

## పెంతుకోస్తుకు తిరుగుట - వాగ్దాన భూమి- ఇష్మాయేలు

శారా నేడు గొడ్రాలుగా యున్నది. దేవుని యొక్క ప్రవక్త ప్రజలను పెంతుకోస్తుకు తిరిగి తీసుకొని వెళ్లుటకు, ఒక అతీతమైన సంఘమును ఉత్పత్తి చేయుటకు, ఎత్తబాటుకు సిద్ధము చేయుటకు మరియు రంగము మీదకు ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారులను తెచ్చుటకు, నిరీక్షణతో దేవుని యొక్క వాక్యాన్ని బోధించాడు. ఈ యొక్క విషయములు అన్నియు కూడా బ్రాన్హాం గారు ప్రసంగించిన సందేశములైన, "ప్రత్యక్ష పరచబడిన దేవుని కుమారులు" మరియు "ఆయన చిత్తము యొక్క ముందుగా నిర్ణయించబడిన మర్మము "ఆయనను వినుడి" "పుత్రస్వీకారము" మొదలగు శీర్షికలలో కనుగొనగలము. సహో॥ బ్రాన్హాం గారు సంఘమును వరుసలో పెట్టుటకు ప్రయత్నించిరి, ఆయన వారికి తీసుకువచ్చుటకు ప్రయత్నించుచున్న దర్శనమును ప్రజలకు చూపించుటకు మరియు ఎత్తబాటుకు ముందుగా ఏమి ఉత్పత్తి చేయబడవలెనో చూపించుటకు ప్రయత్నించాడు.

ఆ దర్శనాన్ని మనము పట్టుకొన గలిగినందుకు నేను ఎంతగానో వందనములు చెల్లించుచున్నాను. స్నేహితులారా, మనము "దేవుడు ఒక ప్రవక్తను పంపిచాడు నిజమైన నీటి బాప్తిస్మము మరియు ఆ సంఘశాఖను విడిచి బయటకు రండి". మొదలగు విషయములే వర్తమానము యొక్క మొత్తము సారాంశమనుకొని ఉండిపోయి ఉందుము. అయితే అది వర్తమానము కాదు! ఐగుప్తులో నుండి బయటకు రండి అనేది నిజమైన వర్తమానము కాదు: వర్తమానము యొక్క నిజ సారాంశమేమనగా <u>మనము వాగ్దాన దేశములోనికి వెళ్ళెదము!</u>" అదియే వాస్తవమైన వర్తమానము, ఇచ్చటనే ఇశ్రాయేలీయులు విఫలమయ్యారు. ఇశ్రాయేలీయులు వారి యొక్క అవిశ్వాసము మూలంగా వాగ్దాన దేశములోనికి ప్రవేశించలేక పోయారు; మరియు ఈ వర్తమానమును అనుసరించుచున్న ప్రజలు కూడా అచ్చటే విఫలమయ్యారు. ఒక పరిశుద్ధాత్మ కుమ్మరింపు ఉన్నదని మరియు రంగము మీదికి ఒక ఉజ్జీవము రాబోవుచున్నదని మరియు వారు దాని కొరకు సిద్ధము కావలెనని మొదలగు విషయాలు చూచుటకు వారు విఫలమయ్యారు. ప్రియులారా, ఇది వినుటకు ఎంత వింతగా ఉన్నప్పటికి, సహో॥ బ్రాన్హాం గారు నేడు ఒక ఇస్సాకును ఉత్పత్తి చేయుటకు ప్రయత్నించారు (అనగా సంఘమును మరలా పెంతుకోస్తుకు తీసుకువెళ్లుటకు, అయితే అతడు ఒక ఇష్మాయేలును మాత్రమే ఉత్పత్తి చేయగలిగాడు.

<u>**ఇష్మాయేలు పిల్లలు ఇస్సాకు పిల్లలతో వారసులు కానేరరు, నేడు కూడా అది మాదిరిగానే ఉన్నది.**</u>

<u>**ప్రవక్త మాట :**</u> E-58 "భౌతికమైన వారు ఆత్మసంబంధులతో వారసులు కానేరరు. ఇష్మాయేలు యొక్క పిల్లలు, ఇస్సాకు యొక్క పిల్లలతో ఎన్నడూ వారసులు కానేరరు... రెండు విభిన్నమైన ప్రత్యేకమైన ప్రజలు, రెండు విభిన్నమైన ప్రత్యేకమైన ప్రజలు రెండు విభిన్నమైన ప్రత్యేకమైన <u>నిబంధనల</u> క్రింద ఉన్నారు. కాబట్టి వారు కలసికట్టుగా వారసులు కానేరరు. వారు ఎత్తబాటులోనికి కూడా కలిసి ఉండరు" (విత్తనము తొక్కతో వారసురాలు కాదు 65-0218)

<u>**ప్రవక్త మాట :**</u> ఇది ఒకప్పుడు ఒక విషయము, మనము ఆ మార్గములో విషయములను చెప్పవలసి యున్నాము, ఎవరో ఒకరు వెళ్లిపోయినట్లుగా ఇది చేయును, కొంత మంది విడిచి పెట్టినట్లుగాను మరియు కొంత మందిని ఆలోచించేటట్లుగాను చేస్తుంది. అయితే అది ఉద్దేశపూర్వకంగానే జరుగుతుంది. ఇది ఆ రీతిగా జరుగవలసి యున్నది" (దేవుని యొక్క ముసుగు తీయబడుట 64-0614 ఉ)

## ఇష్మాయేలు ఉత్పత్తి చేశాడు - సహజాతీతమైన జీవిత చరిత్ర

కావున సహో॥ బ్రాన్హాం గారు ఈ యొక్క దేవుని సంఘమును ఉత్పత్తి చేయు క్రమములో, తన యొక్క

గొప్పపనిలో, మొట్టమొదటిగా ఇష్మాయేలును ఉత్పత్తి చేశాడు, ఎందుకనగా ఇష్మాయేలు అబ్రహాము యొక్క మొట్టమొదటి కుమారుడు, వారికే వర్తమానము మొదటిగా తెలుసు, వారు గుడారములో కూర్చున్నారు. వారు ప్రవక్త యొక్క స్నేహితులు--- ప్రవక్తతో వేటాడారు, ప్రవక్తతో చేపలు పట్టారు. వారు మొదటి జన్మించారు, అయితే ఏదో ఒకటి జరుగుట ప్రారంభమైనది. ఇష్మాయేలు దుష్టుడు మరియు ఇతడు వాగ్దాన పుత్రుడు కాడు : ఇతడు దాసి యొక్క కుమారుడు : అనగా సంఘశాఖ, మరియు తన జన్మను అచ్చట నుండి తెచ్చేశాడు. మీరు వారి యొక్క పత్రికలను బాగా చదివినచో భిన్నమైన బోధకులుగా లేచేవారు, మీరే వాటిలో కొన్నిచదవండి, అప్పుడు వీరే భిన్నమైన బోధకులుగా మారిపోయారని సహో॥ బ్రాన్హాం గారి యొక్క వర్తమానమును అనువదించుచున్న వారిగా నటించుచున్నారు.

సహో॥ బ్రాన్హాం గారి యొక్క గొప్ప జీవిత చరిత్ర అనేటటు వంటి సహజాతీతమైనది (Super Natural) అనే ఈ జీవిత చరిత్రను రాసిన వ్యక్తిని మీరు చూడండి, సహోదరులారా, ఆ పని గొప్పపని అయితే మేము ఇతని యొక్క వెబ్‌సైట్‌ను పరిశీలించాము, అయితే ఇతడు ఈ జీవిత చరిత్ర ద్వారా ఎన్ని భిన్నమైన బోధనలు చెప్పెనో వారు ఆశ్చర్య పడతారు. ఇతడే సహో॥ C.W Wood ను ప్రభావితం చేశాడు. ఇతనిని మేము మా యొక్క పుస్తకమైన E.O.D.H
Book No B లో బయలు పరిచాము.

అయితే వాస్తవమేమనగా ఇతడు విలియం బ్రాన్హాం గారి యొక్క అద్భుతమైన జీవిత చరిత్రను రాసి పిమ్మట వర్తమానమును కొంత వంకర చేసి అతడు తప్పుచేశాడు. ఇతడు బోధిస్తున్నటువంటి సుమారు 20 భిన్నమైన బోధనలను మేము కనుగొన్నాము. 7వ ముద్ర విప్పబడిపోయినదని, అరగంట నిశ్శబ్దమయినది 20 సంవత్సరాల ప్రభువు యొక్క రెండవ రాకడ అనేది ఆయన యొక్క వధువుతో భౌతికముగా తిరిగి రావడమేనని మొ॥ విషయాలు. ఈ మనిషి ప్రదర్శిసున్నటు వంటి కంపుకొడుతున్న భిన్నమైన బోధనలను మీరు ఊహించగలరా? అతడు చెప్పినదేమనగా, "టెంటు దర్శనము అనేది ప్రపంచ వ్యాప్త వధువు అని! సహోదరుడా, నేడు అది ఒక గుడారమైనచో- శారా యొక్క గర్భము మృతతుల్యమై పోయినది--- కావున అట్టి గుడారము (Tent) లోనికి నేను వెళ్లవలెనని ఆశించుటలేదు. అటువంటి Tent లోనికి వెళ్లవలెనని ఎవరు ఆశిస్తున్నారు?

నేను అతనికి ఒక లేఖ వ్రాస్తూ ఈ ప్రపంచమంతా ఆ గుడారమైనచో, మరి ఆ గుడారములో గల ఒక చిన్న గది ఎక్కడున్నది, ఒక స్త్రీ మరియు ఒక పురుషుడు ఆ చిన్నగదిలో స్వస్థపరచబడుట మరియు ప్రజలు వారియొక్క స్వస్థత కొరకు నగరం మొత్తం వరుసలో నిలువబడి వచ్చుటకు ఆటంకము లేర్పడినవి, దానిని గూర్చి ఏమిటి? కావున అతడు మారుమనస్సు పొంది, అట్టి భిన్నమైన బోధనల నుండి వెనుదిరగవలెనని అతనికి చెప్పితిని.

గుంపులు గుంపులుగా ఈ వర్తమానములో ఉన్న మూఢ భక్తిపరులు మరియు వారి యొక్క మృతతుల్యమైన శారా యొక్క గర్భమును చూస్తున్న వారిని గూర్చి మీకు చెప్పుటకు సమయము కూడా లేదు. అందుచేతనే ప్రభువు యొక్క ఆత్మ కదులుట లేదు. వర్తమానములో ఉన్న మరి కొంత మంది ఇలానే చెప్పుచున్నారు. "ఏడవ ముద్ర 1965లో ప్రజలకు విప్పబడిపోయినది" సహో॥ బ్రాన్హాం గారు ఎత్తబాటును గురించి ప్రసంగిచినప్పుడు, అప్పుడే 7వ ముద్ర విప్పబడినది!" మృతతుల్యమైన శారా యొక్క గర్భము గురించి మీరు మాట్లాడుచున్నారా, అవును, అది మృతమైనది, మృతమైనది, మృతమైనది! ఇది జఫర్‌సన్ విల్‌లో గల బ్రాన్హాం గుడారమునకు కూడా వర్తిస్తుంది వారు కూడా అందరివలె మృతతుల్యమై ఉన్నారు! మనం చూడవలసినది వ్యక్తులను కాదు. వారు ఆ రీతిగా మారిపోతారని సహో॥ బ్రాన్హాం గారే చెప్పియున్నారు. అతడు
చెప్పెను.

<u>నీ యొక్క గుడారము జీవాహారమును ఇక ఎన్నటికీ భుజించలేదు</u>

**<u>ప్రవక్తమాట :</u>** బాగా కాల్చబడిన, సున్నితమైన ఆహారపు ఒక చిన్న రొట్టెల కుప్పను నేను చూచితిని, అచ్చట

దానికి దగ్గరగా తెల్లని పక్షులు నిలబడియున్నవి, అయితే అవి దానిని ఎక్కువగా తినలేక పోవుచున్నవి, అప్పుడు ప్రభువు నాకు చెప్పెను, "వారు నీకు తెలుసా?" నేను చెప్పాను, "తెలియదు" పిమ్మట ఆయన చెప్పెను, "అది నీ యొక్క గుడారము మరియు వారు జీవాహారమును ఇకనెంతమాత్రమును తినలేరు. (పరలోక దర్శనమునకు నేను అవిధేయుడను కాలేదు)

## <u>మీరు ప్రార్థన పద్ధతి గల ఉజ్జీవమునకు వెళ్లుచున్నారు.</u>

<u>**ప్రవక్త మాట :**</u> మరియు ఈ రాత్రి బ్రాన్హాం గుడారము దాని యొక్క మనస్సును మార్చుకొనవలసి యున్నది. మనము అయితే ముందుకు వెళ్లాలి లేక వెనుకకు వెళ్లాలి. అది నిజము మీరు వెనుకకు వెళ్లల్లి వద్దకు, టేకు చెట్లు వద్దకు మరియు ఈజిప్టు యొక్క పదార్థమునకు వెళ్లుచున్నారా లేక దేవుడు తాను వాగ్దానము చేసిన, వాగ్దాన దేశములో ఉన్న దేవదూతల ఆహారము కొరకు వెళ్లుచున్నారా మరియు మీరు చనిపోయేటంత వరకు యాపిల్ పై నున్న రాబిన్ పిట్టల వలె చుట్టూ తిరుగుతూ ఉన్నారా. మీరు మీ యొక్క నిర్ణయాన్ని చేయవలసియున్నారు! మీరు ముందుకు సాగలేరు." (కాదేషు బర్నేయ వద్ద 56-0527)

## <u>వారు దీనిని ఒక పందుల సంతలోనికి మార్చిరి</u>

<u>**ప్రవక్త మాట :**</u> మరియు నేను అచ్చట గల ఒక నదియొద్దకు వెళ్లాను మరియు బాప్తిస్మమిచ్చు యోహాను ప్రజలకు ఎచ్చటైతే బాప్తిస్మమిచ్చుచున్నాడో ఆ స్థలము అదే అని నేను గ్రహించాను, మరి వారు దానిని ఒక పందుల స్థలమునకు మార్చివేసిరి మరియు దానిని గూర్చి నేనెంతో సున్నితముగా ఉన్నాను... మరియు ఆ సమయమున, ప్రభుయొక్క దూత నాతో మాట్లాడి ఇలా చెప్పెను, "అయితే ఇది నీ యొక్క గుడారము కాదు" (నా సేవ యొక్క ప్రస్తుత దశ 62-0908).

# ప్రవక్త యొక్క అనుచరులు శక్తి లేనివారు - తయారు చేసుకున్న విశ్వాసము

నేను అధికారముతో చెప్పుచున్నదేమనగా, మలాకీ 4 యొక్క అనుచరులు నేడు సర్వ ప్రపంచ వ్యాప్తముగా శక్తిలేని వారుగా ఉన్నారు. వారు తయారు చేసుకున్న విశ్వాసముతో ఉన్నారు; వారి శిబిరములు నీచత్వాన్ని కలిగి ఉన్నాయి; మరియు శారా యొక్క మృతతుల్యమైన గర్భమును అదియే చూపిస్తున్నది. ఎన్నిక చేయబడిన వధువు కూడా వారి మధ్యనే ఉన్నది. మలాకీ 4 యొక్క అనుచరులు అందరూ నశించిపోయారని నేను చెప్పుట లేదు. ప్రతి చోట మూడు రకాలైన విశ్వాసులు ఉన్నారు మరియు వధువు కూడా మిశ్రిత జనాంగములో ఉన్నది. మిశ్రిత జనాంగము నుండి కొద్ది మంది ప్రజలు బయటకు వచ్చినందుకు మేము దేవునికి వందనాలు చెల్లిస్తున్నాము, మరియు ఇప్పుడు మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు కొరకు వారు పోరాటము చేయుచున్నారు.

ఓ ప్రియమైన వారులారా, ఆ యొక్క చిన్న గుంపులో ఉండుటకు మీరు సంతోషముగా లేరా? ఈ యొక్క దర్శనము అనేది మిగతా ప్రజలకు కూడావెళ్లుచున్నది మరియు ఈ విశ్వాసము కొరకు వారు పోరాడుచున్నారు, అట్టివారి కొరకు మీరు సంతోషముగా లేరా? మనము మేలుకొని, మన యొక్క రక్షణ కొరకు దేవునికి వందనాలు చెల్లించెదము.

సహో॥ బ్రాన్హాం గారి యొక్క వర్తమానములోనే ఒక ఇష్మాయేలు ఉత్పత్తి అయ్యాడు. నేను ఒక వర్తమానమును బోధించాను, ఆ వర్తమానము ఇచ్చట దక్షిణ ట్రినిడాడ్‌లో రెండు సంఘాలను సంపాదించినది : ఆ వర్తమానము పేరేమనగా "సహో॥ బ్రాన్హాం గారికి ఇద్దరు కుమారులు ఉన్నారు." ఒక వ్యక్తి పేరు ఇష్మాయేలు మరియొక వ్యక్తి పేరు ఇస్సాకు. ఆ వర్తమానము చాలా బాగా వచ్చినది, తద్వారా ఆ సంఘమును మేము సంపాదించాము. పిమ్మట వారు ఇష్మాయేలును విడిచి పెట్టి, ప్రభువైన యేసుని అనగా ఇస్సాకుని లేక పరిశుద్ధాత్మ కుమ్మరింపుని నిరాశతో వెంబడించుట ప్రారంభించిరి.

సమస్య ఏమిటోనని సహో॥ బ్రాన్హాం గారు ఆశ్చర్యపడ్డారు "ఉజ్జీవమునకు ఏమి జరిగినది? నేను ఉత్పత్తి చేయాలనుకున్న ఆ సంఘము ఎచ్చట నున్నది?" అని అతడు ఆశ్చర్యపోయాడు కావున సహో॥ బ్రాన్హాం గారు ప్రభువును వెదకుటకు వెళ్లాడు మరియు అతని యొక్క కలము తీసుకొని వ్రాయమని ప్రభువు ఆయనకు చెప్పాడు. పరిశుద్ధాత్మ యొక్క ప్రేరేపణ మోషేను, ఏలియాను మరియు ఆ ఇతర ప్రవక్తలను తాకినట్లుగానే ఇతనిని కూడా తాకినది.

మొదటి వరుసేమనగా పునరుత్పత్తి నియమము--- ప్రతి విత్తనము దానిదాని సొంత జాతిని మొలిపించవలసి ఉన్నది. సమస్య అనేది పునరుత్పత్తిలో ఉన్నదని సహో॥ బ్రాన్హాం గారు గుర్తించారు. పిమ్మట ఆ యొక్క ప్రవచనములో, ప్రభువు ప్రవక్తకి నిశ్చయం చేసినది ఏమనగా, నిశ్చయముగా ఒక అతీతమైన సంఘము రాబోవుచున్నదని మరియు ఒక అతీతమైన జనాంగము తలరాయి ద్వారా రాబోవుచున్నదని చెప్పియున్నాడు. అదియే ప్రవక్తను విడిపించినది మరియు ప్రజలకు అతడు ఇంకా ఎక్కువగా బోధించవలెనని అర్థం చేసుకొనుటకు అది దోహదపడినది మరియు శారా యొక్క గర్భము ఇంకను మృతతుల్యముగానే యున్నది, ప్రభువు ఆయనకు ఒక నిరీక్షణ ఇచ్చి మరియు దేవుడు ఒక ప్రణాళికను మరియు ఒక కార్యక్రమాన్ని కలిగియున్నాడని అతనికి చూపించాడు మరియు ఇది పునరుత్పత్తి నియమములో ముడివేయబడియున్నది.

సమస్య అనేది అబ్రహాముతో పునరుత్పత్తి నియమములో ఉన్నది. ఒక అతీతమైన సంఘము ఉత్పత్తి కాలేకపోవడానికి సమస్య ఏమనగా, అచ్చట ఒక సమస్య ఉన్నది, ఆ సమస్య పునరుత్పత్తి నియమముతో సంబంధించి ఉన్నది. ఆ సమస్య అనేది సహో॥ బ్రాన్హాం గారికి ప్రత్యక్షపరచబడియున్నది. మరియు అదేమనగా పునరుత్పత్తి నియమము అనేది అమలుపరచబడలేదు, అందుకనే భూమి మీద ఒక అతీతమైన సంఘము రాలేదు. ఇప్పుడు ఇది ముద్రల యొక్క ఎత్తబాటు కొరకు సిద్ధమౌతున్నది-- పునరుత్పత్తి నియమముతో ప్రభువు ప్రవక్తను ఆదరించాడు.

## <u>పునరుత్పత్తి నియమము - ప్రతి విత్తనము దాని యొక్క జాతినే మొలిపిస్తుంది</u>

**<u>ప్రవక్త మాట :</u>** 60-3 ప్రతి విత్తనము దాని యొక్క జాతినే మొలిపించును - సంఘశాఖలు యొక్క విత్తనము దాని యొక్క జాతినే మొలిపించును. పెంతుకోస్తు సంస్థ దాని యొక్క జాతినే మొలిపించును. బాప్టిస్టులు వాటి జాతినే బయటకు తెచ్చెదరు. (పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318 ఉ)

## <u>తిరిగి జన్మించిన వాక్య విత్తనము ద్వారా ఒక విత్తనము</u>

**<u>ప్రవక్త మాట :</u>** 116-4 దేవుని యొక్క పునరుత్పత్తి నియమమును గుర్తుంచు కొనండి. ఇప్పుడు గుర్తుంచుకొనండి, ప్రతీది దాని యొక్క జాతిని. అది నిజమేనా? క్రీస్తు యొక్క విత్తనము అనగా వాక్యము.. (తప్పక) ఆయన యొక్క శరీరము ద్వారా తప్పక రావలసిన, ఒక సంఘశాఖ ద్వారా కాదు గాని ఒక తిరిగి జన్మించిన వాక్యము ద్వారా... విత్తనము శరీరము ద్వారా మరియు సంఘము క్రీస్తు యొక్క శరీరము ద్వారా (అది నిజమేనా?) బైబిలు యొక్క సంఘము. ఈ యొక్క జన్మను ఉత్పత్తి చేస్తుంది (అదియే నూతన జన్మ) (పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318 ఉ)

## <u>శరీరము ద్వారా జీవము వస్తుంది</u>

**<u>ప్రవక్తమాట :</u>** 117-6 దేవదూత ఫిలిప్పును అతని వద్దకు తీసుకు వెళ్లినప్పటికి, జీవపు మొలక మాత్రము శరీరము ద్వారానే రావలసియున్నది... అంకురము ఎక్కడి నుండి వచ్చియున్నది. దేవదూత ద్వారానా?... ఒక దేవదూత అనగా ఒక వర్తమానికుడు; ఇచ్చట ఒక కుమారుడు ఉన్నాడు. ఫిలిప్పు ఒక అంకురము అనగా వర్తమానమును, వాక్యమును కలిగియున్నాడు. ఆ రీతిగానే ఒక శిశువు జన్మించెను... ఫిలిప్పు యేసు క్రీస్తు నామములో బాప్తిస్మ మిచ్చెను. అచ్చట దేవుని యొక్క ఆత్మ బయటకు వచ్చెను. నిశ్చయముగా ఇప్పుడు అంకురము నుండి రావలసియున్నది,

ఏ శరీరము? క్రీస్తు యొక్క శరీరము. అది నిజము మరియు ఫిలిప్పి ఆ శరీరములో ఒక సభ్యుడు. పేతురు... ఒక దేవదూత అతనిని కొర్నేలి వద్దకు, గృహానికి నడిపించినది, అయితే వాక్యము ఎచ్చట నుండి వచ్చినది? శరీరము... మరియు పేతురు ఈ మాటలు పలుకు చుండగా దేవదూత, (కార్డినల్ కాదు) పేతురే ఈ మాటలు పలుకుచుండుట ఏమిటి? అతడు ఒక శరీరమై యున్నాడు. అతడు వాక్యమును కలిగియున్నాడు. వాక్యము అతనిని పట్టుకొనియున్నది. ఓ సోదరుడా. ఓ, మై! దేవదూత దీనిని నడిపించినది, అయితే జీవము మాత్రము క్రీస్తు యొక్క శరీరము ద్వారా రావలసియున్నది. (పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318).

## <u>దేవుని కుమారుడు - ఒక మాదిరి విత్తనము</u>

**<u>ప్రవక్తమాట :</u>** 30-1 దేవుని యొక్క కుమారుడు ఆయన యొక్క మాదిరి విత్తనము మరియు ఆయన యొక్క జీవమేమనగా, ఆయన యొక్క బాప్తిస్మము తరువాత, ఆత్మ ఆయన మీదకి కుమ్మరించబడినప్పుడు మరియు పరిశుద్ధాత్మ ఆయన మీదకి వచ్చెను. ఆయన ఉత్పత్తి చేసిన అదే జీవమును-- పరిశుద్ధాత్మ యొక్క అదే నీరు పోయటం, అదే రకమైన జీవమును బయటకు తెచ్చును; ఆయన చేసిన అదే విషయమును మరలా చేయుట, అది అదేరకమైన విత్తనమైనచో దేవుని కుమారుని యొక్క విత్తనము, మరలా దేవుని కుమారులు యొక్క విత్తనాన్ని ఉత్పత్తి చేయును.

<u>నిజ ప్రవక్తలు నిజ వాక్యమును తెచ్చెదరు - ఒక నిజ అనుభవాన్ని పొందుకొనుట</u>

**<u>ప్రవక్తమాట :</u>** 119 నిజ ప్రవక్తలు నిజ వాక్యము, అబద్ధ ప్రవక్తలు, అబద్ధపు వాక్యము... మీరు ఆ నిజవాక్యాన్ని వెంబడించండి మరియు మీరు ఆ వాక్యము యొక్క నిజ అనుభవాన్ని పొందుకొనండి. ఎందుకనగా వాక్యము మీలో శరీర ధారియైయున్నది. మరియు మీరు దేవుని యొక్క కుమారునిగా మారి యున్నారు మరియు దేవుని యొక్క వాక్యము మీలో దేవుని నుండి బయటకు వచ్చి, సరిగ్గా పరిజ్ఞానిస్తూ ఉంటుంది. ఎందుకనగా నీవు ఆయన యొక్క స్వభావానివి, ఆయన యొక్క ఆత్మ నీలో ఉన్నది మరియు నీవు దేవుని యొక్క స్వభావానివి, ఆయన యొక్క ఆత్మ నీలో ఉన్నది మరియు నీవు దేవుని యొక్క కార్యమునే చేయుదువు... అబద్ధపు ప్రవక్తలు అబద్ధపు వాక్యమునే తెచ్చెదరు. వారు ఏమిచేసెదరు? అబద్ధపు ఉద్రేకములను కలిగి ఉంటారు. (మీరు తప్పక తిరిగి జన్మించవలెను 61-1231 ఉ)

## <u>అబద్ధపు ఉపదేశకులు అబద్ధపు వాక్యమును తెచ్చెదరు - లక్షల కొలది ప్రజలను అబద్ధపు జన్మకు నడిపించెదరు</u>

**<u>ప్రవక్తమాట :</u>** 129 ఇప్పుడు అబద్ధ బోధకులు అబద్ధ జన్మను తెచ్చెదరు. నిజప్రవక్తలు వాక్యమును, వాక్యపు జన్మను, క్రీస్తును తెచ్చెదరు అబద్ధ ప్రవక్తలు అబద్ధపు జన్మను తెచ్చెదరు, సంఘముల యొక్క జన్మ, సిద్ధాంతము యొక్క జన్మ, సంస్థల యొక్క జన్మ... అబద్ధపు ఉద్రేకములు మరియు ఒకడు బాషలతో మాట్లాడుచున్నాడు గనుక అతనికి పరిశుద్ధాత్మ ఉందని చెప్పెదను, వారు అబద్ధ రకమైనటువంటి గర్భమును ధరించిరి... లక్షల మంది ప్రజలును అబద్ధ జన్మకు నడిపిస్తున్నారు. (మీరు తప్పక తిరిగి జన్మించవలెను 61-1231 ఉ).

ఏమి జరుగుతూ ఉన్నదో దేవుని యొక్క ప్రవక్త దానిని అర్థము చేసుకున్నాడు. అబ్రహాము అతడు 100 సంవత్సరముల వయస్సు వరకు విత్తనములు విత్తాడు. అదేమాదిరిగా సహో॥ బ్రాన్హాం గారు కూడా ఆఫ్రికా నుండి భారతదేశము వరకు మరియు సమస్త ప్రపంచము విత్తనాలు విత్తాడు మరియు అతడు ఆ యొక్క సంఘమును ఉత్పత్తి చేయలేక పోయాడు, ఏదో ఒకటి తప్పిపోయినది. ఎవరో ఒకరు పరలోకము నుండి రావలసి ఉన్నారు, నా ప్రభువా! అబ్రహాము చేసిన అంతటిలో, దేవుడు భూమిమీదకి వచ్చి, "25 సంవత్సరముల క్రితము నేను నీకు వాగ్దానము చేసిన వాగ్దానాన్ని నెరవేర్చుచున్నాను" అని చెప్తాడనే రహస్యాన్ని అబ్రహాము ఎన్నడూ ఎరగలేకపోయాడు. అయితే ఆ సమయము కొరకు వేచియుంటూ ఉన్నాడు. అబ్రహాము తన యొక్క గుడారపు ద్వారము నొద్ద ఒక దినము నిలువబడియున్నాడు. ఈ యొక్క శారా (నేటి సంఘము) శిశువును కనే క్రమములో ప్రకటన 10:1 అనే దూత

భూమి మీదకి వచ్చి నిలువబడవలసియున్నాడు.

సహో॥ బ్రాన్హాం గారు ఒక అతీతమైన సంఘమును ఉత్పత్తి చేయలేక పోవటానికి గల కారణమేమనగా, ప్రభువు పరలోకము నుండి ఆర్భాటముతోను, మరియు ప్రధాన దూత శబ్దముతోను మరియు ముద్రల విప్పబాటులోను రావలసియున్నాడు. పిమ్మట సహో॥ బ్రాన్‌హాం గారు దానిని చాలాబాగా అర్థం చేసుకున్నారు. 1962 లో ప్రభువు అతనికి సమస్య ఏమిటో చెప్పారు. శారా ఆ యొక్క విత్తనాన్ని స్వీకరించింది, మరియు వాస్తవముగా శిశువును కనే సమయమేదనగా, ఆ యొక్క దూత భూమిమీదను మరియు సముద్రము మీదను నిలువబడవలసియున్నాడు. ఇప్పుడు అదివేరే దూత అని మీరు అనుకోవద్దు, అది సర్వశక్తిగల దేవుడే. మీరు కలవరము చెందవద్దు, ప్రకటన 10:1 దేవుడే!. అవునండి! ఓ, మై! అది ఎంతో అద్భుతమైనది! శారా గొడ్రాలుగా మిగిలిపోయినది, ఆమె ఆ కాలమంతా శిశువును కనలేదు మరియు కారణమేమిటో దేవుడు అబ్రహాముకు తెలియజేయలేదు. కారణమేమనగా ఆ యొక్క వాగ్దానాన్ని నెరవేర్చడానికి ఆయనే రావలసియున్నాడు. సహో॥ బ్రాన్‌హాం గారు ఆ యొక్క సంఘమును ఉత్పత్తి చేయలేకపోయారు. అయితే ప్రభువు దానిని గూర్చి అతనికి ఒక సూచనను ఇచ్చాడు, ఆయన చెప్పినదేమనగా, "సమస్య అనేది పునరుత్పత్తి నియమములో ఉన్నది. కావున చింతించవద్దు" పిమ్మట దానిని నుండి ఒక సంవత్సరం తరువాత ముద్రలు విప్పబడినవి మరియు దేవుని ప్రవక్త ఇలా చెప్పాడు.

## <u>సంపూర్ణ వాక్యము బయలుపాటులోనికి తిరిగి జన్మించినది</u>

**<u>ప్రవక్తమాట:</u>** 100 ఏడుముద్రలు విప్పబడు సమయములో, ప్రకటన 10, సంపూర్ణ వాక్యము ప్రత్యక్షతలోనికి మరలా తిరిగి జన్మించినది మరియు దేవుని ఆత్మ ద్వారా సంపూర్ణ బలములో నిరూపించబడినది, అది ఇచ్చట భూమిమీద గతములో ఉన్నరీతిగానే, అదేరీతిగా అదీ ఇచ్చట భూమిమీద గతంలో చేసిన విషయములనే అదే విషయములను మరలా చేయును. ఆమేన్. హెబ్రీ. 13:8, చెప్పుచున్నదేమనగా, **యేసుక్రీస్తు నిన్న నేడు నిరంతరము ఏకరీతిగా ఉన్నాడు.** (విత్తనము తొక్కతో వారసురాలు కానేరదు 650218).

స్నేహితుడా, వినుము, అది వేరే దూతకాదు. ప్రకటన 10:1 అనేది ప్రభువే, అబ్రహామును తన గుడార గవిని వద్ద కలిసిన అదే వ్యక్తి ఇతడే.

***1 థెస్స॥ 4:16 < ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు. >***

మృతతుల్యమైన శారా యొక్క గర్భమును మార్చే ఒకే ఒక్క విషయమేమనగా, సర్వశక్తి గల దేవుడు భూ ఉపరితలము మీదకు రావలసియున్నాడు. ఇది శారాను ఉజ్జీవింపచేసినది మరియు ఆమె యొక్క గర్భమును మార్పుచేయునది. మనము వరుసలో ఉన్నామని, నేను మీకు చెప్పుచున్నాను. "మనము ఒకప్పుడు చచ్చినవారివలె ఉన్నాము ఇప్పుడైతే జీవిస్తున్నాము". ఇట్టి వాగ్దానమును మనము కలిగియున్నందులకు దేవునికి వందనములు. మనము సంస్థలో చచ్చియున్నాము. మన అనువాదములతో చచ్చియున్నాము. మన పాపములలో మనము చచ్చియున్నాము. భూ ప్రపంచం పైన ఏదోఒకటి జరిగినది.

## మార్పుచేసే శక్తి కొరకు ప్రకటన 10:1 అవసరం

నేను సంపూర్ణముగా నమ్ముచున్నదేమనగా, ప్రస్తుతం భూమి మీద ప్రకటన 10:1 ఉన్నాడు మరియు ఇచ్చట మనము ఆయన యొక్క సన్నిధిని అనుభవిస్తున్నాము. ఆయనే మనకు శక్తినిస్తున్నాడు. ఆయనే మనకు ధైర్యమునిస్తున్నాడు. E.O.D.H పుస్తకములు వ్రాయుటకు ఆయనే కారణమయ్యాడు. ఆయన లేకుండా శారా మృతురాలిగా మిగిలిపోతుంది. ఓ దేవునికి మహిమ! మీకు జీవము మరియు ఉజ్జీవము కావాలనుకున్నచో మీరు ప్రకటన 10:1 ని కలుసుకోవలసియున్నారు. శారా మరియు అబ్రహాములు ఉజ్జీవము కొరకు ఆ యొక్క దూతను

కలుసుకోవలసియున్నారు. ఇవన్నియు గొప్ప అద్భుతమైన మర్మములు! దేవుడు భూమి మీదకి దిగివచ్చి, పాలు త్రాగి మరియు మాంసము తినినప్పుడు అతడొక మానవ శరీరములో ఉన్నాడు. అదే మనుష్యకుమారుడు రావటం అని అర్థం.

## ఎత్తబాటు కొరకు మనుష్యకుమారుడు ప్రత్యక్షమగుట

**ప్రవక్తమాట:** 235, అతడు యేసు కాదు; అతడింకా జన్మించలేదు. అయితే అది మానవ శరీరములో ఉన్న ఒక మనిషి అనగా అబ్రహాము ఇలా పిలిచెను, "ఎలోహిమ్ సర్వశక్తిగలవాడు"... మరియు యేసు చెప్పెను, "సొదొమ దినాలలో ఉన్న రీతిగానే", మనుష్యకుమారుని దినములలో కూడా ఉండును, మనుష్యకుమారుడు ప్రత్యక్షమగు దినాన ఉండును... ఆ దినమున మనుష్యకుమారుడు ప్రత్యక్షమగును. ఏమిటి? సంఘమును శిరస్సుతో ఐక్యము చేయుట, వధువు యొక్క వివాహము.

"పెండ్లి కుమారుని పిలుపు దీని ద్వారా వచ్చును, మనుష్య కుమారుడు క్రిందికి దిగివచ్చినపుడు మరియు మానవ శరీరములోనికి దిగివచ్చినపుడు ఇద్దరిని కలసి ఐక్యము చేయుము. సంఘము వాక్యముగా ఉంటుంది, ఆయన వాక్యముగా ఉంటాడు మరియు వారిద్దరు కలసికట్టుగా ఉంటారు మరియు దానిని చేయుటయు మనుష్య కుమారుని యొక్క ప్రత్యక్షత బయలుపాటు అవసరం... యేసుక్రీస్తు మన మద్యకు మానవ శరీరంలోనికి దిగివచ్చును మరియు ఆయన యొక్క వాక్యమును ఎంతో వాస్తవముగా చేయును, పిమ్మట అది సంఘమును మరియు ఆయనను ఐక్యము చేయును, ఆ వధువు పెండ్లి విందునకు గృహమునకు వెళ్లును... ఎత్తబాటు అనేది పెండ్లివిందుకు నడిపిస్తుంది.

అచ్చట ఏమి జరిగినదనగా శారా ఒక యవ్వన అమ్మాయిగా మారిపోయినది. ఓ దేవా, మీరు అద్భుతము గూర్చి మాట్లాడుచున్నారా! అవును అబ్రహాము ఇంక యవ్వన అబ్బాయిగా మారిపోయాడు 20 నుండి 22 సంవత్సరాల మధ్య వయస్సుగా. ఇప్పుడు దానికొరకు బైబిలులో కొన్ని ఆధారాలు కూడా ఉన్నాయి: దాని తరువాత ఆమె ఒక స్థలానికి వెళ్లినది, ఆమెతో ఒక యవ్వన రాజు ప్రేమలో పడ్డాడు--కావున ఆమె ఇంకా బామ్మ అని మీరు నాకు చెప్పవద్దు! మరియొక విషయమేమనగా శారా మరణము తరువాత తాతయ్య అబ్రహాము కూడా, 100 సంవత్సరాలు తరువాత, కెతూర అనే ఒక స్త్రీని పెండ్లిచేసుకొని, మరలా పిల్లలను కూడా కనియున్నాడు! కావున స్నేహితులారా, అతను ముసలి వ్యక్తికాడు.

ధర్మశాస్త్ర యుగములో దేవుడు అబ్రహాము యొక్క శరీరాన్ని మార్పుచేసినచో, ఆయన నీ యొక్క శరీరాన్ని ఎందుకు మార్పుచేయడు? దేవుడు నీ శరీరమును మార్పుచేయగలిగినచో, ఆయన నిన్నెందుకు స్వస్థపరచడు, **నీవు కేవలము నమ్మినచో సమస్త విషయమూ సాధ్యమే!** నేను భావిస్తున్నదేమనగా ఒక ముసలి స్త్రీని దేవుడు ఒక యవ్వన స్త్రీగా మార్చగలిగినప్పుడు ఆయన నేటి సంఘమును కూడా మార్చగలడు. అది ఒక విచిత్రమైన అద్భుతం. ఆ ప్రదేశములో ఉన్న ప్రతీ ఒక్కరు కూడా సువార్తను అంగీకరించే ఉండవచ్చు, అవన్నియు నేను మీకు నాటకీయముగా చెప్పలేను. అయితే ఇచ్చట ఒక స్త్రీ ఒక కర్రచేత పట్టుకొని నడుస్తూ ఉన్నది. మరియు ఆమె నోరు ప్రక్కన ఉమ్మిజారుతూ ఉన్నది. ఆమె ఏ విధమైన పళ్లు కరచుకొని ప్రతిసారి అబ్రహాము తాతతో గొడవపడుచూ, ఒక కర్రపట్టుకొని నడుస్తూ ఉండేది. అతడు ఒక ప్రక్క ఒక చిన్న కీళ్లనొప్పులను కలిగియున్నాడు, మరి వేరే ప్రక్క ఒక నిరీక్షణతో ఉన్నాడు. అయితే అకస్మాత్తుగా వారిద్దరూ యవ్వనస్థులుగా మారిపోయిరి. ఓ దేవా, మాకది కావాలి! సహో॥ ఛామ్‌గారు, అటువంటి దానితో మనము కూడా చేయగలము! ఓ కెన్ని సోదరుడా, అటువంటి దానితో ఇప్పుడు మనము ఏదో చెయ్యగలము.

నేను నమ్ముచున్నదేమనగా, ప్రభువు మన యొక్క శరీరములను బలపరచగలడు మరియు ఆ యొక్క గురుతు వచ్చునపుడు కొంత శక్తిని మనకు ఇస్తాడు. మనము పరిశుద్ధాత్మ యొక్క శక్తిని కలిగియుండబోవుచున్నామని నేను నమ్ముచున్నాను. మరియు ప్రభువు తీసుకొనిపోయిన ఆ వ్యక్తివలె మనము ప్రవర్తించెదము. ఏలియాలో ఉన్న పరిశుద్ధాత్మ శక్తే ఆహాబు రథముల కన్నా ముందుగా పరుగెత్తడానికి కారణమయినది! ఆ మనిషి పరిశుద్ధాత్మ చేత

నింపబడ్డాడు. వర్షము వస్తుండుట ఆయన చూచి, అతడు రాజ్యములో మంచి గుఱ్ఱాలను కూడా దాటిపోయాడు.

ఇప్పుడు ఆ గురుతు ఏమి చేయును? ఆ పరిశుద్ధాత్మ ఏమి చేయును? ఆ సంపూర్ణత ఏమి చేయును? ఆ కుమ్మరింపు ఏమి చేయును? ప్రజలు నా వెనుక చచ్చిన వారిగా ఎలా కూర్చొని ఉండగలరు, నేను గొప్ప దేవుని యందు నమ్మిక యుంచుచున్నాను. అద్భుతాలు చేయు దేవుని యందు నేను నమ్మికయుంచుచున్నాను. సూచనలు చేయు దేవునియందు నేను నమ్మికయుంచుచున్నాను. ఆశ్చర్యకార్యాలు చేయు దేవునియందు నేను నమ్మికయుంచుచున్నాను. నీటి మీద మరలా మనము నడిచెదమని నేను నమ్ముచున్నాను. నీటిమీద మాత్రమే నడుచుట కాదుగాని మనము దేవదూతల ద్వారా మోసుకొని పోబడతామని నమ్ముచున్నాను!

పాత నిబంధనలో ఏమి జరిగినదో చూడండి. సోదరులారా, అది ఒక విచిత్రమైన అద్భుతం, దాని వాస్తవాన్ని గూర్చి ఆలోచించండి: ఇద్దరు వృద్ధులు ఒక గుడారములో పోరాడుకొనుచూ ఉన్నారు, మరియు పిమ్మట వారు పశువుల కాపరులు మరియు అందరిముందు కనిపించారు, వారి చేతులలో చేయి వేసుకొని బయటకు వచ్చారు. సుందరమైన ముఖాలు, రాలిపోయిన వారి జుత్తంతా మరలా వచ్చేసింది. అందరి కళ్ళు విచిత్రంగా చూశాయి! వారేమి అనుకున్నారో నాకు తెలియదు గాని, నేనే అచ్చట ఉన్నచో, నేను అనేకమైన విషయాలను గూర్చి ఆశ్చర్యపోయి ఉందును,. అచ్చట ఒక వ్యక్తి కూర్చొని అబ్రహాముతో మాటలాడుట వారు చూచారు, మాంసం తినుట, వెన్న, పాలు మరియు నెయ్యి; మరియు శారా, అబ్రహాములు వారు యవ్వన సౌందర్యముతో బయటకు వచ్చారు! ప్రియమైన వారలారా, ఎత్తబాటుకు మునుపుగా మీకు జరుగబోయేది అదే. దేవుడు దానిని మనకు ముందు ఛాయగా ఉంచాడు. మనము క్రిందికి చూసేలోగా మనమందరము యవనస్థులుగా మారిపోతాము, ఓ నా దేవా! మీరు దానిని ఎత్తబాటు కొరకు ఊహించుకోగలరా!

## దేవుడు శారాను మరలా యౌవ్వన స్త్రీగా మార్చాడు

ప్రవక్తమాట: E-7, గెరారు దేశపు రాజు శారాతో ఎందుకు ప్రేమలో పడ్డాడు. ఒక ముదుసలి బామ్మ ఒక వంద సంవత్సరములు గలది, ఒక తియ్యని హృదయము కొరకు ఎదురుచూచుట. ఆమె ఒక అందమైన యవ్వన స్త్రీ, ఆయన అబ్రహాము సంతానమునకు ఏమి చేతునో చూపించుటకు, ఆయన ఆమెను యవ్వనస్తురాలిగా మార్చివేసెను.

ఓ అమ్మా, ఈ దినాలలో ఏదో ఒక దినమున నీ ముఖము మీద ఉన్న ముడుతలు పోవును. ఓ తండ్రి, ఆ యొక్క నెరసిన జుత్తు నిన్ను విడిచిపెట్టును. అబ్రహాము యొక్క దేవుడు వచ్చును. అప్పుడు విషయములు అన్నియు మారిపోవును. మనము మరలా చీలికలోనికి వచ్చెదము (శాబా దేశపు రాణి 60-01-10).

ప్రవక్తమాట: E-46, శారా... ఇప్పుడు నేను ఆమెను చూడగలను: నల్లటి నిగనిగలాడే జుత్తు, ఆ యొక్క కోమలమైన కళ్ళు, సుందరమైన ముఖము, ఆమె అప్పుడు ఒక యైవ్వన స్త్రీ, బహుశా ఆమె తన ప్రారంభపు 20లో ఉన్నది అబ్రహాము అయితే, యవ్వనముగా మరియు ఆరోగ్యముగా, యవనస్తునిగా: ఒక ముదుసలి వ్యక్తి నుండి యౌవ్వనునిగా మారియున్నాడు, ఆయన అబ్రహాము సంతానమునకు ఏమిచేయునో దీని ద్వారా చూపించాడు. అది నిజము ( అబ్రహాము యొక్క కృపా నిబంధన స్థిరపరచబడినది 61-0318).

యవ్వనస్థులారా, దానినెన్నడూ, కోల్పోవద్దు! ఆ యొక్క గొప్ప ఆశీర్వాదము కొరకు మిమ్ములను వ్యాపారానికి పిలిచే ఏ ఒక్క అందమైన స్త్రీ కూడా ఈ యొక్క ప్రపంచములో ఉండదు. సహోదర, సహోదరీలారా, లోకములోనున్న దేనికొరకైనా సరే మీ యొక్క అందమును వ్యాపారముగా చేసుకొనవద్దు, నేడు అనారోగ్యముగానున్న నా సహోదరి, సహోదరుడా, మీ యొక్క హృదయములను విశ్వాసంలో బలపరచవలెనని కోరుకొనుచున్నాను, మీ యొక్క సమస్త రుగ్మతలలో, మీ యొక్క సమస్త సమస్యలలో దేవునికి మహిమను చెల్లిస్తూ ఉండండి. వైద్యుడు ఏమి చెప్పియున్నాడో అనవసరం. శారా మరియు అబ్రహాములను మార్పుచేసిన దేవుడే మరియు ఈభూమిమీద వారిని యవ్వనస్థులుగా మార్చిన వాడు, నీ యొక్క శరీరమును కూడా స్వస్థపరచగలడు. నేను దీనిని నమ్ముచున్నాను! దీనిని మీ యొక్క

హృదయములలో స్వీకరించండి! మీరు దీనిని నమ్మి మీ హృదయములలో ఇలా చెప్పండి, "ప్రభువా, కేవలం నీవొక్కమాట పలికినచో, నేను స్వస్థతనొందెదను".

లేఖనము యొక్క మహిమను మీరు చూచుట లేదా? శారా యొక్క మృతతుల్యమైన గర్భమును మార్చుటకు, ప్రకటన 10:1 లో ఉన్నవ్యక్తి అబ్రహాము దగ్గరకు మొట్టమొదట రావలసియున్నాడు. కావున నేడు సర్వ ప్రపంచ వ్యాప్తముగా, **మిశ్రిత జనాంగములో నుండి ఒక ఎన్నిక చేయబడిన గుంపు బయటకు వచ్చును మరియు వారు వధువుగా ఉందురు.** ఇప్పుడే వారు ఆ దర్శనాన్ని పట్టుకొనుచున్నారు. ఇప్పుడే వారు ఆ విశ్వాసము కొరకు పోరాటము చేయుచున్నారు.

ఈ యొక్క E.O.D.H అనేది ఆ యొక్క ప్రజలకు ఎలా చేరియున్నదో ఆ లేఖను మీరు విన్నారు. భారతదేశములోగల ఆ మూడు లక్షల మంది ప్రజలును సహో॥ బ్రాన్‌హాం గారు సూచించారు? దేశములు ముక్కలగుచున్నవి, ఇశ్రాయేలు మేల్కొనుచున్నది, ప్రవక్తలు ముందుగా చెప్పిన సూచనలు నెరవేరుతున్నవి. E.O.D.H పుస్తకములు ఇప్పుడు ప్రజల మద్యకు వెళ్లుచున్నవి. వారు వర్తమానమును నమ్ముచున్నారు. వారిలో కొంతమంది సంస్థకు చెందిన ప్రజలు. నేను నిజముగా నమ్ముచున్నదేమనగా ఏదోఒకటి జరుగుటకు మనము పొలిమేరలోని ఉన్నాము. ఇది నేడు జరగనిచో, ఇది రేపు జరుగుతుంది; ఇది రేపు జరగనిచో, ఆ మరుసటి దినము జరుగుతుంది. మన యొక్క విశ్వాసము రోజురోజుకు బలపడుచున్నది. కావున మీ యొక్క స్వస్థతను అంగీకరించండి, మీ యొక్క రక్షణను అంగీకరించండి, నీవు కలిగి ఉన్న ఏ రకమైన బలహీనతనుండైనా సరే విడుదలనంగీకరించు మరియు ప్రభువు నీకు కృపను అనుగ్రహించును.

శారా మరియు అబ్రహాము గురించి ఆలోచించండి. వారు మార్పు చెందిన మార్పు గురించి ఆలోచించండి. దేవుడు ఆ యొక్క గుడారము వద్దకు వచ్చినప్పుడు వారు ఉజ్జీవాన్ని కలిగియున్నారు, గాని శిశువు ఇంకా జన్మించలేదు. అయితే కొంతకాలం గతించిన పిమ్మట, వారు ప్రకటన 10:1 లో ఉన్న వ్యక్తిని కలిసిన పిమ్మట, ఇస్సాకు రంగము మీదకి వచ్చాడు. అవునండీ!

ప్రియమైన వారలారా, ఇప్పుడు ఇస్సాకు (అనగా మరలా యేసుక్రీస్తు -సంపా॥) రంగము మీదకి రాబోవుచున్నాడు ఎందుచేతననగా మనము ప్రకటన 10:1 తో సందర్శనములో ఉన్నాము. మనము ఇస్సాకును చూచినప్పుడు, మనము నవ్వుతూ పాటలు పాడుతాము, **దేవునికి మహిమ!**

***............క్రీస్తునందు మీ సహోదరుడు: పాస్టర్: డాల్టన్ బ్రూస్***

★★★

★ *ఇట్లు క్రీస్తు నందు మీ దాసుడు.... **బ్రదర్: డాల్టన్ బ్రూస్***


**Contact : Pastor. DALTON BRUCE**

**Bethel (The House of God),**

**Calcutta Road No. 3, P.o. Box 238,**

**Freeport, Trinidad, West Indies,**

**Fax :1868 636 0454 / Tel: + 1868 679 3281**

**E mail : mountainspring_@hotmail.com (or) shalom10@tstt.net.tt.**

**Website : www.bethelthehouseofgod.net**


..........................

★ ***ఉచిత తెలుగు మరియు ఇంగ్లీషు వర్తమాన పుస్తకముల కొరకు మరియు ఉచిత సి.డి , డి.వి.డి ల కొరకు సంప్రదించండి:***

***తెలుగులోనికి అనువదించిన వారు :***


**పాస్టర్ : జాషువా ఎబినేజర్**

**ప్రభువైన యేసు క్రీస్తు సంఘం**

**ప్రసాద్ నగర్ కాలనీ, పాతబొబ్బిలి (పోస్టు)**

**విజయనగరం (జిల్లా) పిన్ :535 573**

**సెల్ : 9848229505/9533680464**

**ఇ-మెయిల్ : joshuaebenezer777@gmail.com**


★★★